శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి .—అధ్యక్ష, ఆ ఎంప్లాయి పేరు ఏమిటి ; ఏ ఉద్యోగములో వున్నాడు ; ఆ ఉద్యోగానికి ఎవరు దొరకలేదని ఎక్స్‌టెన్షన్ చేశామని అంటున్నారు. ఆ పోస్టు కొరకు ఎడ్వర్టయిజ్‌మెంటు చేశారా ; అప్లికేషన్సు కాల్‌ఫర్ చేశారా ; లేకపోతే యింకేదైనా చానల్సు నుండి ప్రమోట్ చేయాడానికి మాశారా ; అలా చేయకుండా ఎందుకు యిటువంటి నిర్ణయం తీసుకున్నారో చెబుతారా ;

శ్రీ జి. రాజారాం —ఆ ఎంప్లాయి పేరు దీక్షితులు He was senior Chemist ఆయన రిటైరు కాకముందే ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజ్‌కు ప్రాయడం జరిగింది. పేపరులో ఎడ్వర్టయిజ్ చేశారు క్వాలిఫికేషన్స్ వున్న పర్సన్స్ లేకపోవడం వల్ల ఆయనను కంటిన్యూ చేయవలసివచ్చింది

Mr Speaker —Now the time is over The remaining questions will form part of the proceedings

WRITTEN ANSWERS TO QUESTIONS (Starred)

BY-PASS ROAD NEAR ELURU TOWN ON THE NATIONAL HIGHWAY

73—

*8541 Q —Sri A Sreeramulu,—Will the Minister for Public Works Dept be pleased to state

(a) whether there is any proposal to have a by-pass Road near Eluru Town on the National Highway,

(b) if so, the details of the diversion proposal, and

(c) the cost of the scheme and whether the scheme will be taken up during 1976-77?

A.—

(a) Yes Sir

(b) The alignment of the proposed By-pass is under consideration of the Government of India

(c) As the alignment is yet to be finalised, the cost of the work is not estimated and it will not, therefore, be possible to take up the scheme for execution during 1976-77

SETTING UP JETTY PROJECTS IN PLACE OF FISHING HARBOURS

74—

*8424 Q —Sri M Nagi Reddy —Will the Minister for Fisheries be pleased to state:

(a) whether the Government propose to have Jetty Projects in the place of fishing harbours in the state;

(b) if so, the place where it will be tried in the first instance and

(c) the places where Jetty Projects can be set-up?

A.—

(a) No, Sir The possibility of establishing jetties will be examined where it is not possible to have harbour due to high cost or technical difficulties

(b) It will be tried first at Ramayapatnam in the first instance if the proposals are finalised

(c) The Jetty projects can be constructed at suitable places subject to feasibility and availability of funds as per the suggestions of Director of Pre-Investment Survey of Fishing Harbour Danayapeta in East Godavari District has been found to be suitable for a Boat Transfer Jetty, but only after the Ramayapatnam experiment succeeds other places can be taken up

HARDSHIPS OF PRODUCERS OF HANDLOOM CLOTH OF TADIPATRI TALUK

75—

*8685 Q —Sri D Venkata Reddy (Gooty) —Will the Minister for Handlooms & Textiles be pleased to state

(a) whether it has been brought to the notice of the Minister that the producers of handloom cloth of Tadipatri Taluq of Anantapur District are experiencing hardships for want of market cloth produced for export,

(b) whether there is any proposal to open any Depot of the Textiles Corporation at Tadipatri to purchase this cloth, and

(c) if not, whether a Textile Corporation Depot will immediately be started keeping the hardships being experienced by the producers of handloom cloth in view?

A—

(a), (b) & (c) — No, Sir

MATTER UNDER RULE 329

re. Strike by the workers of coal mines--Godavri khani

Sri M Nagi Reddy —Sir, I have given the following motion under rule 329 -

"About 1000 workers working in No 3 Incline at Godavari Khani Coal Mines are on strike from 24-3-77 and there is very likelihood of extending to other coal mines at different places under the Singareni Collieries Ltd In case the Government do not immediately interfere in the matter and settle the demands of the workers The Management arbitrarily and against the rules has dismissed 4 workers of No 3 Incline at Godavari Khani and thereby the strike commenced The attitude of the Management with particular reference to the attitude of the Managing Director, Sri Raman, has been vendictive towards the workers and he is harassing the workers since a very long time and thereby the workers are forced to go on strikes to settle their demands In case the demands of the workers are not settled and the dismissed workers are not taken into service the strike may extend to other coal mines and thereby hamper the production and heavy losses to the Company as well to the workers and public in general Therefore the Government should immediately interfere in the matter and settle the grievances of the workers' "

అధ్యక్ష, నిన్న యీ నోటీసు యిచ్చేవరకు 10,000 వర్కర్సు సమ్మెలో వున్నట్లు తెలిసింది. ఇప్పుడు 12,000 మంది సమ్మెలో దిగినట్లు కనపడుతున్నది. యీ కోల్‌మైన్స్‌యొక్క వైస్ చైర్మన్, మేనేజింగు డైరెక్టరు అయిన రామన్‌గారి చర్యలు యీ దురదృష్టకరమైనటువంటి పరిస్థితులకు దారితీస్తున్నది. వర్కర్సు యొక్క చిన్న చిన్న సమస్యలను పరిష్కరించ డములో కూడా ఆయన విండిక్‌టివ్ యాటిట్యూడ్ తీసుకుని వర్కర్సును హరాస్ చేయడము జరుగుతున్నది. రామగుండములో వున్న, నేను చెప్పిన 4 వర్కర్సునేగాక యింకా కొంతమంది వర్కర్సును డిస్మిస్ చేయడం జరిగింది. అక్కడ పనిచేసే స్పాట్ బాగాలేదని చెప్పినందుకు కూడా వర్కర్సును డిస్మిస్ చేయడం జరుగుతున్నది. దానితో వారందరు ప్రొటెస్ట్ చేస్తూ స్ట్రయిక్‌లోకి దిగవలసిన పరిస్థితి వచ్చింది. రామన్ వ్యవహారం చూస్తే స్వంత ప్రైవేటు కంపెనీలాగా కోల్‌మైన్స్‌ను తన స్వార్థానికి వినియోగించుకునే పరిస్థితి వుంది సంజయ్‌గాంధీ వచ్చినప్పుడు దాదాపు పది లక్షల విలువైన ప్రైజ్‌ను అన్నిచోట్లనుండి తీసుకువచ్చి బెజ్జాలు పొడవడం, మరి వర్కుషాప్‌లో వున్న అనేక మంది వర్కర్సును ఆ కార్యక్రమాలకు వినియోగించుకోవడం జరిగింది. ఆ సామాగ్రి అంతా యిప్పుడు పేస్టుగా వుండే పరిస్థితి వచ్చింది. తన స్వంత ప్రైవేటు కంపెనీ అనుకొని వర్కర్సుకు ఏ రకమైన సమస్య వచ్చినప్పటికీ, డిస్మిస్ చేసే పరిస్థితి నన్‌పెండ్ చేసే పరిస్థితి వచ్చింది. చాలా దౌర్జన్యయుతంగా చేయడం సంభవించింది ఇక బోనసు విషయంలో వర్కర్సు కావాలని కోరగా, సెంట్రల్ గవర్నమెంటు యిచ్చిన

స్కీము కిన్నంగా తన యిష్టం వచ్చినట్లు రూల్సును ఫ్రేంచేసి బోనసును ఎక్స్‌గ్రేషి యాగా తీసుకోవాలని చెప్పాడు ఆయన యిచ్చినటువంటి బోనసును తీసుకోవడానికి నిరాకరిస్తే, తీసుకోకూడదని యూనియన్‌లో ఎవరైనా ప్రచారం చేస్తే, అలాంటి వారిని డిస్మిస్ చేస్తానని, సీరియస్ యాక్షన్ తీసుకుంటానని చెబుతూ విండిక్‌టివ్ యాటిట్యూడ్‌తో వ్యవహరిస్తున్నాడు ఎమర్జన్సీని అవకాశంగా తీసుకొని ఆవి ఆన్ని చేయడం జరిగింది. యిదివరకే అసంతృప్తివుంది. ఇప్పటికి 12 వేలమందికి ఎక్స్‌టెండ్ అయింది. మొత్తం సింగరేణి కాలరీస్‌లో వున్న 50 వేల మంది సమ్మెకు దిగవలసిన దురదృష్టకరమైన పరిస్థితులను రామన్‌గారు కలిగిస్తున్నారు. ఈ రామన్ దుశ్చర్యలగురించి మరి పది లక్షలు ఖర్చు పెట్టినదానికి సంబంధించి ఒక హౌసు కమిటీని వేయవలసిన అవసరం వుంది. వర్కర్సు సమస్యలను పరిష్కరించాలి వెంటనే ముఖ్యమంత్రిగారు తోక్యం కల్పించుకోవాలి వెంటనే రామన్‌ను ఆక్కడినుండి ట్రాన్స్‌ఫరు చేసి ఆయనమీద విచారణ చేయడానికి హౌసు కమిటీని వేయాలని ముఖ్యమంత్రి గారు యిచ్చిన ఆదేశాలకు అనుగుణంగా వారు చేస్తున్నారనే దురభిప్రాయం వర్కర్సు నుండి తొలగించడానికి ఆయనను వెంటనే ట్రాన్స్‌ఫరు చేయాలని కోరుతున్నాను. రామన్‌ను పిలుస్తున్నాం. ఎంప్లాయీసు లీడర్సును పిలుస్తున్నాం, చేస్తున్నాం అని చెప్పవచ్చు ఆది సంతృప్తికరీయదు. రామన్‌ను ఆక్కడి నుండి ట్రాన్స్‌ఫర్ చేయాలి, హౌసు కమిటీని వేయాలి. వర్కర్సు డిమాండ్సు గురించి కన్సిలియేషనుకు రమ్మన్నా రావడం లేదు. లేబరు కమీషనరు చెప్పినా వినడంలేదు అర్బిట్రేషనుకు ఒప్పుకోవడం లేదు. పచ్చి నియంతగా హిట్లరు, ముస్సోలినీలాగా తయారు అయినాడు. అందుకని వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయాలి. వర్కర్సు సమస్యలను వెంటనే పరిష్కారము చేయడానికి ముఖ్యమంత్రిగారు లేబరు మంత్రిగారు తోక్యం కలుగజేసుకోవాలని కోరుతున్నాను.

9-40 a m

శ్రీ జె వెంగళరావు — అధ్యక్ష, యిపుడు యీ స్ట్రాయిక్ విషయంలో నిన్ననే నాదృష్టికి తీసుకురావడము జరిగింది మేనేజింగు డైరెక్టరును, వర్కర్స్ యూనియన్‌ను పిలిపించి స్వయంగా యీ విషయాన్ని సెటిల్ చేయడానికి ప్రయత్నము చేస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ :—ముఖ్యమంత్రిగారు సెటిల్ చేస్తున్నాము అంటున్నారు ఆసలు ప్రోబ్లమ్ ఏమిటంటే నోటీసు యిచ్చిన తరువాత 1000 మంది ఒక షిప్టులో ఉన్నవారు కాకుండా రెండవ షిప్టులో ఉన్న వర్కర్సు కూడా వెళ్లమనడం జరుగుతున్నది పెర్సనల్‌గా వెళ్ళి మేనేజింగ్ డైరెక్టరు వర్కర్సును బెదిరించడము జరుగుతోంది. ఇపుడు కనుక యీ స్ట్రాయిక్ సెటిల్‌మెంటు జరగకపోతే మొత్తము 50,000 మంది వర్కర్సుకు యిది ప్రాకుతుంది ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. ముఖ్యంగా రామన్‌గారు అంటే చాలా వ్యతిరేకత ఉన్నది. కాబట్టి యీ విషయంలో ముఖ్యమంత్రిగారు పైము సుకొని యీ విషయాన్ని సాల్వ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE.

re (1) Incessant force of tribal people in Yellandu Taluk.

The Chief Minister (Sri J Vengalrao) — Gundala area of Yellandu taluk in Khammam District is an interior forest area inhabited mostly by the tribals This area has been badly affeced by the Naxalite activities since 1969 A number of heinous crimes were committed by the Naxalites even on the tribals As uch, Voluntary Defence Squads were organised from among the Villagers for their self-defence and this area was declared as a disturbed area After a lull, the Naxalite activities began once again in this area during 1975 and, as a result, the Voluntary Defence Squads were revived in view of certain incidents such as the attempted dacoity in Gundala area attended with three murders including that of a tribal, arsons etc The Villagers have since been guarding their respective Villages voluntarily It is not true that their day-to-day work is affected or there is discontentment among the tribals On the other hand, the formation of Voluntary Defence Squads has brought about appreciable change in the attitude of the tribals towards the Naxalites and they have become more self-reliant.

శ్రీ ఎం ఓంకార్ —అధ్యక్షా, నేను యీ మధ్యన ఎలక్షన్ సమయంలో ఇల్లందు తాలూకాలోని గుండాలలో తిరిగాను అక్కడ పోలీసులు నక్సలైటుల యాక్టివిటీస్‌ను అరికట్టడానికి సాకుగా తీసుకొని పోలీసులు, వాలంటీర్లు వచ్చి ప్రజలను కాపలాకాస్తున్నారని ముఖ్యమంత్రిగారు చెప్పడం తప్పని నేను చెబుతున్నాను ఎందుచేతనంటే ప్రజలను బలవంతంగా తీసుకొని వచ్చి వాలంటీర్లు, పోలీసులు నానా హింసలు పెడుతున్నారు గుండాలలో పరిస్థితి చూస్తే ప్రజలు చాలా భయపడుతున్నారు స్త్రీలమీద అక్కడ చాలా అత్యాచారాలు జరుగుతున్నవి. అవి ఎవరితో చెప్పుకోవడానికి వీలులేదు కాబట్టి ప్రమాదాలకు గురి అవుతున్న ప్రజలను కాపాడాలి. ప్రజలను వాలంటరీగా యిక్కడ కాపలా కాయడానికి తీసుకుంటే జరుగుతున్న హత్యాకాండలు విషయం నేను చాలాసార్లు చెప్పాను. దయచేసి పోలీసువారి రిపోర్టుల మీద ఆధారపడవద్దని మనవి చేస్తున్నాను. ఈ కాపలాలను మానిపించవలసినదిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈ అత్యాచారాల గురించి న్యాయమూర్తిచేత విచారణ జరిపించవలసినదిగా కోరుతున్నాను

శ్రీ జె వెంగళరావు —కాపలాలు కాయించడం విషయంలో బలవంతంగా జరగకుండా చూస్తాను.

శ్రీ ఎం. ఓంకార్ —నేను స్వయంగా చూసినది మీతో చెబుతున్నాను ఈ విషయంలో తగు శ్రద్ధ తీసుకోవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—నేను స్వయంగా యీ విషయంలో చూస్తానని చెప్పాను కదా.

(2) Anticipated damage to the Southern side of Godavari Anicut

The Minister for Medium Irrigation (Sri V Krishna Murthy Naidu) —In August 1976 itself the Chief Engineer, Godavari Barrage Project had been instructed to have a detailed inspection of the entire section of the existing anicut and to take appropriate action for strengthening and other remedial measures in consultation with the Central Water and Power Commission in order to ensure its safety in the next season The Chief Engineer had addressed the Central Water and Power Research Station, Pune to conduct Geophysical Investigations to locate discontinuities and cavities under the four arms of the Godavari anicut As the substructure of the Ralli arm has already been completed and the substructure of Dowlaishwaram barrage is expected to be completed by June 1977 the strengthening measures for the old anicut would be required mainly in the case of the Vijjeswaram and Maddur arms of the anicut Necessary geophysical investigations have been carried out by a team of Officers deputed from Central Water and Power Research Station, Pune during January and February 1977 Their report has been considered by the Consultative Committee of Experts for Godavari Barrage Project who suggested the steps to be taken for strengthening the existing anicut All steps would be taken to strengthen the existing anicut wherever necessary before the next flood season

9-50 a m

The work relating to the closure of the breach and restoration of Dowlaishwaram anicut to its pre breach condition and the completion of the balance 61 bays of Dowlaishwaram arm of the Godavari Barrage upto substructure level were entrusted to the National Projects Construction Corporation/Hindustan Construction Company 'Combine' in September, 1976 to be completed by June 1977 The Government ensure completion of these works by the said date to eliminate danger to the anicut under the Godavari Delta in the next Khariff season

శ్రీ వంకా సత్యనారాయణ —అధ్యక్షా విజ్జేశ్వరం మద్దూరు రూటులో ఆ టెల్డ్ ఆనకట్ట ఒకటి ఉంది దానికి గండిపడి నీరు బ్లో అవుతున్నది దీనిమీద ఒక రిపోర్టు యిచ్చారంటున్నారు ఆ రిపోర్టులో ఏ వీక్ నెస్ ఉందని చెప్పారు? దానిని కవరు చేయడానికి డిపార్టుమెంటు వారు ఏమి స్టెప్స్ తీసుకుంటారు? ఇపుడు ఆక్కడ యాస్టరన్ సైట్ పోయింది. వర్షాలు పస్తే వెస్టరన్ సైడు కూడా కొట్టుకొని పోయే ప్రమాదం ఉంది కాబట్టి యీ విషయంలో స్పీడీ స్టెప్స్ ఏమి తీసుకుంటారో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను

Sri V Krishnamurthy Naidu —All precautions have been taken and the Consultative Committee has been examining from time to time I can assure the hon. members that such things will never happen in future

PAPERS LAID ON THE TABLE

Amendment to the A P Land Reforms (Ceiling on Agricultural Holdings) Rules 1974

Sri J Vengal Rao —I beg to lay on the Table a copy each of the amendment to the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) Rules, 1974 issued in (i) G O Ms Nos 1132 Revenue, dated 8-10-1976 published in the Rules Supplement to Part I Extraordinary of Andhra Pradesh Gazette No 38 dated 20th October, 1976, (ii) G O Ms No 1320 Revenue dated 11-11-1976 published in the Rules Supplement to Part II Extraordinary of Andhra Pradesh Gazettee No 47 dated the 13th December 1976 as required under section 27 (2) of the Andhra Pradesh Land Reforms Ceiling on Agricultural Holdings Act, 1973

Mr Speaker —Papers laid on the Table

Notifications as required under clause (5) of Articles 320 of the Constitution of India

*Sri J Vengal Rao —I beg to lay on the Table a copy each of the Notifications issued in (i) G O Ms No 221 G A (Ser A) dated 10th March, 1976 (ii) G O Ms No 10 G A (Ser A)) dated 6th January 1977 as required under clause (5) of Article 320 of the Constitution of India

Mr Speaker —Papers laid on the Table

Annual Report of the Republic Forge Company Ltd. for the year 1975-76

Sri J. Vengal Rao.—I beg to lay on the Table a copy of the Annual Report of the Republic Forge Company Ltd. For the year 1975-76 together with the Audit Report and the Cnmments of the Comptroller and Auditor General of India in compliance with Section 619-A (3) of the Indian Companies Act, 1956

Mr Speaker — Papers laid on the Table

PRESENTATION OF THE REPORT OF THE COMMITTEE ON ESTIMA ES

Sri Kaza Ramanadham.—I beg to move

"I beg to present the following reports of the Committee on Estimates (1976-77)—

1 Thirteenth Report on Action taken by the Government on the recommendations contained in the Seventeenth Report of the Committee on Estimates (1970-71) on the Srisailam Project

2. Fourteenth Report on action taken by the Government on the recommendations contained in the Fourth Report of the Committee on Estimates (1972-74) on the Godavari Barrage

3. Fifteenth Report on action taken by the Government on the recommendations contained in the First Report of the Committee on Estimates (1972-73) on the Tungabhadra Project High Level Canal (Stage-II)"

Mr. Speaker —Reports presented

GOVERNMENT BILL

The Andhra Pradesh Appropriation Bill, 1977

The Minister for Finance (Sri P. Ranga Reddy):—I beg to move

that the Andhra Pradesh Appropriation Bill, 1977 be taken into consideration

Mr Speaker .—Motion moved,

(Mr Deputy Speaker in the Chair)

శ్రీ పి సన్యాసిరావు (విశాఖపట్టణం II) — అధ్యక్ష, విద్యా విధానమునకు సంబంధించినంతవరకూ ప్రయివేటు కాలేజీల విషయంలో చాలా ఆశ్రద్ధతీసుకొనడము జరుగుతోంది. కొంత పక్షపాతముతో యీ సంస్థల విషయంలో వ్యవహరించడము వల్ల అవలు యీ ప్రయివేటు సంస్థలకు యీ ప్రభుత్వ నిధులు రాకపోవడము జరుగుతున్నది అందుచేత యీ ప్రయివేటు కాలేజీలు అయ్యే ఖర్చులను భరించడము చాలా కష్టముగా ఉంది అందువల్ల కనీసము రెండు సంవత్సరములు పైబడిన ప్రయివేటు కాలేజీలకు గ్రాంటులకు యివ్వకపోతే యీ విద్యారంగమును ముందుకు తీసుకుపోవడం చాలా కష్టము మీరు డెమొక్రసీ డెమొక్రసీ అంటున్నారు అసలు యీ డెమొక్రసీకి పునాది ఏమిటి ? డెమొక్రసీ అంటే మునిసిపాలిటీలకు, పంచాయితీలకు, పంచాయతీ సమితులు మొదలగు వాటికి ఎన్నికలు లేకుండా ఉండడమేనా ? అట్లా ఎన్నికలు లేకపోవడమువల్ల అధికారుల ప్రాబల్యములో యీ సంస్థలు ఉంటున్నాయి. మనము యీ రోజున యీ దేశములో ఏ ప్రజల విశ్వాసము రాబట్టుకోవడానికి వారి సమస్యలు పరిష్కారము చేయడానికి తగుచర్యలు తీసుకుందామనుకున్నామో ఆ చర్యలు తీసుకోవడములేదు కాబట్టి యీ ప్రజా సంస్థలకు వెంటనే ఎన్నికలు జరిపించడము చాలా మంచిది ఆ విధముగా ఎన్నికలు నిర్వహించమని ప్రభుత్వమును కోరుతున్నాను. అదే విధముగా ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు అవలు మంజూరు చేసేటప్పుడు దానికి సరి అయిన పేర్లంది లేదని అప్పుడే ప్రశ్నలు వచ్చాయి ఒక యస్ డబ్ల్యు ఓ. ద్వారానే ఈ కార్యక్రమం అంతా సాగడం అసాధ్యం అయ్యింది కొన్ని చోట్ల, ముఖ్యంగా మా జిల్లాకు సంబంధించినంత వరకు నా మటుకు నేను 50 గ్రామాలకు పిటీషన్లు పెట్టడం జరిగింది వారిలో హరిజనులు, వెనుకబడిన వర్గాలవారు ఉన్నారు. అదే విధంగా మా గ్రామమైన మల్కాపురం పోర్టువారు నిర్మించారు ఇప్పటికి 50 సంవత్సరాలు అయ్యింది అప్పటినుండి ఇళ్లస్థలాలు ఎవరికి కూడా దొరకలేదు. 20 సూత్రాల కార్యక్రమం వచ్చిన తరువాత మేము కలెక్టరుగారికి ముఖ్యమంత్రిగారికి అప్లికేషనులు ఇచ్చి 1½, 2 సంవత్సరములు కూడా కావచ్చింది. ఇంతవరకు ఎటు వంటి చర్యలు తీసుకోలేదు. అలాగే హరిజనులకు ఎక్విజిషన్ చేసి కాకపోయినా బంజరు భూములు, పోరంబోకు భూములైనా ఇవ్వమన్నాము అవి ములగడ, శ్రీహరిపురం గ్రామాలలో ఉన్నాయి వాస్తవానికి ఈ కార్యక్రమం కూడ అమలు జరగడం లేదని నేను మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఈ కార్యక్రమాలు ప్రతి జిల్లాలోను అధికారులు ఎలా అమలు జరుపుతున్నారు చెక్ చేస్తూ ఉంటే ఇప్పటికంటె మనం అదనంగా ఈ ఇరవై సూత్రాల కార్యక్రమాన్ని అమలు జరపడానికి అవకాశం ఉండేది దురదృష్టవశాత్తు మన ప్రభుత్వం కూడా అధికారులే చేస్తారనేఅభిప్రాయంతో ఉండడం మూలంగా ఇవి అనుకున్నట్లుగా అమలు జరగడం లేదు దీని మూలంగా దేశంలో ఉన్న వ్యతిరేక శక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఈ కార్యక్రమాలన్నీ మిమ్మలను మోసము చేయడానికి చెపుతున్నారని, ప్రజల్లో విశ్వాసం కలిగిస్తున్నారు ఆ పరిస్థితి కలగకుండా ఉండడానికి మనము ఈ ఇరవై సూత్రాల

9-50 a.m

కార్యక్రమం అమలులో కలిగిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని కేవలం ప్రభుత్వ అధికారుల మీదనే ఆధారపడకుండా జిల్లా, తాలూకా వారీగా ప్రజాకమిటీలు వేసి ఆ కమిటీలు ఈ కార్యక్రమాన్ని అమలు పరిచేటట్లు చేస్తే కొంత అభివృద్ధి జరగడానికి అవకాశం ఉంటుందని, ఆ రకంగా ప్రభుత్వం చేయాలని నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం వాస్తవంగా శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో వర్షాలు లేకపోవడం వల్ల పంటలు పండలేదని ప్రభుత్వం అంగీకరించింది గవర్నర్ గారి ప్రసంగంలో శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో వర్షాలు లేకపోవడంమూలంగా పంటలు పండలేదని చెప్పడం జరిగింది అది వాస్తవమే. అయితే సహాయ కార్యక్రమాల విషయంలో చెప్పినది చేస్తున్నట్లుగా అటు విశాఖపట్నం జిల్లాలో ఇటు శ్రీకాకుళం జిల్లాలో ఈ కరువు పనులు చేపట్టడానికి కావలసిన కార్యక్రమం లేకపోవడం, గ్రాంట్లు మంజూరు చేయకపోవడం మూలంగా ప్రజల్లో అనేక రకాలైన అసంతృప్తి ఏర్పడ్డం జరిగింది పంటలు పండలేదని ప్రభుత్వం అంగీకరించినప్పుడు ఈరుకోక పన్నులు వసూలు చేయడానికి అప్పుడే పూనుకున్నారు మా తాలూకాలో మెట్ట పంటలు పూర్తిగా పోయాయి పల్లపు పంటలు పోయినప్పుడు ప్రభుత్వం అంగీకరించి శిస్తు రెమిషన్ అంగీకరించి తిరిగి వసూలు చేయడానికి పూనుకోవడం జరుగుతోంది. విశాఖపట్టణం, శ్రీకాకుళం మెట్ట ప్రాంతాలలో శిస్తు రెమిషన్ ఇచ్చేటట్లు చూడాలి అంతకుముందు అప్పులు తీసుకున్న వాటిని ఈ పరిస్థితుల్లో వసూలు చేయడానికి పూనుకుంటే రైతు ఎక్కడ నుండి తెస్తాడు? రైతు అప్పులు తెచ్చే పరిస్థితుల్లో లేడు ప్రభుత్వ నిర్ణయం ప్రకారం వెయ్యి రూపాయల లోపు అప్పు ఉన్నట్టయితే వాటిని రద్దు చేసేటప్పుడు వాటికి ప్రత్యామ్నాయంగా గ్రామీణ బాంకులు ఏవో కొన్నిచోట్ల మాత్రమే ఏర్పాటు చేశారు కనీసం పది, పదిహేను గ్రామాలకు ఒక గ్రామీణ బాంకు అయినా ఏర్పాటు చేసి పేద రైతులకు, మధ్యతరగతి రైతులకు, వ్యవసాయ కూలీలకు అప్పులు ఇచ్చేటట్లు సరియైన కార్యక్రమం చేపట్టాలి రైతుకు అప్పులు పుట్టకపోతే శిస్తు ఎట్లా కట్టగలడు రైతుకు ఈ ప్రభుత్వం మీద ఏ రకమైన అభిప్రాయం ఉంటుంది? రైతు శిస్తు కట్టకూడదు అవి నా అభిప్రాయం కాదు పంటలు దెబ్బతిన్నచోట్ల శిస్తు రెమిషన్ చేయాలని నేను మనవి చేస్తున్నాను ఈ విషయంలో ప్రభుత్వం ప్రధానంగా మూ జిల్లా కలెక్టరుకు మెట్ట ప్రాంతాలలో పంటలు పోయిన వారికి కూడా రెమిషను ఇచ్చేట్లు చూడమని మనవి చేస్తున్నాను. ఇక స్టీల్‌ప్లాంట్ విషయం చూస్తే స్టీల్‌ప్లాంట్‌లో రైతులు అప్పులు తీసుకున్నారు ప్రభుత్వం అవార్డులు పాస్ చేసి పేమెంటులు చేయలేదు పేమెంటు చేయకపోయినపుడు రైతు దగ్గరనుండి సెంట్రల్ బాంకులు లోన్స్ వసూలు చేయడానికి పూనుకుంటున్నారు. ఈ సంవత్సరం పంటలు పోయాయి పంటలు పోయినప్పుడు రైతు వీటిని ఎట్లా కట్టగలడు? పోని ప్రభుత్వం ఈ డబ్బు తీసుకునేటప్పుడు ఆ డబ్బు వస్తపరిహారంగా ఇచ్చివట్లయితే రైతు ప్రభుత్వానికి ఇవ్వవలసినది వెంటనే తీర్చవచ్చు. ఆ వస్తపరిహారంతో రైతు ఎంత డబ్బు ప్రభుత్వానికి బకాయి ఉన్నాడో దానిని ప్రభుత్వం వసూలు చేయవచ్చు నష్టపరిహారము ఇవ్వరు రైతుకు అప్పు దొరికే అవకాశమూ లేదు. పైగా జబర్దస్తీగా వసూలుచేసే పరిస్థితి వచ్చింది పోపీ రైతు ఈ భూమి మీద ఏ వడ్డీ వ్యాపారి దగ్గరికైనా వెళ్లి అప్పు

తెచ్చుతుందామా అంటే, గవర్నమెంటు అవార్డులు పాస్ చేసినతరువా అప్పులు ఎవరు ఇస్తారు? అందుచేత మొన్న క్వశ్చన్ టైములో తీసుకువచ్చాను. ఇప్పుడు కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను దీనికి పరిష్కార మార్గం ఏమిటంటే మీద నష్టపరిహారం ఇచ్చేటప్పుడు రైతు ప్రభుత్వానికి ఎంత బకాయి ఉన్నాడో అది అంతా తీసుకొని మిగితాది నష్టపరిహారం క్రింద ఇస్తే అది న్యాయం, సమంజసం ఆ రకంగా ప్రభుత్వానికి ఆలోచన ఉండడం చాలా మంచిదని నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను ఇంకా స్టీల్‌ప్లాంట్ గురించి గవర్నరుగారి ప్రసంగంలో చెప్పలేదు సరే పైనాన్స్ మినిష్టరుగారు ప్రవేశపెట్టిన బడ్జెట్టులో కూడా స్టీల్‌ప్లాంట్ విషయంలేదు మొన్న పైనాన్స్ మినిష్టరుగారు సమాధానము చేప్పేటప్పుడు "ఆలు లేదు చూలు లేదు" అన్నారు. ఆలు లేదు చూలు లేదు అన్నప్పుడు మరి స్టీల్‌ప్లాంట్ వస్తుందని ఆక్కడ ఉన్న రహదారులు - గన్నవరం నుంచి బాలచెఱువు, బాలచెఱువునుంచి సిద్ధేశ్వరం, బాలచెఱువునుంచి నడివూడి వగైరా - మరమ్మత్తు చేయక స్టీల్‌ప్లాంటు వస్తుంది, ఇస్తుంది, ఇప్పుడు చేస్తే ప్రభుత్వానికి నష్టం కాదా? అంటున్నారు. స్టీల్‌ప్లాంటు ఎప్పుడు వస్తుంది? ఎస్సార్ కమిటి రిపోర్టు ఎప్పుడు వస్తుంది? ఎప్పుడు కేంద్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ చేస్తుందో ఏమిటో ఆనేది రమారమి యమలోకంలో ఉందని అర్థముచేసుకోవాలి మీరు ఈ పరిస్థితుల్లో ప్రజలకు పునరావాసం చూపడం ఆ రహదారులు బాగు చేయవలసిన బాధ్యత, ముఖ్యంగా బస్సులు నడిచేటప్పుడు. ప్రభుత్వానికి
10-00 a m ఉందా లేదా అని నేను అడుగుతున్నాను స్టీల్‌ప్లాంటు వచ్చిన తరువాత పునరావాసం చూపెట్టిన తరువాత రహదారులు బాగు చేయవలసిన అవసరం ప్రభుత్వానికి ఉన్నది ఉన్నటికి లేదు. ఎక్కడైతే పునరావాసం చూపెట్టారో ఆక్కడ వారికి సౌకర్యాలు కలిగించాలి. స్టీల్‌ప్లాంట్ రాకముందు రహదారుల సౌకర్యము చేయము, తదితర సౌకర్యాలు చేయము అనే నిర్లక్ష్య వైఖరి తీసుకోవడం అంటే 10, 15 వేల ప్రజా సీకానికి నష్టం కలుగుతుంది స్టీల్‌ప్లాంటు వచ్చిన తరువాత మరమ్మతులు మాని వేయండి ఈ లోగా ఉన్న రహదారులు మరమ్మతు చేయించేటట్లు ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రాంట్ మంజూరు చేయమని మనవి చేస్తున్నాను. ఒక విషయం స్పష్టంగా మా జనం అనుకొంటున్నది స్టీల్‌ప్లాంట్ ఎప్పుడు వస్తుందో లేదో తెలియదు గాని స్టీల్ ప్లాంటు వల్ల మా బ్రతుకులు పోయినాయని, రహదారులు లేవని బస్సులు నడవడం లేదని అనుకుంటున్నది. మంచినీళ్ల సౌకర్యం కూడ లేదు. బోర్స్ కొట్టాల్సిన పరిస్థితి వచ్చినది స్టీల్‌ప్లాంటు లేదు మా బ్రతుకు తెరువు లేకుండా చేసినది అని ప్రజల యొక్క అభిప్రాయం ఈ అభిప్రాయమును ప్రభుత్వము గమనించాలని మనవి చేస్తున్నాను మంచినీళ్ల సమస్య తీవ్రంగా యున్నదని చెప్పకతప్పదు ఆకలి వేసినప్పుడు అన్నం లేకపోయినా గ్లాసుడు మంచినీళ్ల త్రాగి ఒక గంట ఆకలి లేదు అనిపించుకోడానికి అవకాశం ఉంటుంది ఇప్పటికి గ్రామాలలో బోర్స్ వేశారు క్రితం సంవత్సరం మంచి వాటర్ సప్లై స్కీమ్స్ విషయంలో యింప్రూవ్‌మెంటు చేయడం జరిగింది దానికి కాదనను గాని యిబ్బంది ఏమంటే - పంప్స్ ఫిక్స్ చేస్తున్నారు పంప్స్ ఫిక్స్ చేసిన తరువాత రెండు నెలలకో మూడునెలలకో ఆ పంపులు చెడిపోతున్నాయి తరువాత వాటిని చేసే నాధుడు లేకపోవడం వల్ల ఎప్పుడో ఆ గ్రామం పంచాయితీ బోర్డు జిల్లా పరిషత్ ఎయిడ్‌కు వాపి ఆక్కడ నుంచి ఫిట్టర్ వచ్చి రిప్లేస్ చేసేటప్పటికి అయిదారు నెలలు పడుతుంది. అందుచేత దీనిని రెగ్యులర్‌గా చూడాలి

ఏవో పంపులు పెట్టాము బోర్స్ పెట్టించాము అని సంతృప్తి పడడం సరైన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను మంచినీటి సమస్య చాల ప్రధానమైన సమస్య ఎల్లకాలము ఎదుర్కొనే సమస్య దీనికి సరైన సిద్ధాంతని వేసి ప్రజలకు ఎల్లకాలము మంచినీటి వసతి కలిగించేటట్లు చూడమని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను విశాఖపట్టణంలో మేఘాద్రి గడ్డ స్కీము పూర్తి అయింది ఆ నీటితో కొంతవరకు ప్రజలకు సదుపాయం కలుగుతుందని ఆశిద్దాము. ఏది ఏమైనా ప్రభుత్వం ఒక విషయం ఆలోచించాలి విశాఖపట్టణం లాంటి పరిశ్రమలు ఉన్న ప్రాంతంలో ఎన్ని మేఘాద్రి గడ్డ స్కీములు కట్టినా వాటివల్ల కొంతవరకు మాత్రమే ఉపకారం అవుతుంది కాని మొత్తం ఉపకారం కాదు పంచవర్ష ప్రణాళికలు వేసుకుంటున్నాము పరిశ్రమలకు ఎంత నీరు కావాలి, ఎంత ఎలక్ట్రిసిటీ కావాలి అనేది ప్రతి పంచవర్ష ప్రణాళికలో ఆలోచిస్తాము కాని పౌర్వాగ్య స్థితి ఏమంటే ప్లాన్ ఒక ప్రక్క ఉంటుంది, మన ఆలోచనా పద్ధతి ఒక ప్రక్క ఉంటుంది ఈ రెండింటిని సమన్వయం చేయాలి. స్టీల్ ప్లాంట్ విషయంలో ఎంత నీరు కావాలి ఎంత ఎలక్ట్రిసిటి కావాలి భారత్ హెవి ప్లేట్స్ ప్లాంట్‌కు ఎంత నీరు కావాలి, కోక్ ఓవెన్ ప్లాంట్‌కు ఎంత నీరు కావాలి? సబ్ మెరైన్ ప్రాజెక్టు యున్నది. దానికి ఎంత నీరు కావాలి, అనేది మొత్తం ఒక ఎస్టిమేట్‌తో చేసినప్పుడు మేఘాద్రిగడ్డ స్కీమ్ కొంతవరకు ఉపయోగపడుతుంది అప్పు గోదావరి నీరు ఈ పరిశ్రమల కోసం తీసుకురాగలిగిననాడే యిది సాధ్యం అవుతుంది ప్రభుత్వం పరిశ్రమలు అభివృద్ధి చేయడానికి కేంద్రం అంగీకరించినట్లయితే వెంటనే వారు బిమ్మలను ఆదిగేది వాటర్ విషయం ఏమి చేశారు? ఎలక్ట్రిసిటీ విషయం ఏమి చేశారని అడుగుతారు అందుచేత ఇవి దృష్టిలో పెట్టుకొని గోదావరి నీటిని విశాఖపట్టణం వరకు తీసుకొనిరాగలిగిననాడే యిక్కడ పరిశ్రమలకు ఉపయోగం అవుతుంది విశాఖ జిల్లా నిత్యం కరువు కాటకాలకు గురి అవుతున్నది మా దురదృష్టం ఏమంటే అతివృష్టి అనావృష్టి రెండింటిని చూశాము అనావృష్టిని ముందు ప్రభుత్వం గమనించింది. కాని యితర జిల్లాల మీద కేంద్రీకరించి అనావృష్టితో బాధ పడుతున్నటువంటి విశాఖ, శ్రీకాకుళం జిల్లాలను వెనకకు పెట్టడంవల ప్రజలలో ఏ రకమైన అభిప్రాయం వస్తున్నదో చూడండి ఈ రకంగా చేయడంవల్ల ప్రజలలో అసంతృప్తి వస్తున్నదనేది గమనించి ఈ పరిస్థితి కలిగించకుండా ఉండాలంటే విశాఖపట్టణం జిల్లాను కరువు పరిస్థితి నుంచి బైటకు తీసుకురావడం అనేది చాల అవసరం అని మనవిచేస్తున్నాను కాంగ్రెస్ పార్టీకి 30 సంవత్సరాల అనుభవం పరిపాలనలో యున్నది. అందులో కొన్ని మంచి పనులు చేశారు కొన్ని తెలిసి గాని, తెలియక గాని తప్పులు జరిగినాయి ఈ అనుభవంలో మనకు తేలినది ఏమంటే—దేశ ప్రజలు మన యొక్క పరిపాలన విధానాన్ని ఏ రకంగా ఆలోచిస్తున్నారు, ఎందుకు వ్యతిరేకంగా తయారు అవుతున్నారు, దీని వెనుక పరిస్థితులు ఏమిటి? సమస్యల పరిష్కారం కోసం ఏ రకంగా ప్రజా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాలి అని ఆ రకమైన ఆలోచనా విధానం మన ప్రభుత్వ అధిపతులకు ఉన్నట్లయితే మన దేశం ముందుకు వెళ్ళడానికి, అభివృద్ధి పొందడానికి వీలు అవుతుంది ఆంధ్ర రాష్ట్రానికి ఈ రోజున పరీక్ష అని చెపుతున్నాను, ఉత్తరాదిలో జరిగా గాలి కొడుతున్నది.

ప్రజలలో కొన్ని సంస్కరణలు చేయడంవల్ల ఈ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్‌కు మెజారిటీ ఇవ్వడం జరిగింది. ఈ గుణపాఠాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకొని ప్రజలకు ఏ వాగ్దానాలు చేశామో ఆ వాగ్దానాలు మన్నించి అమలు జరిగేటట్లు చేయాలి ఈ సంస్కరణలను అమలు చేయడంలో మనం ఎన్ని యిబ్బందులను ఎదుర్కొన్నా ప్రజలకు అందరికి విలబడి సమస్యలను పరిష్కరించాలి అని మనవిచేస్తున్నాను జవరల్‌గా జరిగిపోయింది అనేది కాకుండా పరివర్తన చెందాలి అది ప్రజలకు ఉపయోగపడే పరివర్తనగా ఉండేటట్లుగా చూస్తారని మా తరపున ప్రభుత్వానికి సైనవ్స్ మినిస్టర్‌గారికి తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎమ్ ఓంకార్ (నరసంపేట).— అధ్యక్ష, ఎప్రాపిరియేషన్ బిల్లు 75,70,46,200 రూపాయలు పెట్టారు. విద్యాశాఖ విషయమై జరుగుతున్నటువంటి అవకతవకలు సభవారి దృష్టికి తీసుకురాదలచుకొన్నాను ముఖ్యంగా కేశవ మెమోరియల్ హాయస్ హైస్కూల్‌లో ఉన్నటువంటి మేనేజిమెంటు వాళ్లకు నరిపోయే ఆదాయం ఉన్నప్పటికి టీచింగ్ స్టాఫ్‌కు నెలలతరబడి జీతాలు చెల్లించకుండా ఆవస్థ పెడుతున్నారు. వారు మంత్రులకు అనేక పార్లు విజ్ఞాపనలు పంపుకొన్నప్పటికి దానిమీద చర్య తీసుకోలేదు గవర్నమెంటు వారికి ఎయిడ్ యిస్తున్నది గవర్నమెంట్ వారి ఎయిడ్‌తో నైనా వారికి జీతాలయిచ్చే ఏర్పాటు చేస్తే బాగా ఉంటుందని కోరుతున్నాను అట్లాగే ఆదర్శ కాలేజి, జమ్మికుంట అక్కడ ఉన్న టీచర్స్‌కు నెలల తరబడి జీతాలు లేవు వారు కూడ చాల ఆవస్థ పడుతున్నారు గవర్నమెంటుకు అనేక సందర్భాలలో విజ్ఞాపనలు పంపుకొన్నారు పరీక్షలు దగ్గరకు వచ్చినాయి గవర్నమెంట్ ఎయిడ్ యిస్తున్నది గవర్నమెంటు ఎయిడ్ నుంచి ఆయినా జీతాలు యిస్తే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను ఆ రెండు కాలేజిలలో సిబ్బంది యిచ్చిన దరఖాస్తులు మీ ద్వారా మంత్రిగారికి అందజేయాలని మనవి చేస్తున్నాను

(దరఖాస్తులు స్పీకరుగారికి అందజేయబడినవి)

కాలేజి టీచర్స్‌కు కొన్ని ప్రత్యేకమైన సమస్యలు ఉన్నవి యూనివర్శిటి గ్రాంట్స్ కమిషన్ వారు స్కేల్స్ నిర్ణయించారు దానిని మన ప్రభుత్వం మార్చినది పైవేటు కాలేజిలలో ఉన్న వారికి వేరే విధంగా, గవర్నమెంట్ కాలేజిలలో ఉన్న వారికి వేరే విధంగా నిర్ణయించారు అది సరైన పద్ధతి కాదు ఇప్పటికైనా సవరించుకోవాలని మనవి చేస్తున్నాను గవర్నమెంటు కాలేజిలలో ఉన్నవారు యు. జి. సి. స్కేల్స్ పొందాలంటే 5 సంవత్సరాలలోగా ఎమ్ ఫిల్. డిగ్రి పొందాలని పెట్టారు.
10-10 a m లేకపోతే ఇంక్రిమెంటులు ఆపుతాము అని షరతు విధించారు కాని మన ఉస్మానియా యూనివర్శిటీలో ఇంతవరకు ఆ ఎమ్ ఫిల్ డిగ్రీకి సంబంధించిన ఏర్పాటే జరగలేదు. పైగా గవర్నమెంటు కాలేజీలలోనూ ప్రయివేటు కాలేజీలలోనూ వాళ్ళు సుమారు 15 వేల మంది ఉన్నారు. పోనీ ఒకవేళ వెనువెంటనే మీరు మన రాష్ట్రంలో ఉన్న 5 యూనివర్శిటీలలోనూ ఎమ్ ఫిల్ డిగ్రీ పొందే సదుపాయము కలిగించినా ఒక్కొక్క యూనివర్శిటీలో సంవత్సరానికి 10, 12 మందికన్నా ఎక్కువగా శిక్షణ పొందే అవకాశాన్ని కలిగించడానికి పాధ్యం కాదు. ఆ రకంగా చూస్తే సంవత్సరానికి 50, 60 మంది అయినా 20, 30 ఏళ్లు పడుతుంది కదా! మీరు ఏర్పాటు ఏమీ చేయకుండా 5 సంవత్సరాలలో ఎమ్.ఫిల్ డిగ్రీ పొందాలి అని షరతు పెట్టడం

దారుణంగా ఉంది పైగా యు జి సి వారు స్పష్టంగా క్లారిఫికేషన్ ఇచ్చారు. కొత్తగా రిక్రూట్ చేసుకునేవారికి ఇది వర్తిస్తుంది గాని పాతవాళ్ళకు ఇది వర్తించదు అన్నారు. మీరు దానిని కూడా నిర్లక్ష్యం చేశారు. దయచేసి అది మార్చుకోవాలని కోరుతున్నాము. అట్లాగే రెగ్యులరైజేషన్ సమస్య కూడా ఒక విపరీతమైన సమస్యగా ఉంది 1978 జనవరి ఒకటవ తారీకు నాటికి అంతకు పూర్వం రెండు సంవత్సరాలుగాని ఎక్కువ కాని సర్వీసు ఉన్నవాళ్ళను 1976లో రెగ్యులరైజు చేశారు. కాని 1971 జనవరి ఒకటవ తారీకు తరువాత చేరిన వాళ్ళను గురించి ఈ రోజు వరకు మీరు ఏమి ఏర్పాటు చేయలేదు వీరి సంఖ్య సుమారు 350 కి పైగా ఉంది. దయచేసి వారందరిని రెగ్యులరైజ్ చేయడానికి ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను అట్లాగే యూని వర్సిటీలో సెనేట్‌లోనూ, సిండికేటులోనూ, ఎకడమిక్ కౌన్సిల్‌లోనూ ఇప్పటిదాకా ఉన్న డెమోక్రటిక్ పద్ధతిని రద్దు చేసి నామినేషన్ పద్ధతి పెట్టారు దీని మీద గత అసెంబ్లీలో తీవ్రమైన చర్చ జరిగింది ప్రతిపక్షం అని పాలకవర్గం అని శేష లేకుండా తీవ్రముగా వ్యతిరేకించారు అయినప్పటికీ దానిని మొండిగా మీరు అమలు జరిపారు పైలాలో ఉండి నేను ప్రొసీడింగ్స్‌ని చూశాను, ఇప్పటికైనా దానిలో తిరిగి ఎలక్షన్ పద్ధతి పెట్టాలని మనవి చేస్తున్నాను. వరంగల్లులో కాకతీయ మెడికల్ కాలేజీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది సంతోషం కాని ఒక్క దారుణమైన వారు ఏమిటి అంటే కాకతీయ మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటిచేత నడుపబడుతున్న సైన్సు డిగ్రీ కాలేజీకి వచ్చే సంవత్సరం నుంచి క్రొత్త విద్యార్థులను ఎవరినీ చేర్చుకోవద్దు అని ఆర్డర్ పంపినట్లుగా నాకు తెలిసింది దాని భావం ఏమిటంటే ఆ కాలేజీ మూసి వేయబడుతున్నట్లు పదంతులు బలముగా ఉన్నాయి అటువంటివి జరగకుండా హామీ ఇవ్వాలని మనవి చేస్తున్నాను

ఎమర్జెన్సీలో విద్యామంత్రిగారియొక్క 50వ జన్మదినోత్సవం బ్రహ్మాండంగా జరుపుకున్నారు వ్యక్తిగతంగా వారు జరుపుకుంటే మాకు ఆభ్యంతరమూ లేదు. కాని డి యి. ఓ ద్వారా ఆఫిషియల్ లెటర్స్ వ్రాయించి పిల్లలను పట్టించుకొచ్చి ఉత్సవాలు జరిపించుకునే పద్ధతి ఇదివరకు ఎక్కడైనా జరిగిందా అని నాకు సందేహం వస్తున్నది. 1976లో మన ప్రక్క తెలంగాణా ప్రాంతంలో 10వ తరగతి పిల్ల వాడు ఒక్కడూ పాసు కాలేదు. అందరూ ఫెయిల్ అయినారు. అందులో నా కొడుకు ఒకడున్నాడు వాడూ ఫెయిల్ అయినాడు. గ్రేస్ మార్కులు కలపమని మొదట అన్నవాళ్ళు ఆ తరువాత గ్రేసు మార్కులు కలిపి మీ మంత్రుల కొడుకులు, అధికారుల కొడుకులు పాస్ అయ్యేట్లు చేసుకున్నారు గాని నా కొడుకు ఏమి పాపము చేశాడు వాడు పాసు అయ్యేట్లు ఎందుకు చేయలేదు కాపీలు కొట్టే పద్ధతిని మీ మంత్రుల కొడుకుల కొరకు పెద్ద ఆఫీసర్ల కొడుకుల కొరకు మొదట ఆరంభించి ఇద్దరికో నలుగురికో నరికివేయుటందని పెట్టితే అది అందరికీ పాకి కాపీలు కొట్టే సిస్టమ్ ఒక వెర్మినెంటు సిస్టమ్‌గా మారిపోయింది కాపీల సిస్టమ్ ఉండకూడదు అని కోరేవాళ్ళలో నేను మొదటివాడిని. కాని దానికి తగిన ఏర్పాట్లు ఎక్కడున్నాయి. మీరు వేషన సిబ్బందికూడా మీ కాంగ్రెసు పార్టీకి రాజకీయ కార్యకర్తలుగా చేసుకుంటూ వారిని ప్రమోటు చేస్తూ ఉన్నారు వారు ఒకరినిమాపి ఒకరు రాజకీయ కార్యకర్తలుగా తయారయి విద్యా సంస్థలలో విద్యా విధానం బాగా చెడిపోయింది. దానికి బాధ్యత

మీ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వానిది ఆటువంటి మూల లోపాన్ని మీరు దిద్దుకోకుండా ఆకస్మికంగా గ్రేసు మార్కులు ఆపేస్తారు కాపీకొట్టే పద్ధతి ఆపేస్తే సంతోషమే గాని దానికి తగ్గట్లుగా శిక్షణా పద్ధతిని బోధనా పద్ధతిని ఏమైనా మెరుగుపరచారా ? ఆది లేదు ఇంటర్‌మీడియట్‌కూడా చాలా మంది ఫెయిల్ అయ్యారు. దాని ఫలితంగా పోయిన సంవత్సరం సుమారు 30 డిగ్రీ కాలేజీలు, జూనియర్ కాలేజీలు మూసివేయవలసిన గతి పట్టింది ఈ ఎమర్జన్సీలో మనం సాధించిన అభివృద్ధి ఇది అన్న మాట అందుచేత విద్యాశాఖమంత్రిగారు ఈ శాఖను ఒక రకంగా తన స్వంత గుత్త సంస్థగా ఉపయోగించడం తప్ప మరేమీ లేదు ముఖ్య రాజకీయాలకు ప్రాతిపదిక అయిపోయింది. ఉదాహరణకు ఈరోజున కృష్ణా జిల్లాను తీసుకున్నట్లయితే 250 ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీలు ఉన్నా వాటిని భర్తీ చేయడంలేదు వారు గ్రూపు రాజకీయాల మూలంగా వాటిని భర్తీ చేయడంలేదని నాకు నమ్మకంగా తెలిసిన సమాచారం ఇట్లాగే రాష్ట్రంలో అనేక కాలేజీలలోనూ, హైస్కూళ్ళలోనూ సిబ్బంది తక్కువగా ఉంది. పైన్ స్టూడెంట్సుకి కావలసిన పరికరాలు కూడా చాల తక్కువగా ఉన్నాయి. ఫర్నిచర్ లేదు. చాల ఇబ్బందిగా ఉంది. వాటిని గురించి కూడా మీరు చూడలేకపోతున్నారు అట్లాగే ప్రయివేటు కాలేజీలలో ఉన్నటువంటి మేనేజ్‌మెంటువారు అనేక ఆర్థిక వనరులు ఉన్నప్పటికిని వాటిని దుర్వినియోగం చేస్తున్నారు టీచర్లకు జీతాలు ఇవ్వడంలేదు. ఈ రకమైన అనేక నష్టాలు కలుగుతున్నాయి దయచేసి వీటినన్నిటినీ మీరు నివారించి విద్యా విధానాన్ని సమగ్రమైన పద్ధతిలో పెట్టండి. అంతేగాని మీకు ఉన్న తెలివితేటలు ఉపయోగించి పిల్లవాళ్లమీద మీ ఎక్స్‌పరిమెంటులు అన్నీ జరుపకండి విద్యా విధానాన్ని నాశనము చేయకండి. మన రాష్ట్రానికి విద్యయొక్క గౌరవ స్థానాన్ని పాడుచేయకండి మీ రాజకీయాలలో విద్యా సంస్థలను పావులుగా ఉపయోగించుకొని ద్రుష్టి పట్టించవద్దని మనవిచేస్తున్నాను

శ్రీ సి వి.కె రావు (కాకినాడ) :—ఆధ్యక్ష, రాష్ట్ర సంచిత నిధి నుండిఅనుబంధ ద్రవ్య వినియోగ మనే అధికారం ఇచ్చేటటువంటి బిల్లు ఇది ఇప్పుడు ఈ ఆదనంగా ప్రత్యేక సర్వీస్‌గాని క్రొత్త సర్వీసెస్‌గాని ఏర్పరచడానికిగాను డబ్బు వివిధ పద్దుల క్రింద కావలసి ఉంటుంది అన్నిపద్దులు ఇందులోకేవస్తాయి. మనకు పరిపాలనకు సంబంధించి పటువంటి డిపార్టుమెంటులు అన్నీ కూడా ఇందులోకి వస్తాయి ఇది సంవత్సరానికి ఒకసారి ఈ విధంగా పరిపాలనా డిపార్టుమెంటుకి క్రొత్త సర్వీస్‌కి సంబంధించి డబ్బు కావాలి, డబ్బు ఖర్చు పెట్టివేసి ఆడగడం జరుగుతోంది లేక డబ్బు కాంటిన్ చేయాలి అనే అంశం తీసుకువచ్చినపుడు ఈ పాత పంధాలో ఆర్థిక విధానాన్ని చూడడం సరిగా లేనే లేదు ఇప్పుడు రాజ్యాంగ వ్యవహారంలో చాలా మార్పులు రావలసినటువంటి కాలంలో అధికారంలో ఉన్నటువంటి సైనాన్ను మినిష్టరు లోతుగా పరిశీలించవలసి ఉంటుందని నేను భావిస్తూ ఉన్నాను. ఎందుచేతనంటే ఒకసారి ఒక బడ్జెటు ఆమోదించడం జరిగిన తరువాత మొత్తాన్ని ఆమోదించిన మీదట ఒక పట్టణం అభివృద్ధికి సంబంధించి గాని తదుపరి కాలంలో వేరే సర్వీస్‌కి సంబంధించి, క్రొత్త సర్వీస్‌కి సంబంధించి ఆదాయం కావలసి వచ్చినపుడు శాసన సభకు కొంచెము ముందుగానే తెలియజేయడానికి పూనుకున్నట్లయితే బాగుంటుంది. అదే విధంగా ప్రత్యేకంగా కన్సల్‌టేటివ్ కమిటీలు కూడా ఉన్నాయి. వాటి ఉద్దేశం కూడా ఆయా డిపార్టు

మెంటులపై సంబంధించినటువంటి వ్యయంలో ఈ విధంగా డబ్బు, ఫలానా దానికి ఈ విధంగా అవ కాశం ఉంటుందని, ఈ విధంగా ఖర్చు పెడతాము అనేటటువంటి సలహాను తీసుకోవడం ఆవశ్యకం ఇది లేకుండా మామూలుగా ఏదో ఈనాడు ఎట్లాగో పార్టీ మెజారిటీ ఉంది దీనిని ఇటు వీరందరూ ఎట్లాగో స్టడీ చేయరు, వీళ్ళందరు చర్చించడం ఉంటుందా అవతల ప్రతిపక్షం ఉన్నట్లయితే దాని మాటలు లెక్కచేయ వచ్చునా ఎట్లాగో ఆమోదం అయిపోతుంది అనే వ్యవహారం కనబడుతోంది ఆది మంత్రుల మధ్యన డిపార్టుమెంటుల మధ్యన ఏదో సాగుతుందిలే అనే వ్యవహారం క్రింద ఉన్నది. అట్లాచూచినాకూడా మంత్రులుకూడా తగినటువంటి శ్రద్ధ వహించి ముందు గనే ఒక డిపార్టుమెంటుకి సంబంధించిన వ్యయంలో ఎంతమటుకు ఆ డిపార్టుమెంటుకు కాంటన్ చేసిన డబ్బు ఖర్చు అయింది ఎంతమటు ఆదనం ఖర్చు కావాలి ఏ పద్ధతిలో కావాలి అనే అంశాన్ని ఎరిశీలించడం లేనే లేదు కనుక ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈ పంధాను మనం అవలంభించినట్లయితే అది చాల దోషభూయిష్టం ఆవుతుందని భావిస్తూ ఉన్నాను. ప్రజాస్వామికం అన్నట్లయితే అది బయట వాదించే వ్యవహారం కాదు పున్న కాలంలో వ్రాసే వ్యవహారం కానే కాదు ప్రజాస్వామిక వ్యవస్థ అన్నపుడు ప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధులు దాని నుంచి ఉద్భవించిన గవర్నమెంటుకి సమన్వయం ఉండాలి సర్వీసెస్‌తో కూడా నిత్యం సమన్వయం ఉండాలి ఎక్కువ పైము విని యోగించాలి ఇది లేవి కారణం కొద్ది ఈ నాడు ఒక అగాధం ఏర్పడుతోంది. ఎగ్జిక్యూటివ్‌కి సర్వీసెస్‌కి అగాధము ఏర్పడుతోంది. లెజిస్లేటర్‌కి ఎగ్జిక్యూటివ్‌కి అగాధము ఏర్పడుతోంది.

ఈ అగాధాన్ని తొలగించడానికి మంత్రులు నూతన దృక్పథంతో, ఎక్కువ శ్రద్ధతో వ్యవహరించవలసి వుంటుంది తమ సెక్రటరీస్‌కి, హెడ్స్ ఆఫ్ డిపార్టు మెంట్స్‌కి ఆదేశాలు యివ్వడమే మంత్రుల ధోరణిగా కన్పిస్తున్నది. తరువాత ఫైల్స్ మీద నంతకాలు పెట్టడము, అనుమానము వచ్చినప్పుడు అడగడము, అనుమానాలను తీర్చుకొనడము, కావలసిన విషయాలు వుంటే చెప్పడము, వాటిని చూసే విషయము క్రింద తయారైనది అది సరైనది కాదు ప్రతి మంత్రి తన డిపార్టుమెంటుకి సంబంధించిన వ్యవహారమంతా క్షుణ్ణముగా అర్థము చేసుకొని కృషి చేయవలసి వుంటుంది. మైనర్ డిటేయిల్స్‌లోకి పోయి చూడాలి. కార్యదర్శులు, డిపార్టు మెంటల్ హెడ్స్ పాలసీలను అమలుచేసే విషయములో ఈ డిమాండుమీద విద్దిష్ట మైన పాలసీ ఏమిటి ? పేరా బై పేరా, ఐటమ్ బై ఐటమ్ అమలు జరుగుతున్నదా అనేది చూడాలి. ఇక్కడ యిచ్చే డాక్యుమెంట్స్‌ని మంత్రులు చదువుతున్నారా అని నేను అడుగుతున్నాను. శాసనసభ్యులు చదువుకొనడానికి పైములేదంటే కుంటవ్యము వుంది కాని మంత్రులు చదువుకొనడానికి పైము లేదంటే కుంటవ్యము కాదు మంత్రులు చెప్పేది హిజ్ మాస్టర్స్ వాయిసు క్రింద అయినది. రికార్డు క్రింద వుంటుంది ఈ యుగములో ఆ పద్ధతి పనికిరాదు. తన డిపార్టుమెంటుకి సంబం ధించిన వ్యవహారాల్లో తన డిపార్టుమెంటు పనిచేసే విధానమే కాకుండా ప్రజాజీవితానికి సంబంధించినంతవరకు ఎంతవరకు ఉపయోగపడుతుంది ? దాని మూల సూత్రాలు ఏమిటి అనేది చూడాలి. రాష్ట్ర శాసనమండలి కొంత డబ్బు కాంటన్ చేయాలి. డబ్బు కాంటన్ చేయవలసినదే అది గని చేయాలి. అది అట్లా వుంచి దాని కమిటీలకు

చాల డబ్బు ఖర్చు అవుతున్నది. కన్సల్టేటివ్ కమిటిలు కూర్చొన్నపుడు కమిటీ సభ్యులకు తగిన సమాచారము యిచ్చామా, తగిన చర్చ జరిగిందా; మినిట్స్ సభ్యులకు అందచేశామా లేదా పని ఎంతవరకుజరిగినది ఎగ్జిక్యూటివ్ హెడ్‌గా చూస్తున్నారా అంటే లేదని చెప్పవలసి వుంటుంది రాజకీయ నాయకులు ఒక దుర్భళులా పడ్డారు. నంజప్పగారు ఏదో కుర్రవాడు క్షమించవచ్చు కాని అధికారములో వున్న మంత్రులు ప్రజలనుంచి అధికారమును పొందినవారు ఈ విధంగా వ్యవహరించడము మంచిది కాదు పర్సనాలిటీ మీద పెత్తనము చేయడము, వారి నుంచి గౌరవము పొందడము కాదు వచ్చిన కాగితాలు బాగా చదవాలి, అర్థము చేసుకొని ఆలోచన చేయాలి. కాని నులువు పద్ధతులు నేర్చుకొని రోజులు గడుపుదామా, శాసనసభలో కాగితాలు చదువుదామా, ప్రశ్నలకు ఏదో చమత్కారముగా చెప్పి దాటవేద్దామా అనే ధోరణి మంచిదికాదు రోజులు మారాయి. ప్రజాస్వామిక వ్యవస్థ ప్రతినిధులపైన ఆధార పడివుంటుంది దీని ప్రాముఖ్యతను గుర్తించాలి శాసనసభకు ఎక్కువ ప్రాధ్యత వుంది. సెక్రటరీస్, డిపార్టుమెంటల్ హెడ్స్ ఎంతవరకు పని చేస్తున్నారు చూడవలసిన అవసరము వుంది. మంత్రి తన జిల్లాలో పర్యటించేటపుడు కలెక్టరుతో కబుర్లు చెప్పడము, వారి పార్టి నాయకులతో కబుర్లు ఆడుకొనడము వ్యక్తి ఆరాధన క్రింద జరుగుతోంది రాజకీయ కుతంత్రము ఏర్పాటు అయినది శాసన సభ్యులు అంతకు ముందు తనకు వ్రాసిన ఉత్తరాలు ఏమిటి, అడిగిన విషయాలు ఏమిటి అని విచారించుకొని ఆ సభ్యుని ప్రాంతానికి వెళ్ళినపుడు ఆ సమస్యల గురించి వారితో చర్చించాలనే ధోరణిలేదు. అందుచేతనే ఇందిరాగాంధిగారికి ఈ గతి పట్టింది. వారి శిష్యబృందానికి ఆ గతి పడుతున్నది. అందువల్ల మీరన మార్గము ఆలోచించాలి ప్రజాస్వామికము అంటే ఎక్కడో, ఏదో కమిటీలో కూర్చొనడము కాదు. వాటి ఫంక్షనింగ్ శాస్త్రీయ పద్ధతిలో ప్రజలకు అనుగుణంగా చేయవలసి వుంటుంది డబ్బు పాస్ చేయకపోతే ప్రభుత్వము పడిపోతుంది క్రింది లెవెల్ నుంచి పత్రాలు అన్నీ మన ముందు పడవేస్తారు మనము పాస్ చేసే డబ్బు కేవలము జీతాల గురించి మాత్రమే కాదు. ఇది పాస్ కాకపోతే ప్రభుత్వము పడిపోతుందని కాదు. ప్రజల నుంచి వచ్చిన డబ్బు ప్రజల ఆమోదము పొందినదా; లేకపోతే ప్రభుత్వము పడిపోతుందనే మూలసూత్రమును గమనించామా అని అడుగుతున్నాను ప్రజాక్షేయస్సు కోసము, పరిపాలనా యంత్రాంగము నీతి నిజాయితీతో నిలబడడానికి కృషి చేస్తున్నామా; నిన్ననే తమ దృష్టికి తీసుకువచ్చాను. ఇప్పుడు గవర్నరు, మంత్రి మండలి వ్యవహారము చూస్తే ఈ పద్ధతిలో వుంది. నిన్ననే తమ దృష్టికి తీసుకువచ్చాను దీని క్రింద 20 లక్షలు పాస్ చేస్తున్నాము. రిపేరు చేయవలసిన జీపుకు బదులు అంబాసిడర్ కార్ కొనడం జరుగుతున్నది. చాల చమత్కారమైన పదాలు వాడారు ప్రజల డబ్బు వినియోగించే వ్యవహారము కాబట్టి భవిష్యత్తులో చాల జాగ్రత్తగా వ్యవహరించవలసి వుంటుంది ఇది లాస్టు బట్ నాట్ బడ్జెటు అనుకొంటున్నాను. మన వ్యవహారము సరిగా సాగితే ఇంకొక బడ్జెటు వుంటుంది. లేకపోతే వుండదు. ప్రజాప్రతినిధులు పదవులలో వున్నారా అనేది సమస్య కాదు ప్రజలకు ఆత్మబంధువులుగా వున్నారా అనేది కాదు. ప్రజలకు మిత్రులుగా వున్నారా లేదా అనేది వుంటుంది జిల్లా పరిపాలనకు వస్తే కలెక్టరును తమ

జమీందారుగా సృష్టించారు. ఒక విధంగా చూస్తే అవసరము, ఒక విధంగా చూస్తే కృత్రిమ బుద్ధితో తీసుకువచ్చారు విద్యాశాఖకు సంబంధించిన సమాచారము వుంటే డి ఇ ఓ నుంచి ఆక్కడ్నించీకుండా కలెక్టరును అడిగి తెచ్చుకొంటే సరిపోతుంది అట్లాగే ఇంకొకి డిపార్టుమెంటుకు సంబంధించి కూడ మంత్రుల ఏజెంట్లుగా తయారుచేసుకొన్నారు. తాము గమ్మిన సూత్రాలను విశ్వసించి న్యాయముగాను, ధర్మముగాను పని చేయకుండా మంత్రుల ఏజంట్లుగా తయారు చేశాము. అది యమ్ టి రాజుగారు చేశారు దీనిని మార్చవలసివుంటుంది డీసెంట్రలైజ్ కావాలి ఆ బాధ్యతలు ఏ మనిషి నిర్వర్తించగలరో వారికే వుండాలి నూతన దృక్పథముతో మారవలసి వుంటుంది రబ్బర్ స్టాంప్స్ క్రింద ఉయోగపడవు వీరు సర్వీసెస్ ఏజెంట్‌గా వుండడానికి వీలులేదు. సర్వీసెస్ యిచ్చిన ప్రతి కాగితం బాగా చదివి. అర్థము చేసుకొని. అర్థము కాకపోతే తన సహచరులతో సంప్రతించాలి ముద్రవేసే పద్ధతి మారాలి

అన్నిటికంటె ప్రధానమైనది పోలీసు పరిపాలన ఇది దైవాంశ సంభూతమైన 10-30 a. m.
డిపార్టుమెంటుగా తయారైనది పోలీసు అధికారులు అందరూ గజగజలాడిస్తున్నారు మంత్రులకు ఇష్టం లేని పనులను చేయటానికి పోలీసు అధికారులు, మంత్రులకు ఇష్టమయ్యే పనులు చేయటానికి జిల్లా కలెక్టర్లు వున్నారు సాధారణమైన మనిషి ఎవరు ఫోన్ చేసినా డి ఎస్.పి పలకడు. ఎంతమంది శాసనసభ్యులు ఫోన్ చేస్తే డి ఎస్ పి దొరికాడో చెప్పమనండి వారిని ఆశ్రయిస్తేనే దొరుకుతాడు. ప్రజా ప్రతినిధులకు, సర్వీసులకు మధ్య బ్రహ్మాండమైన అగాధం ఏర్పడింది ముఖ్యంగా పోలీసు పరిపాలనలో ఏర్పడింది దీనిని డెమొక్రటైజ్ చేయాలి పోలీసువారు చేస్తున్న చర్యలకు ఒక ఉదాహరణ చెబుతాను. కాకినాడలో మెయిన్ రోడ్డు వుంది. దానిని వన్ వే ట్రాఫిక్ చేశారు. పెద్ద రోడ్డు వన్ వే ట్రాఫిక్ చేస్తే దానికి పేరంటే గా వున్న చిన్న రోడ్లు టూ వే ట్రాఫిక్ అయ్యాయి. అందువల్ల ఎక్కువ యాక్సిడెంట్స్ అవుతున్నాయి ఒక శ్రీ ఎమ్ ఎల్.సి చెప్పింది కాబట్టి జిల్లా కలెక్టరు దానిని వన్ వే ట్రాఫిక్ చేశాడు ఆక్కడున్న పోలీసు అధికారి చేశాడు. ఆయన చేసిన దానికి ఐ జి పి. ముద్ర వేయడం, ముఖ్యమంత్రిగారు ముద్రవేయడం జరుగుతున్నది ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చినా అయనా ఏమీ చేయలేని పరిస్థితిలో వున్నారు నేను రోమ్‌లో తిరిగినా, లండన్‌లో తిరిగినా యాక్సిడెంటు కాలేదు కాని కాకినాడలో జరిగింది. నా వీధిలో యాక్సిడెంట్ జరగడం సిగ్గుచేటు ఆక్కడ పోలీసువారి మాట చెల్లుతున్నది. అధ్యక్ష, మీరు సమయం అయిందని చెబుతున్నారు కనుక ఇంతకంటే ఎక్కువ ఉదాహరణలు చెప్పే అవసరం లేదు కనుక ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను

శ్రీ సిహెచ్. పరబ్రహ్మ నాయుడు — అధ్యక్ష, డబ్బు ఎంతైనా ఖర్చుచేయడం జరుగుతున్నది కాని దాని ఫలితం ప్రజలలో సంతృప్తిని కల్గించడం లేదు. ఇది ఎందుకు జరుగుతున్నదని అందరూ ప్రశ్నించుకోవాలి. ఇందుకు బాధ్యతగల మంత్రులు దీని గురించి తీవ్రంగా ఆలోచించినట్లు కన్పించడం లేదు ముఖ్యంగా పరిపాలనా సౌలభ్యం కొరకు, పరిపాలన చక్కగా జరగాలంటే ఫైళ్లు తొందరగా నడవాలి.

ప్రజలు ఒక పిటిషన్ పంపితే పదిహేను రోజులలోగా సమాధానం రావాలి పాత టవున్‌హాల్ సిస్టమ్‌ను మార్చలేరా అని అడుగుతున్నాను ప్రజలకు సంతృప్తిని కలుగ చేస్తాము డబ్బు సక్రమంగా ఖర్చు పెడతాము. ఫైళ్లు తొందరగా డిస్పోజాఫ్ చేస్తామని చెబుతున్నారు కాని అవి కార్యరూపంలోకి రావడంలేదు. అయినా కాగితాలు కదలటంలేదు సెక్రటరీలు మాకు బాధ్యులు కారు. మాకు బాధ్యులు మంత్రులు మంత్రులే మాకు సమాధానాలు ఇవ్వాలి నేను రాజమల్లుగారికి ఒక పిటిషన్ ఇచ్చాను స్వయంగా వారిని కలిసి వచ్చాను నేను ఆర్డర్ వేశాను, మవ్వు వెళ్ళు అని వారు నాకు చెప్పారు. డిపార్టుమెంటుకు వెళ్ళి ఆడిగితే మాకు రాలేదని చెప్పారు పోనీ ఆయన సెక్రటేరియట్‌కు వెళ్లిందేమోనని అక్కడ అడిగితే వారు మాకు రాలేదని చెప్పారు. నేను తిరిగి రాజమల్లుగారిని కలిస్తే అప్లికేషన్ ఎందుకు, నీ పని కావాలి కదా అది నేను చేస్తాను అని నాకు సమాధానం చెప్పారు ఏమి జరిగి దో తెలియదు ఇంత బాధ్యతా రహితంగా పనులు జరుగుతున్నాయి ఇక ప్రతిదానికి ఫైనాన్స్ డిపార్టుమెంటు అంటారు జనరల్ కాంటన్ ఉంటుంది జనరల్ ఎడ్వైజర్ వుంటాడు అయినా ప్రతిదీ ఫైనాన్స్‌కు వెళ్ళాలి ఆటారు. ఆక్కడ ఫైనాన్స్ ఎగ్జామినర్ సంతకం పెడితే కాని ఏదీ జరగదు ఇటువంటి తికమకవల్ల తొందరగా జరిగే పరిస్థితి లేదు పరిపాలన వల్ల ప్రజలకు సంతృప్తి కలగాలి అలాంటి సంతృప్తి ప్రజలకు పరిపాలకులు కలిగించాలి డిసెంట్రలైజు డెమోక్రసీ వుండాలి కేవలం సిద్ధాంతాలు చెప్పడం కాకుండ ఆచరణలో చూపాలి పంచాయతీరాజ్ మునిసిపాలిటీలు వున్నాయి వాటికి ఎమర్జన్సీ పేరుతో ఇంతవరకూ ఎన్నికలు జరపలేదు ఎమర్జన్సీ వున్న కాలంలో కొన్ని రాష్ట్రాలలో పంచాయతీ ఎన్నికలు జరిపారు ఎమర్జన్సీ వున్నప్పుడే మొన్న పార్లమెంటుకు ఎన్నికలు జరిగాయి పంచాయతీరాజ్ ఎన్నికలకు, ఎమర్జెన్సీకి సంబంధం ఏమిటో నాకు తెలియడం లేదు. పార్వతీపురం డివిజన్‌లో 11 పంచాయితీ సమితులను సబ్ కలెక్టరుకు అప్పగించారు. అయన కుర్రవాడు, కొత్తవాడు, ఫుల్ టైమ్ వర్కర్ బి డి వో. వుండగానే కార్యక్రమాలు సరిగా నడవలేని పరిస్థితి వున్నప్పుడు ఈ సబ్ కలెక్టరు ఏమి చేస్తారు ? ఎందుకు ఈ నాటకం ఇది ప్రజాస్వామ్యం అనిపించుకుంటుందా అని అడుగుతున్నాను. ఇది ఇంబరి, ఇన్‌సల్ట్, ఎండ్ ఎట్టాల్ ఆన్ పంచాయితీరాజ్ అని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఎమర్జెన్సీ కూడా పోయింది కాబట్టి వెంటనే వాటికి ఎన్నికలు జరిపించాలని కోరుతున్నాను ఇందిరాగాంధి గారు ఎన్నికల ముందు మాట్లాడుతూ-If I am a dictator I would not have allowed the elections, as if the election is a gift by the lady It is a wonderful proposition, I can't understand. Election is our inherent constitutional right, our citizenship right అన్నారు ఎన్నికలులేని డెమోక్రసీ వుండకూడదు. భారతదేశం రాజకీయ భజన మండలిగా మార్చే దౌర్భాగ్యస్థితి నుండి తప్పించాలని మనవిచేస్తున్నాను. ఇప్పటికైనా ప్రజాస్వామ్యం మీద విశ్వాసం వుంచి ఏప్రిల్ చివరలోగా పంచాయితీలకు, మునిసిపాలిటీలకు ఎన్నికలు జరిపించాలని కోరుతున్నాను ఇక్కడ మంత్రులకు అధికారులు సదార్డినేట్‌గా వుంటున్నారు అలాగే పంచాయితీలలో, మునిసిపాలిటీలలో కూడా అధికారులను ప్రెసిడెంట్లకు ఎందుకు సదార్డినేట్‌గా చేయకూడదు ? బి.డి వో ను ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా వేశారు

ప్రెసిడెంటును ఆయన పర్సనల్ పైల్ ప్రాసే అధికారం మాత్రం ఇచ్చారు సెక్షన్ 23 లో for the executive implementation of all the resolutions of the Samithi the B D O. is subordinate to the President అన్నారు రూల్ మేకింగ్‌ను సీక్లు కార్చారు. పనికిరాకుండా చేశారు పంచాయితీ సమితి అధ్యక్షుని పెద్ద చేసి బి డి వో ను అతనికి సబార్డినేట్ చేయకుండా చేశామని మాట లో ఎందుకు చెబుతున్నారు. ఇప్పటికైనా ఎన్నికలు జరిపి ప్రెసిడెంటుకు తగిన గౌరవం ఇచ్చి అతనికి బి డి వో ను సబార్డినేట్ చేయాలని కోరుతున్నాను ఎమ్ టి. రాజుగారి స్కీము ఎప్పటికి అంచం అవుతుందని అడుగుతున్నాను కలెక్టర్లకు ఇచ్చిన అధికారాలు ఏమిటి: కలెక్టర్ ఫర్ ఇంజనీరింగ్, కలెక్టర్ ఫర్ కోపరేషన్, కలెక్టర్ ఫర్ గొర్రెలు, కలెక్టర్ ఫర్ చెరువులు అని ఎన్నో పనులు కల్పించారు. హైడ్రో హెడెడ్, మల్టి హెడెడ్‌గా చేశారు. ఐ ఏ ఎస్ ఆఫీసర్ అయినంత మాత్రాన ఆకాశం నుండి వూడిపడలేదు దైవాంశ సంభూతుడు కాదు వారికి క్షీరియన్సి లేదుకాని ఎలాగిన్సి వుంటి పి.ఆర్ వో కాని, ఆర్.డి వో. కానివారు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్స్ ఇక్కడ స్టేట్ లెవెల్‌లో ఐ.ఏ ఎస్ ఆఫీసర్స్ మంత్రులకు సబార్డినేట్‌గా వున్నట్లే ఆక్కడ లోకల్ బాడీస్ అధ్యక్షులకు వారు సబార్డినేట్‌గా వుండాలి. ఆక్కడ పదవులలో చదువుకోని వారు వుంటే ఇక్కడ మంత్రులందరూ చదువుకున్నవారే వుంటున్నారా: డెమోక్రసిని ఫుల్‌గా ఇంప్లిమెంట్ చేయండి వారు చేయవలసిన పనులు వారికి అప్పగించండి వారిని గౌరవించండి అని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి రంగారెడ్డి :—అధ్యక్ష, ఈ బిల్లు మీద సుదీర్ఘమైన చర్చ జరిగింది. గౌరవ సభ్యులు అనేక సూచనలు చేశారు అందుకు ధన్యవాదాలు చెబుతున్నాను మొట్టమొదట సన్యాసిరావుగారు మాట్లాడుతూ విద్యా సంస్థల గురించి ప్రస్తావించారు ఓంకార్‌గారు ప్రైవేటు మేనేజిమెంట్స్ గురించి చెప్పారు. గవర్నమెంటు నుండి ఎయిడ్ తీసుకుంటున్నప్పటికీ అక్కడి లెక్చరర్స్‌కు, టీచర్స్‌కు జీతాలు ఇవ్వడం లేదని చెప్పారు అటువంటి చోట్లవాకి జీతాలు మారేట్లు చూస్తాము. ఓంకార్ గారు కేశవ మెమోరియల్ స్కూలు గురించి, ఆదర్శ కాలేజీ గురించి చెప్పారు వారి విషయం కనుక్కొని ఇబ్బందులు వుంటే తీర్చటం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

ప్రైవేటు కాలేజీల గురించి సన్యాసిరావుగారు చెప్పారు. మన రాష్ట్రంలో వున్న అన్ని జూనియర్ కాలేజీలకు, డిగ్రీ కాలేజీలకు ప్రభుత్వానికి వున్న ఆర్థిక స్థోమత బట్టి చూస్తే గ్రాంట్స్ ఇవ్వడం ఇప్పట్లో సాధ్యం కాదనిపిస్తున్నది కనుక యీ ప్రైవేటు కాలేజీలు పెట్టినప్పుడు యిటువంటి యిబ్బందులు వస్తాయని కొంత డిపాజిట్టు చెల్లించాలనే నియమం పెట్టడం జరిగింది. ఆ నియమం పాటించి నటువంటివి తక్కువగా వున్నవి. ప్రైవేటు కాలేజీలకు పర్మిషను యిచ్చేప్పుడు స్పష్టంగా చెప్పడం జరిగింది. 5 సంవత్సరాల తరువాత మీకు గ్రాంటు యివ్వబడుతుందని ప్రభుత్వం చెప్పలేదు, యీ యిబ్బంది వుంటుందని, ఆ రోజే గ్రహించి మీ బాధ్యత మీద మీరే వ్యవహరించుకోవాలని స్పష్టంగా చెప్పడం జరిగింది. రాష్ట్రములో

ప్రైవేటు కాలేజీలు బాగా నిర్వహించబడేవి వున్నవి యిబ్బందులతో వున్నవి అన్ని ప్రైవేట్ కాలేజీలకు గ్రాంట్ యిన్ ఏడ్ వచ్చేట్లు చేయలేక పోయినప్పటికి యిబ్బంది కలిగినటువంటి ప్రైవేటు కాలేజీలకు ఉన్నటువంటి ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టు కొని కొంతో కూంతో సహాయం చేయడం జరిగింది ఆ పద్ధతి యీ సంవత్సరం కూడా అమలులో పెట్టబడుతున్నది ఒక ఆలోచన కూడా వుంది, శాశ్వతంగా యీ విధంగా వుండడం కంటే ప్రైవేటు కాలేజీలు బాగా పని చేసే వాటికి యిన్సెంటివ్‌గా వుంటుందనే ఆలోచనతో పర్‌ఫార్మెన్స్ బేసిస్ మీద ప్రైవేటు యినిస్టిట్యూషన్సు బాగా నిర్వహించబడుతున్నవనేది కన్పించినప్పుడు ఆర్థిక యిబ్బంది వున్నప్పుడు అటు వంటి వాటికి యిచ్చే పరిస్థితి రూపొందించాలనే ఆలోచన వుంది రాబోయే సంవత్స రములో యీ నిర్వహణ ద్వారా యీ సంస్థలకు ఆ పద్ధతిన కొద్దో గొప్పో సహాయం చేయాలనే ఆలోచన వుంది, రెండవ విషయము నిన్న మొన్న చర్చకు వచ్చింది యిప్పుడు కూడా గౌరవ సభ్యులు ప్రస్తావన చేశారు ఈ ప్రజా సంస్థలలో-పంచాయతీరాజ్, సమితులు, జిల్లా పరిషత్తులు, కోఆపరేటివ్ సంస్థలకు వీటి అన్నింటికి కూడా ఎన్నికలు పెట్టాలనే ప్రస్తావన వచ్చింది, గవర్నరు గారి ప్రసంగములపై చర్చకు సమాధానమిస్తూ ఎన్నికలు పెట్టాలనే ఆలోచన వుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు, తిరుగ మనవి చేస్తున్నాను ప్రజా సంస్థలకు అన్నింటికి కూడా సాధ్యమైనంత త్వరలో ఎన్నికలు నిర్వహించబడుతవి. యిన్ ప్రిన్సిపుల్ యాక్సెప్ట్ చేశాము మున్సిపాలిటీలకు, పంచాయతీ, జిల్లా పరిషత్తులకు ఎన్నికలు జరపాలన్నప్పుడు ఎలక్ట్రోరోల్ రోల్స్ మునిసిపల్ వార్డు యిలాంటివి కొన్ని ముందుగా ఏర్పాటు చేయవలసి వుంటుంది సంసిద్ధం చేయవలసి వుంటుంది. అవి తయారు చేసి ఎన్నికల నిర్వహణ సాధ్యమైనంత త్వరగా తీసుకురావాలని ప్రభుత్వ ఆలోచన. ఈ సభలో వున్న అటు వైపు సభ్యుల యిటువైపు సభ్యుల అభిప్రాయం గుర్తెరిగి ప్రజా సంస్థలకు ఎల్లప్పుడు పర్సనల్ యించార్జీలచేత అధికార నిర్వాహణ జరిపే విధానాన్ని ప్రభుత్వం యింకా అట్టే కాలం వుంచాలని లేదు అందుచేత ఎన్నికల నిర్వాహణ చేపట్టడానికి కావలసిన కార్యక్రమముకు ఉపక్రమిస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. వి. కె రావు :— మైము చెప్పగలరా ?

శ్రీ పి రంగారెడ్డి .— అది ఒక్కటే చెప్పలేకుండా వున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

Sri Ch Parasurama Naidu:—Can't you assure that it will be held in May?

Sri P.Ranga Reddy,—I am assuring the House that elections will be held.

Sri C V K Rao.—You need not tell us that thing We know it 'When' that is the point

Sri Ch.Parasurama Naidu —Before the next session of the Assembly

శ్రీ పి రంగారెడ్డి — అవి అన్ని ఆలోచన చేద్దాము. ఇక యిండ్ల స్థలాల మంజూరు విషయం సన్యాసిరావుగారు ప్రస్తావన చేశారు విస్తృతంగా యివ్వడం జరుగుతున్నది భవిష్యత్తులో కూడా యీ కార్యక్రమం ముందుకు తీసుకుపోవడం

ప్రభుత్వ విధానము ఇదివరకు కేవలం హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులవారు అనేది వుండినది, యిప్పుడు కులప్రాతిపదికి అనేది లేకుండా ఎవరైతే పేదవారు వుంటారో యిండ్లు లేనివారుగా వుంటారో స్థలాలు లేనివారు వుంటారో, వారికి సహాయం చేసే విధానము అమలులో పెట్టాలనేది ఒక ఆలోచన దానిని అమలులో పెట్టడం జరుగుతుంది అందుచేత యిండ్ల స్థలాల విషయంలో యిబ్బంది పడవలసిన అవసరము లేదు బంజరు భూముల విషయం చెప్పారు, ఆ భూములను యిండ్ల స్థలాలుగా ఎందుకు యిప్పించకూడదని అడిగారు, ఏదైనా సరే ప్రభుత్వ భూమి వుంటే యిండ్ల స్థలాలుగా పేదవారు అడుగుతున్నారంటే దయచేసి దాని గురించి వారు కాగితం వ్రాస్తే బాగుంటుంది వెంటనే కలక్టరుకు మిగతా సంబంధిత అధికారులకు వుత్తర్వులు యిచ్చి చేయడం జరుగుతుంది ప్రజా కమిటీలు అనే మాటను వారు ప్రస్తావన చేశారు రెవ్యూ కమిటీస్ వున్నవి ఆ కమిటీలలో శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు కూడా వున్నారు, అధికారులు వున్నారు, రెవ్యూ సబ్ కమిటీలో సబ్ కమిటీ వేసుకొని ఏ విధంగా జరుగుతున్నదనేది పరిశీలన చేయడానికి జిల్లా అధికారులకు సూచనలు చేయడం జరుగుతోంది రెవ్యూ కమిటీలు జిల్లాలో సమావేశము అయినప్పుడు శాసన సభ్యులు యీడులో శ్రద్ధ తీసుకొని ఏదైనా విషయాన్ని పరిశీలన చేయవచ్చు ఆది యిండ్ల స్థలం కాని బంజరు భూమి విషయం కానీయండి, లేకపోతే కాండెడ్ లేబరుగాని క్రిడెట్ విషయం గాని, అనేక విషయాలు వున్నవి అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన విషయాలు అన్నీకూడా రెవ్యూ చేయవచ్చు. అందుచేత ప్రత్యేకంగా కమిటీలలో వున్నటువంటి ప్రజా ప్రతినిధుల వుపసంఘాలు ఏర్పాటు చేసి యీ విషయాలు పరిశీలన చేసి వారి అనుభవాలు చెబితే, అనంతరం అవసరం అనుకుంటే శాశ్వతమైనటువంటి ప్రజా కమిటీలు వుండాలా లేదా అనేది ఆలోచించడానికి అభ్యంతరం లేదు ఈ కార్యక్రమాలకు వుపక్రమించి అమలులో పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాము. క్రెడిటు విషయములో గ్రామీణ బ్యాంకులు శ్రీకాకుళం, విశాఖపట్నం, ఖమ్మం, నల్లగొండ మొదలైన చోట్ల వున్నవి, యింకా ఎక్కువ పెట్టాలని వుంది, ఇంకా రెండు రీజినల్ బ్యాంకులు పెట్టాలని సూచనలు చేశాము, అవి కూడా వస్తే గ్రామీణ బ్యాంకులను విస్తృతంగా రాష్ట్రీ వ్యాపితంగా ఏర్పాటు చేయడానికి వీలుంటుంది. పోతే స్టీలు ప్లాంటు విషయం ప్రస్తావన చేశారు, కాంపెన్సేషను పేమెంటు గురించి ప్రత్యేకంగా చెప్పారు మొన్న ప్రశ్నోత్తరాల సమయములో చెప్పాను, నాకు తెలిసినంత వరకు అంతా పే చేయడం జరిగింది, వారు చెప్పేదేమంటే, బ్యాంకులకు బాకీ వున్నారు, దానిని పరిష్కారము చేయడానికి నిలుపుదల జరిగింది దానివల్ల కొంత మంది ఇబ్బంది పడుతున్నారని చెప్పారు అనుకుంటాను

శ్రీ వి. సన్యాసిరావు :— ఎవార్డు పాసు చేసి కాంపెన్సేషను కొంత మంది రైతులకు యివ్వలేదు ఆ రైతులు ప్రభుత్వానికి, బ్యాంకులకు అప్పు పడివున్నారు, యీ కాంపెన్సేషను పే చేయకపోవడం వల్ల ప్రభుత్వ భూమి తీసుకున్నందున, మరొకరు అప్పు యివ్వరు, ప్రభుత్వం కాంపెన్సేషను యిచ్చే వరకు యీ లోన్సు వసూలు చేయకూడదు అని, వారికి అర్థం అయిందనుకుంటాను

శ్రీ పి రంగారెడ్డి — ఇచ్చే కాంపెన్సేషనులో బ్యాంకులకు యితర్రా ప్రభుత్వానికి బకాయిలు వున్నవి, కావాలంటే వారు దానిలో పట్టుకొని మిగతాదివెళ్లిం చాలని-నేను చెప్పిన దానికి వారుచెప్పినదానికితేడా ఏమి లేదు, ఆపరిష్కృతంగా వున్న కేసులపరిష్కారముఅయ్యేట్లు చూస్తాము, రహదారులుమరమ్మత్తులుచేయడం లేదన్నారు ఆ విషయం చూస్తాము మంచి నీటి సమస్య యిన్ని సంవత్సరాల తరువాత తీర్చలేక పోయారని చెబుతూ వారే కొంతవరకు బాగా అభివృద్ధి జరిగిందని చెప్పారు, చాల గ్రామాలలో రిగ్స్ వేశారని చెప్పారు, అది చెబుతూ రిగ్స్ బాగా పని చేయడం లేదని
11-00 a m వారు చెప్పారు. నాకు తెలిసినంతవరకు ఇది కొంత వాస్తవం ఈ రిగ్సులు లేని చెడిపోయినచోట ప్రత్యేకంగా మరమతులు చేయడానికి ప్రత్యేకంగా జిల్లా పరిషత్‌లకు అటాచ్ చేయడం జరిగింది కావలసిన స్పేర్ పార్టు కొనడానికి కూడా ఏర్పాటు చేయడం జరిగింది చెడిపోయిన సందర్భంలో మంచి వాటిని ఫిట్ చేయడానికి సుమారు 10 వేల వరకు కొని చేయడానికి అవకాశం కల్పించాము విశాఖపట్టణం మొదలైనచోట్ల ఇబ్బంది ఉంటే చూడమని వాంకి తెలియజేస్తాము విశాఖపట్టణంనకు మేహాద్రి గడ్డ స్కీము చాలదని చెప్పారు మన రాష్ట్రంలో పారిశ్రామికంగా అభివృద్ధి చేందే ప్రాంతాలలో విశాఖపట్టణం ఒకటి అక్కడ వాచర్ కాని పవర్ కాని ఇబ్బంది లేకుండా చేయాలనే దృక్పథంతోనే ప్రభుత్వం ఉన్నది ఇంకా అదనంగా వచ్చే పరిశ్రమలను దృష్టిలో పెట్టుకొని ఏ వాటర్ స్కీమును త్వరగా పూర్తి చేయడానికి వీలుంటుందో చూసి దానిని కలుగజేయడానికి ప్రయత్నిస్తాము శ్రీ ఓంకారుగారు కాలేజీల గురించి చెప్పారు. యు జి సి స్కేల్సులో ఉన్న వ్యత్యాసాల గురించి చెప్పారు ఆది శాసనమండలిలో కూడా వచ్చింది దాని విషయంలో పునరాలోచన చేసి ఆ ఇబ్బందిని తొలగించే ప్రయత్నం చేస్తామని చెబుతున్నాను శ్రీ సి వి.కె. రావు గారు చాలా మంచి సలహాలు ఇచ్చారు. వాటన్నింటిని మార్గదర్శక సూత్రాలుగా పెట్టుకొని ఇప్పుడు కాకపోయినా భవిష్యత్తులో కాని సరుచుకునేదానికి అభ్యంతరం లేదు. వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను శ్రీ వకుళాభరణం కృష్ణమోహనరావుగారు ఫైల్సు విషయం చెప్పారు ఈ విషయం గురించి గత బడ్జెట్ సెషనులో చెప్పాను. దానికి కొన్ని సబ్ కమిటీలు వేయడం జరిగింది ఆ సబ్ కమిటీలు రిపోర్టు ఇచ్చాయి, గవర్నమెంటు దానిని యాక్సెప్టు చేసింది. అనేకమందిద్వారా వెళ్ళవలసిన ఫైల్సును తగ్గించి సెక్షను ఆఫీసరే డైరక్టుగా జాయింటు సెక్రటరీకి కాని డిప్యూటీ సెక్రటరీకి కాని పంపించే ఏర్పాటు చేసి దిలే అవాయిడ్ కావడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ఫైనాన్షియల్ మాటర్సులో కూడా ఇదివరకు ఉన్నదానికన్నా అధికారాలు ఇచ్చి ఆ దిలేను తగ్గించడానికి చర్యలు తీసుకున్నాము. ఇంకా చర్యలు అవసరమైతే తీసుకోవచ్చు. వారు ఎలక్షన్సు గురించి కూడా ప్రస్తావించారు ఆ విషయం గురించి నేను ఇంతకుముందే తెలియజేసాను. అందుచేత ఈ సభవారు ఈ బిల్లుకు ఆమోదం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ — ఫైనాన్సు మినిస్టరుగారు ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్సు గురించి గైడ్ లైన్సు చెప్పారు బాగా పని చేసేటువంటి ప్రయివేటు కాలేజీలకు అడ్‌హాక్ గ్రాంటు ఇవ్వడం లేదు అందుచేత బాగా పని

చేసేటటువంటి ప్రయివేటు కాలేజీలకు ఆడ్‌హాక్ గ్రాంటు ఇవ్వడానికి గల గైడ్ లైన్సు ఏమిటి ?

శ్రీ పి రంగారెడ్డి — ప్రత్యేకమైన గైడ్ లైన్సు ఏమీ లేవు. అక్కడ ఉన్నటువంటి ఇబ్బందులను చూసి, వారి స్ట్రెంగ్తును, వారు పని చేసే తీరును — వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని మనకున్నటువంటి వనరులను దృష్టిలో పెట్టుకొని ఆడ్‌హాక్ గ్రాంటు ఇవ్వడం జరుగుతుంది ఏదో పద్ధతి చూసి — ఫలానా పద్ధతిన గ్రాంటు ఇన్ ఎయిడ్ ఇస్తామని చెప్పగలిగితే కాలేజీలు మంచి ఫేర్ ఫార్మెన్సుగా ఉండడానికి బాగుంటుంది ఇది వచ్చే సంవత్సరంలో చేసుకోవచ్చు

శ్రీ పి సన్యాసిరావు —ఇంకా స్టీల్ ప్లాంటు రాలేదు అది వస్తుందని ఇప్పుడు రహదార్లకు ఆమౌంటు శాంక్షను చేయకపోవడంవల్ల అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు స్టీల్ ప్లాంటు వస్తుంది కాబట్టి ఇప్పుడు ఏ పని చేయము అనే పరిస్థితిలో ప్రభుత్వం ఉంది స్టీల్ ప్లాంటు తప్పకుండా పెడతామనే వరకు ఆ ఏరియాలో రహదార్లు సక్రమంగా ఉండేట్లు చూడాలని నేను చెప్పాను దానిని గురించి మంత్రిగారు ఏమీ చెప్పలేదు

శ్రీ పి రంగారెడ్డి —ఆ విషయంలో చెప్పేది ఏమి ఉంది స్టీల్ ప్లాంటు త్వరగా వస్తుంది ఆ రిపోర్టు వస్తే దానిలో ఎక్కడ ఏ ప్రాంతంలో ఏ రోడ్లు ఉంటాయి అనేది తెలుస్తుంది అది చూసి తీసుకోవచ్చు దానిలో కొంత జాప్యం జరిగితే జరుగవచ్చు ఆ రిపోర్టు ఇంకా రాలేదు కనుక ఇప్పుడు ప్రయాణ వసతులకు ఇబ్బంది లేకుండా చూసేదానికి ప్రయత్నం చేస్తాము

శ్రీ పి సన్యాసిరావు —స్టీల్ ప్లాంటు వచ్చేవరకు ఆ రహదార్లకు రిపేర్లు మొదలైనవి చేస్తారు కదా ?

(జవాబు లేదు)

Mr Deputy Speaker. The question is

'That the Andhra Pradesh Appropriation Bill, 1977 be taken into consideration'

The motion was adopted

Mr Deputy Speaker —The question is

'Clause 3,2 and Schedule do stand part of the Bill'

The motion was adopted and Clause 3, 2 and Schedule were added to the Bill

Mr Deputy Speaker.—The question is:

' Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill''

The motion was adopted Clause 1, Enacting Formula and Long Title were added to the Bill ,

Sri P Ranga Reddy —Sir, I beg to move.

"That the Andhra Pradesh Appropriation Bill,1977 be passed"

Mr Deputy Speaker —Motion moved

The question is

'That the Andhra Pradesh Appropriation Bill, 1977 be passed.

The motion was adopted and the Bill was passed

Annual Financial Statement for 1977-78 (Vote on Account)

The Minister for Finance (Sri P Ranga Reddy) —Sir on the recommendation of the Governor, I beg to move that a sum not exceeding 390,97 27,300 rupees be granted in advance in respect of the essential expenditure for a part of the financial year 1977-78 as per the heads of Demands shown below

Demand Number (1)	Service and purpose (2)	Sums not exceeding (3)
		Rs
I	State Legislature	33,81,300
II	Governor and Council of Ministers	17,30,000
III	Administration of Justice	1,85,18,500
IV	Elections	1,37,45,300
V	General Administrative Services	1,89,07,400
VI.	District Administration	7,29,14,300
VII	Land Reveune Department	2,54,44,700
VIII	Stamps and Registration	68,07,500
IX	Excise Administration	1,61,32,000
X	Commercial Taxes Administration	1,39,36,700
XI	Transport Department	3,65,73,300
XII	Treasury and Accounts Administration	1,50,30,600
XIII	Police Administration	12,02,95,000
XIV	Jails Administration	99,92,300
XV	Stationery and Printing Department	1,53,79,000
XVI	Public Works	3,24,12,000
XVII	Fire Services	62 50,000

(1)	(2)	(3)
XVIII.	Pensions	7,03,86,00S
XIX	Political and other Pensions	74,57,000
XX	Education	51,93,19,200
XXI	Medical and Health Services	23,04,70,700
XXII	Housing	1,17,65,200
XXIII	Urban Development	9,77,00 300
XXIV	Information and Publicity	81,47 000
XXV	Labour and Employment	1,27,93,700
XXVI	Civil Supplies Administration	92,00,000
XXVII.	Social Welfare	8,57,57,100
XXVIII	Tribal Welfare	3,81,51,300
XXIX	Women and Child Welfare	63,72 700
XXX	Relief on account of Natural-Calamities	1,66,81,600
XXXI	Relief and Rehabilitation	53,15,000
XXXII	Administration of Religious Endowments	19,72,000
XXXIII	Co operation	7,99,54,900
XXXIV	Agriculture	25,39,94,800
XXXV	Minor Irrigation	7,45,85,200
XXXVI	Animal Husbandry	3,87,53,800
XXXVII	Dairy Development	1,09,36,300
XXXVIII	Fisheries	93,18,800
XXXIX.	Forests	3,91,60,000
XL	Community Development	6,62,40,600
XLI	Industries	5,31,07,500
XLII	Village and Small Industries	1,16 63,900
XLIII	Mines and Minerals	1,83,79,100

(1)	(2)	(3)
XLIV	Multipurpose River Projects	30,57,24'300
XLV	Irrigation	65,69,84,000
XLVI	Power Development	47,01,14,800
XLVII	Minor Port Development	48,92,5900
XLVIII	Road Development	16,23,71,900
XLIX.	Tourism	6,81,700
L	Compensations and Assignmen's to Local Bodies and Panchayatraj Institutions	4,19,59,100
LI	Other General Economic Services .	4,39,75,700
LII	Loans to Government Servants and other Miscellaneous Loans	1,87,51,000
	Total ·	390,97,27,300

Mr Deputy speaker —Motion moved,

Sri A Sriramulu(Eluru) -Mr Deputy Speaker Sir,Mr.Srikrishna must have done it In his absence I have been asked to do it Our Finance Minister has painted a very rosy picture of the conditions existing in the State This is in keeping with the tradition of the Congress party Promises, platitudes were made but performance is absolutely disappointing, That is the way in which the Ruling party has conducted itself over the past 30 years Our State is no exception to this general formula of painting rosy pictures all the while I don't know how the Finance Minister claims tha the State has made rapid strides during the past so many years This is a stagnant economy The statu squo Government was absolutely indifferent to the needs of the people Budgeting in our state has been such a mechanical, casual and routine process without any regard to the objectives of budgeting As I understand budget is an effective instrument at the disposal of

the State Government to translate into effective action the urges and aspirations of the people Unfortunately, in our State budgeting has remained to be a statement of account, a statement of receipts and expenditure 60% of the population lives below poverty line.

That is the daily income of this population 60%of the total population of our State has nothing more than 30 paise What exactly is done by the Government which claims, that rapid progress has been made during the past few years to alleviate the sufferings of this vast humanity budget after budget

Secondly, even in elementary things like providing drinking water I do not want socialism and I do not want our Government to go on making tall claims about the 2o Point Formula or the 25 Point Formula What exactly has this Government done to provide drinking water 16, 450 villaees in the State do not have water to drink I know this Government is not capable of providing food and cloth Atleast did the Government make up its mind to provide water in these 16,450 villages, If you look at the economic picture, the ever increasing unemployment ever increasing burden of texes, particularly in the rural areas, multiplicity of taxes, a peasant is obliged and he is at the mercy of the bureacracy and the village officers because there is not one tax on the land but several taxes like wet assessment, additional wet assessment commercial crops and so on and so foth This multiplicity of taxes on the land has led to a very pathetic picture of the peasant and this is the one spectacular achievement of this Ministry You have imposed too many taxes over the rural farmer

The unemployment problem has not received any attention Automatically there is a decline in the prices not on account of this 20 Point Programme or on account of the Emergency but on account of natural phenomenon and on account of the good monsoon and avourable monsoon, the agricultural production increased This decline started much earlier than the declaration of emergency and now things have changed, prices have also changed To-day prices are soaring So that is the very unenviable position that we have in this State But our Finance Minister says that a very sound foundation has been laid and we are going to take off I do not know, when this Government is likely to take off-perhaps they are taking out of their way out and perhaps that is the stage at which this Vote on Account has been presented to us

Let us go a little deeper into the claims made, particularly 20 Point Programme It is a highly ill-conceived illogical programme

unrelated to economic realities and unrelated to resources. This was claimed to be revolutionary plan a plan which was capable of simply transforming the socio-economic picture of the State Such an ill-conceived and illogical plan I have not come across Firstly, there was absolutely no link up with the 5th Five Year Plan The Fifth Five Year Plan was prepared after a great deal of thought and consideration and after taking all our resources position and needs and so many other aspects This is the mischief done on account of the proclamation of Emergency The Prime Minister in her haste and in her routine fasion of playing gimmics and surprises to the people, brought forward this 20 Point Programme.

Let us take the first point, i e, the 20 Point Plan, because our Goveanment also takes credit It is feeling proud Even if it is conceded that is an illogical plan, how efficiently it has been implemented? The very first point goes all out to production What is that production? It is the production of goods which are required by the people or is it simply increase in production in all things? things that may be required and may not be required by the people This was not spelt out in the 20 Point Plan It we look at the progress of our State that is dismal Firstly, the Government perhaps can take credit for increased agricultural production. Even that I am not prepared to concede because it is not the effort of the Government but it must be attributed to the favourable monsoon If monsoon fails, our entire economy is at a gamble There is absolutely no regulation and no control as far as Government is concerned It simply depends upon the nature, upon the monsoon That is exactly the economic concept that has influnced or that hes governed our policy over the past so many years It is no doubt, that agricultural production has increased. If the Government wants to take credit, I have no objection

Let us look at the production of other items because when you claim all-round progress, you should also look into your own statistics For example, Sugar-in 1974 we produced 3 42 lakhs tones of sugar Now, it has come down to 2 98 lakh tonnes of segar No, Vanaspathi, the production was 34,543 tonnes in 1974, to day it has come to 25526 tonnes Packed Coffee-in 1974 we produced 565 tonnes and it is to-day 512 tonnes Is it a magnificient performance? Government take credit for increased production

In contrast to the decline in production in some of the essential goods, we have some luxury items. For example, wines-Liquor-in 1974 we produced 183 lakh litres and now we are producing 311 lakhs of litres, cigarettes-in 1974 our production was 13,928 millions of cigarettes and now it has gone up to 15,279 millions Are these items required by the people of this country? We want every body to drink

liquor instead of drinking water because you are not able to provide drinking water Perhaps by increasing the production of liquor, you want everybody to drink liquor It is just like telling that 'if you do not have bread to eat, you go and eat cake' This is all the production that the Government wants to take pride for increased production

Then the streamlining of the public distribution system What did we do? We set up show pieces of Super Bazaars Most of these Super Bazaars are on the way for liquidation because they are meant not for the common man but for the upper class People throng to the Super Bazaars because these Super Bazaars are selling the smuggled and confiscated goods Except this, absolutely Super Bazaars are not able to cater to the needs of the common man

Our Government says that they have got 25,000 fair price shops How many persons are taking from these 25,000 fair price shops? What exactly is the mechanism or the machinery that this Government had to supply essential commodities through these fair price shops? This is a very pathetic picture and simple parading statistics making a jugglery of figures and claiming that 25,555 fair price shops have been opened, is certainly not going to solve the problem People arn suffering for want of controlled cloth, sugar, kerosene and our Government is blissfully silent taking credit having satisfaction that it has started 25,000 fair price shops No effort was made to streamline the public distribution system I have said in this House more than once that Government should take over food-grains trade It should have its own machinery, it should have a monopoly in regard to the procurement and distribution of essential items Precious little has been done Though a Committee was set up by this Government, that Committee gave a resort and that report is in the waste paper basket while the Finance Minister says that 20 Point Plan has been very effectively implemented, it has not been implemented If at all it has been implemented, very shadily and very tardily and perhaps most reluctantly, something has been done in regard to this first point

Second point is irrigation potential According to the Fifth Five year Plan and the Annual Plan that was finalised in accordance with the Fifth Five Year Plan, the targeted area for bringing under irrigation was only 9 lakh hectares But our Prime Minister came out of this 20 Point Programme and says that 50 lakh hectases of land will be brought under irrigation That means 5 million hectares of additional irrigation potential should be created 20 Point Plan is a time-bound Plan It is a plan for one year starting from June 1975 and it should be implemented by June 1976. Is it practicable even if the Prime Minister wants if? Unless she has the magic want and

unless our Chief Minister has also a magic want, it is possible to create 50 lakhs hectares of additionat potential ? What is the additional irrigation potential during this one year 1975–76 ? I am asking the Finance Minister to tell us what exactly is the additional irrigation potential created ? Perhaps some sanctions have been received Some allotments have been set up is that the way how you fulfill the promises ? 5 million hectares has not been done in our State and nothing has been done excepting the allotments for the on-going projects Here and there small irrigation schemes have been taken up

Similarly, let us take this story of controlled cloth How the Government has the tremendous capacity of cheating the people I call this as a cheating I do not know whether the Government holds a licence for cheating Under the 20 Point Programme the Government have announced that the production of controlled cloth would be increase to 800 million meters and did the Government sincerely implement this production of controlled cloth Mills controlled the philosophy and thinking and even in the interplay of the thoughts and minds of the politicians that ruled in Delhi, not the persons that are now ruling If the mills produce super fine varieties, they get much more profit Government imposed penalty The mills paid the penalty but did not carry out the orders of the Government to produce controlled cloth Government voluntarily after the declaration of Emergency and after announcement of this target of 800 million meters yielded, surrendered and succumbed to the pressures of the Mill Lobby and reduced to 550 million meters Later on undue pressure was mounted and it was reduced to 350 million meters To–day it has been reduced to 250 million meters What explanation our Finance Minister is going to give in regard to supply of controlled cloth to the common masses? Is this the genuine way of fulfilling the promises? Is this to cheat the people by simply giving them hopes and promises? This is the question which must be answered How money meters of controlled cloth has been distributed in our State and how many families have been benefited by our controlled cloth distribution.

Then, House sites —Very much is being made about house sites, as if a great revolution has come in our State Our Finance Minister says 8-1/2 lakhs of families have been provided the house sites I am asking him these are paper figures If only he is prepared to investigate about the information he has collected from the District Collectors, he will realise that these are paper statistics. Possession of sites has not been given In several places where possession has been given those families are not in a position to build the houses. What is the satisfaction that we can draw by telling that 8-1/2 lakhs families have been distributed the house sites Home steads those steads were under their occupation A sort of a title has been

conferred in regard to home steads What is the effort that the Government is making providing them some money for building houses to those who have been provided house sites in the rural areas? That question does not seem to have been considered and without considering that question, what exactly is the utility, profitability of laying such a tall claim that the Government has done a magnificient job in providing house-sites to 8-1/2 lakhs of families

Let us look at our performance, In regard to building houses for harijans 50,000 houses were built How many have been occupied? The Government did not give us the figures, Two-thirds of this number have not been occupied, because there is lot of corruption Houses were not habitable and they were likely to collapse Government encouraged this corruption, tolerated inefficiency and irresponsibility and finally what is the picture that has emerged? Two thirds of these nearly 35,000 houses which have been built for the occupation by harijans have not been occupied Government, I do not know, is keeping silent.

Power is the next item Government is feeling very happy that its generating capacity has gone up to 1000 M Ws I do not know where it has gone up and how it has gone up It might have gone up in the records of the Electricity Board and Mr. Raja Ram, the Power Minister Even the Members of this House felt the interruption of power and regard to domestic supply, not to think of industrial power, not to think of agricultural power. Every day we are facing this interruption for one hour, two hours and three hours When we contact the Electricity officials, they say, load shedding and some times break downs This load sheeding and bread downs have become common, chronic habit of this Electricity Board In any civilised country, if there is such a failure and careless attitude on the part of the Electricity Board, the Electricity Minister and the Electricity Board Chairman must have been sacked Unfortunately the people of this State are so tolerant and the people are allowing these irresponsible men to continue in positions of power, though we do not have power for agriculture and industry This is a shame and disgrace on the part of the people who are now seated in these positions of authority to claim that a rapid progress has been made in regard to the generation of electricity But inefficiency, incompetence and corruption coupled with these two things, who is responsible for the ignominous failure of the electricity? So, less said about power is better Kindly do not make tall claims because by making tall claims you are only deceiving yourselves All these things are going to recoil and boomerang just as they have happened in the North and the days are not far

of and they will recoil on these promises which have been made by our Ministry here.

Education. This is another casuality in our State. A great educationlist is the Minister in our State having spent Rs. 440 crores from 1961 to 1971 In 1961, in regard to literacy, we occupied 10th place After spending Rs 440 crores and wasting 10 years of time, the percentage of literacy in our State has come down and to day we are occupying the 14th place in the All-India set up What is it that is being done by the Ministry? What has Mr M V Krishna Rao to say in regard to the educational standards ? What is the promise he has made last year when he has presented his Budget ? Let me read few sentences because somebody writes these sentences, unfortunately our Ministers read out those sentences. They do not know why they have read those sentences and they forget them and we forget them What our Education Minister tell us is this. "The Government will therefore devote greater attention in the coming days towards reorientation of the educational system in the State with a view to training students which subserve the larger ideals enshrined in the Constitution, viz., creation of a socialist society The emphasis will be on making the student coming to the portals of the school and college so that he will be useful citizen of the country contributing to the economic, political and social life" I want to the economic political and social life" I want to know what exactly has been done in this connection ? Since this is Vote on Account, the Finance Minister has to take upon himself the responsibility of answering all the points by himself, irrespective of the Mini try as to what they have done and what promises they have made in the last Session and what are the promises that have been made during the past 12 months ? I leave it to the Finance Minister to get the information. This is a point which must be answered.

Unemployment. what are the steps taken by the Government? In this note given to us 'Review of Economic Trends', Government is very much satisfied that over the past 12 months, they have been able to provide placements for 25,000 and that has been increased to 35,000. At the same time, while you are able to provide 35,000 were you able to provide the jobs for 35,000? To-day the straggering figure of 6 1/2 lakhs on the registers of the Employment Exchanges, educated men and women, we are not able to provide jobs—graduate post-graduates, engineers and doctors, not think of others These are statistics borne on the live registers of the Employment Exchanges In the rural areas it is something It is simply bloating What is the wealth of the Nation. 25 Ministers here collectively think about something and trying to give us promises and parade platitudes. It is not the wealth of the Nation But the human beings are the wealth If 6 1/2 lakhs of people are idle along with 30 lakhs of men and women in the rural areas, partly employed, if 40 lakhs of men and women are not having the employment and they are not doing any work and they are idle, simply trying to share the material that is produced by others, is it the healthy sign of economy? Is it a symbol or is it an indication of a socialistic society that you are going build? That is my question.

Now, Sir, whatever be the ambitions or whatever the claims of the Government, even the small things that have been taken by the Government are not getting effectively implemented. The administrative machinery is so bad, it is out-dated it has outlived its purpose I have said this in this in this House several times. Even small things that you very sincerely believe in are not getting implemented During the past 20 months it has become much worse The extraordinary power that has gone to the Government under the Emergency was exercised, not by the Minister, not by the Chief Minister but by small officials of the bureaucracy A police constable became supreme and he became a sovereign. A sub-inspector was a very powerful man and the Collector, I think, is a small king of a kingdoms he is the Shaik of a shaikdom That is the way in which this extraordinary power that accrued to the Government in the wake of emergency was misused and people became arrogant and they have became autocratic Even the Ministers are not able to control their own men working in the departments and the Government is being run by one person and that person does not have time to look into these things and all the Minister have become practically non-entities and helpless persons or are simply biding their time and waiting for a day. That is the sorry state of administration that we have in our State

As if this degradation is not sufficient we have corporations. The Government has practically abdicated its responsibility I can not imagine a democratic government simply assigning its functions, transferring, its functions, delegating its powers and authority to autonomous corporations Is that a device to provide employment to some of the rejected persons of your party. Is that a device to encourage those institutions to conduct themselves in their own fashion and to benefit certain individuals who have been sent there. What exactly is the object of starting so many corporations. Has the Government gone into the working of the corporations? I demand that antmperial committee must be set up to investigate into the working of the various corporations In the past 1 1/2 to 2 years, they have become centres of corruption. favouritism and communal interests Unless these are wound up there is no future as far as the State is concerned I give one or two examples Take the Girijan Cooperative Corporation. This corporation was mainly set up to cater to the needs of Girijans and the most needy persons Unfortunately it has become such a useless organisation, it has become horribly corrupt A Committee of this House went into that problem and a report has also been given but till now no steps have been taken by Government to set right these defects that have been pointed out in the House Committee's report on the Girijan Cooperative corporation This is only an illustrative example. No corporation is different and better Every corporation is a sort of a device to benefit certain individuals and to encourage corruption and malpractices and ultimately the Government abdicated its responsibility. This is a Government through Corporations. I cannot consider this a full-fleged Government responsible to this House or the people because corporations are not responsible to us , they are not even responsible to the Ministers there is only one man to whom they are responsible and he is the Chief Minister they are irresponsible in their own way and managing like Shaiks their shaik-

doms. This is the pathetic picture that has developed as a result of the indifference or irresponsible policy pursued in the State in the past few years

Democracy has come to a halty there is no panchayat there is no municipality and no cooperative society all appointments and nominations, When the entire country is changing Andhra Pradesh does not seem to change. We want this authoritarian rule, we want dictatorial administration we don't went damocratic administration Look at the pittiable condition of the municipalities They are in the hands of special Officers

They are reigning supreme and taxes have been terribly increased sometimes three-fold and four-fold. even small huts are being taxe to the extent of Rs 30 to 40 which these poor people are unable to pay After terribly increasing the property tax, even elementary civic amenities are not provided by the municipalities and there is nobody to question the special Officers The Special Officers have become monarchs in their own way, the same position obtains in rural areas as well

There has been gross abuse of Government machinery during the past 19 months or 1 1/2 years. During the past 3 months unprecedented abuse of Government machinery has taken place I have also been seeing the elections , in these elections the entire machinery of the Government was utilised I know many states collected lakhs and lakhs of rupees in the mame of elections I want to know from the Finance Minister whether he is prepared to set up an imparial tribunal to investigate into the moneys that have been collected by our Ministers I can quote instances , our Trasport Minister must have collceted not less than Rs 15 lakhs Visakhapatnam town alone gave him Rs 2 lakhs, every lorry and every bus paid Rs 400 to 500 as a sort of penalty and illegal tax that was imposed on the lorry owners and bus owners Is this democracy How long do you want to service by this throttling of democracy and collecting lakhs of rupees Is the Chief Minister prepared, I am asking the question, to set up an impartial Committee to go into this aspect as to how much money has been collected by the Minister We do not expect Government machinery to be utilised for collection of money, it is highly dangerous to-day it may benefit you but day after tomorrow the same thing will be done by others and ultimately the practice of using Government Officials for collection of donations and contibutions for all purposes would be perpetted, that is the end of democracy, Government machinery should not be utilised for party purposes

A more curious thing has happened during the past few months A colour picture has been produced by our Government I am

asking the Minister for Finance – he is also in charge of Information —and the title of this this picture is "Memorable Moments" What are those wonderful memorabl moments An urchin, a young fellow who did not open his eyes — J said it long time ago — that urchin from Delhi known as Sanjay Gandhi whose name has been forgotten in India now - came here and because that personality came to Kothagudem, his arrival and departure and his movements have been taken as a picture. This picture is entitled "Memorable Moments" I want the Government to tell me how much money has been spent on the production of this pieture What exactly is the authority of the Government to spend 60 000 to 70,000 rupees on this picture and what exactly is the moral Justification of the Government to exhibit this picture of a person who is not known, who is nowhere in our political set-up and who does not hold any Official position? Such a person was brought and we almost bartered away and mortgaged our self-respect, since you have mortgaged your self respect the self-respect of the people has been mortgaged This is the most miserable depths the Government has sunk to I want the Government to tell me how much money has been spent and what exactly is the authority of the Government to spend money because the Finance Minister must have sanctioned this amount and how has he sanctioned for such an unwarranted, irresponsible and unjustified expenditure Is this the way how you simply take the Vote on Account and go on spending amounts on Jack or Jill who comes from Delhi? this is my question

Finally let me caution this Government that they should realise the futility of vexatious promisee and platitudes and by this time the Government also must have taken note of the developments this country Those developments are not very ar off, they are very near in our State and at least now if you become a little altert and if you give up these practices there is poossibility for you to service; otherwise there is going to be an end, that end is not far off

శ్రీ పి శ్రీరామమూర్తి (నగరికటకం) —అధ్యక్ష, గౌరవ ఆర్థిక శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌ను నేను బలపరుస్తూ వారి దృష్టికి కొన్ని విషయాలు తీసుకొని వస్తున్నాను గత రెండేండ్లుగా మనకు ఉన్నటువంటి ఫైనాన్షియల్ పొజిషన్‌ను బట్టి ఈ సంవత్సరం రూ 281 కోట్ల వరకు మనం ప్లాన్ బడ్జెట్ యింక్రిజ్ చేసుకొన్నందుకు మన మినిష్టరుగారికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలుగా గుర్తింపబడిన మా శ్రీకాకుళం జిల్లాలో గడచిన సంవత్సరం చూపించిన యిండస్ట్రియల్ డెవలప్‌మెంటు గురించి ఒకసారి పరిశీలన చేసుకుంటే ఈ బడ్జెటులో ఎక్కువ ప్రాముఖ్యత ఏ రకంగా చూపించారు అనే విషయం వారికి తెలియజేస్తున్నాను అగ్రికల్చరల్‌గా,

రాష్ట్రంలో అధికంగా మనం పండించుకొని యితర రాష్ట్రాలకు పంపించుకొనే స్థితి ఉన్నప్పుడు అగ్రికల్చర్ డెవలప్‌మెంటు యిండస్ట్రీస్ చేసుకొనేబాధ్యత మనప్రభుత్వం మీద యున్నది. అయితే షుగర్ ఇండస్ట్రీ డెవలప్ చేయడానికిగాను మన రాష్ట్రంలో 5 లై సెన్సులు ఇవ్వడం జరిగింది దీంట్లో కొన్ని జిల్లాల్లో మన ముఖ్యమంత్రిగారు కొన్ని టికి ప్రారంభోత్సవములు చేస్తూ కొన్ని శాంక్షన్ కూడా చేశారు శ్రీకాకుళం డిస్ట్రిక్టుకి సంబంధించి కోపరేటివ్ అగ్రికల్చరల్ షుగర్ ఫ్యాక్టరీ ఆమదాల వలస లో 1962 సంవత్సరంలో ప్రారంభించి క్రష్ కూడా చేస్తున్నారు వంశధార ప్రాజెక్టు లెఫ్టు కెనాల్ 1977 వ సంవత్సరంతో ప్రారంభం చేసినందువల్ల ఆ షుగర్‌కేన్ గ్రోత్ ఏరియా అంతా 10 మైళ్ల రేడియస్‌లో తీసుకుంటే అక్కడే సుమారు ఒక లక్ష రబ్బది అయిదు వేల టన్నుల చెరకు ఆ 10 మైళ్ల ఏరియాలోనే పండించి ఆమదాల
11-4 a. m. వలస షుగర్ ఫ్యాక్టరీ సఫిషియంట్ క్రషింగ్ ఇచ్చే కెపాసిటీ కనిపిస్తుంది అయితే పాలకొండ తాలూకాలో 90 వేల ఎకరాలు వెట్ ఇరిగేషన్ ఉంది జిల్లాలో కూడా వర్షపాతము 50 పర్సంటుకి ఏ సంవత్సరం తగ్గడంలేదు. షుగర్‌కేన్ ఏరియా ఎక్కువగా డెవలప్‌చేసి రైతులకు ఆర్థికంగా అభివృద్ధి చేసే అవసరం వుంది కాబట్టి పాలకొండ ఏరియాలో కూడా పాలకొండ తాలూకాకి కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ ఒకటి శాంక్షన్ కావలసిన అవసరం ఉంది మన ప్రభుత్వానికి తెలియచేస్తూ లెటర్ ఆఫ్ ఇంటెంటుకి ఒక అప్లికేషన్ పెట్టుకోవడం జరిగింది అయితే ఇప్పటి వరకు అది పరిశీలనే చేయలేదు. ప్రస్తుతానికి పాలకొండ తాలూకాలోని 7 వేల ఎకరాలలో చెరకు వ్యవసాయం చేయడం జరుగుతోంది ప్రతి సంవత్సరం ఒక లక్ష 70 వేల టన్నులు ఒక్క తాలూకాలోనే పండిస్తున్నా షుగర్ ఫ్యాక్టరీ మామూలుగా క్రష్ చేసే కెపాసిటీ మామూలుగా తక్కువ అయినందువల్లా రైతాంగానికి విపరీతమైన నష్టము వస్తోంది. ఈ షుగర్ ఫ్యాక్టరీస్‌కి లెటర్ ఆఫ్ ఇంటెంటు శాంక్షన్ కోరుతూ మన ప్రభుత్వం వారు పాలకొండలో కూడా కోపరేటివ్ సెక్టారులో షుగర్ ఫ్యాక్టరీని స్థాపించ వలసిన బాధ్యత ఇప్పుడు ఉందని మనవి చేస్తూ దానికి ఖర్చు చేయవలసిందిగా నేను కోరుతున్నాను మేజర్ ఇరిగేషన్ అండ్ అదర్ యాక్టివిటీస్ క్రింద 35 కోట్లు మూపించడం జరిగింది. అయితే వంశధార ప్రాజెక్టు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వాగ్దానం ప్రకారం 77 సంవత్సరం ఆఖరుకు లెఫ్టు కెనాల్ ప్రారంభం చేసి మొత్తం లక్ష 40 వేల ఎకరాలకు వాటర్ సప్లయి చేస్తామని వారు ముఖ్యమంత్రి అయిన వెంటనే వాగ్దానం చేశారు. ఆ రకంగానే వచ్చే సంవత్సరానికి ఎలాట్‌మెంట్ చేసి 99 శాతము పూర్తి చేయడం జరిగింది. అయితే అక్కడ ఉన్నటువంటి ఇబ్బంది అంతా కూడా వర్షాలు ఎక్కువగా పడినప్పుడే ఆ లెఫ్టసైడ్ చానల్ పని చేస్తుంది అందు గురించి ఇందాక ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ మీడియమ్ ఇరిగేషన్ మంత్రి గారు 50 లక్షలతో కట్టే రిజర్వాయర్ అది కట్టే పద్ధతిలోనే లెఫ్టు చానల్ వర్షంతో జరుగుతుంది అనే ఉద్దేశం వెలిబుచ్చారు. అయితే సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ వున స్టాన్డింగు కమీషన్ వాళ్ల ఎప్రూవల్ ఇచ్చిన ఇవ్వకపోయిన సరే మేము ఫోర్ ట్రాంటు క్రింద 50 లక్షలు రూపాయలు ఇచ్చి మన వద్దు చేయించాం అదే

నిషయం మంత్రిగారు తెలియజేశారు సెంటర్ కూడా ప్లానింగు కమీషన్ అప్రువల్ తీసుకొని అయినా ప్రాజెక్టు ఇమీడియట్‌గా మనం చేయకపోతే శ్రీకాకుళం జిల్లా ప్రతి సంవత్సరము కరువుకి గురి అయ్యే పరిస్థితి వస్తుంది ఆ రిజర్వాయర్ రైటు సైడు చానల్‌లో కూడా లక్ష 60 వేల ఎకరాలు కూడా పండించేట్లు చూడవలసిన బాధ్యత మన ప్రభుత్వము మీద ఉంది ఈ సంవత్సరం ఎలాట్ చేసినటువంటి 5 కోట్ల రూపాయలు కాకుండా అదనంగా కూడా కొంత డబ్బును ఎలాట్ చేసి వంశధార ప్రాజెక్టు రైటు చానల్ కూడా ఎక్స్‌సిడైట్ చేయవలసిన బాధ్యత మన ప్రభుత్వము మీద ఉందని నేను గుర్తు చేస్తున్నాను.

అధ్యక్ష, వీకర్ సెక్షన్స్ డెవలప్‌మెంటు గురించి మనం మూడు ఫైనాన్సు కార్పొరేషనులు పెట్టాము. అదే రకంగా మన జిల్లాలో స్మాల్ ఫార్మర్ డెవలప్‌మెంటు ఎజ్వాన్సు కూడా ఉంది మీరు ఇచ్చిన ఫండ్స్ అన్నీ, సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చిన గ్రాంటులు ప్రతి సంవత్సరము కోట్లు మిగులుతుంది గాని అది ఖర్చు కావడం లేదు అంటే మనకు జిల్లాలో ఉన్నటువంటి 25 లక్షల జనాభాలో నూటికి 80 మంది బ్యాక్‌వర్డు క్లాస్ పీపుల్ ఫార్వర్డు క్లాస్ కాని రిచే పీపుల్ గాని గ్రామాలలో లేరు అయినప్పటికీ ఇచ్చిన డబ్బును ఏ రకంగానూ ఖర్చు పెట్టుకోలేకపోతున్నారు అంటే వాళ్ళకు స్పాన్సర్ చేసిన బ్యాంకులు ఏ మాత్రం హర్షించడం లేదు ఎప్పుడో ఎవరో మంత్రిగారు వస్తే ఆ మంత్రిగారు వచ్చారని చెప్పి 10, 15 చెక్కులు ఇవ్వడం జరుగుతుంది కాని ఇచ్చిన ఎలాట్‌మెంటు ఎందుకు ఖర్చు కాలేదు, బ్యాంకులను మనం ఏ రకంగా డెవలప్ చేసి ఈ ఫండ్స్ అన్నీ ఖర్చు అవుతాయి అని చూడవలసిన బాధ్యత మన ప్రభుత్వము మీద ఉందని గుర్తించాలి గ్రామీణ బ్యాంకులను ప్రతి సమితికి ఒక బ్రాంచి చొప్పున ఓపెన్ చేస్తేనేగాని సామాన్య ప్రజానీకానికి మనం ఎటువంటి సహాయం చేయలేమని మనవిచేస్తున్నాను. త్వరలో రెండు లక్షల రూపాయలు మన ప్రజల దగ్గర నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్స్ తీసుకుంటే, ప్రతి సమితి ఏరియాలో ఒక గ్రామీణ బ్యాంకు బ్రాంచి ఓపెన్ చేస్తామని మంత్రివర్గం హామీ ఇవ్వడం కూడా జరిగింది కలెక్టరుగారు శ్రద్ధ వహించి ఏరియాలో ఉన్నటువంటి ప్రజల దగ్గర ఫిక్స్‌డ్ డిపాజిట్ తీసుకొని 2 లక్షల రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ప్రతి సమితిలో కూడా ఒక గ్రామీణ బ్యాంకు ఏర్పాటు చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

ఇళ్ల స్థలాల విషయంలో 4 కోట్ల రూపాయలు షెడ్యూల్డ్ కాస్టు వాళ్లకు ఈ సంవత్సరం అదనంగా ఖర్చు పెట్టడానికి ఉంచారు. ఇది కాకుండా 6 పాయింట్స్ ఫార్ములాలో కూడా ఒక కోటి రూపాయలు అదనంగా ఖర్చు చేయడానికి ఈ సంవత్సరం మన బడ్జెటులో ప్రొవిజన్ చూపించారు. షెడ్యూల్డు కాస్టు వారందరికి కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వడము అవసరమే, అదేరకంగా మిగతా కమ్యూనిటీస్ వాళ్లకు కూడా ఇళ్ళు లేకుండా ఉన్న కామన్ పీపుల్‌కి, ఒక కుటుంబంలో 10 మంది సభ్యులు ఉండి వరండాలో నివశిస్తున్నవారికి కూడా ఇటువంటి అవకాశం కల్పించాలి, మొన్న ముఖ్యమంత్రిగారు హవుసులోనే హామీ ఇచ్చారు ఏ కులస్తుడు అయినా సరే ఆంధ్ర ప్రదేశ్‌లో ఎవరూ కూడా ఇల్లు లేకుండా ఉండరు, అటువంటిది నేను తప్పకుండా అమలు చేస్తాను అని వారు వాగ్దానం చేశారు, అందుచేత ప్రత్యేకంగా ఒక్క

షెడ్యూల్డు క్లాస్‌కి అని చెప్పడం అంత సమంజసముగా లేదు మొత్తం అందరికీ కూడా ఇళ్ల స్థలాలు ఎల్లాట్ చేస్తాము అనేది మన ప్రభుత్వమే ఏకగ్రీవంగా నిర్ణయం చేసి కలెక్టర్ల ద్వారా ఇది చేయవలసిందిగా నేను కోరుతున్నాను నైట్స్ ఎక్విజిషన్ విషయంలో చాలా అన్యాయాలు జరుగుతున్నాయి తాసిల్‌దార్‌కి ఎంక్వైర్ పవర్స్ ఇచ్చినారు అక్కడ ఉన్న లాండ్‌లెస్ పూర్ పీపుల్‌కి ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వమని చెప్పడం జరిగింది. గ్రామాలలో ఉన్నటువంటి అభిప్రాయబేధాలను బట్టి ఆది మెట్ట భూమా లేక వ్యవసాయానికి పనికి వచ్చే భూమా అని చూడకుండా అక్కడ గ్రామాలలో ఉన్న పెద్దలకు వ్యక్తిగతంగా ఎవర్నిద్ద ద్వేషం ఉంటుందో వారి భూమిని చూపించి హరిజనులచేత గాని వీకర్ సెక్షన్స్ వారిచేత గాని దానిని పాయింటౌట్ చేయించి ఆ భూమి మాకు కావాలి అని వాళ్ల చేత అడిగిస్తున్నారు ఇది చాల అన్యాయమైన విషయం అక్కడ గ్రామాలలో తగవులు కూడా వస్తున్నాయి. గ్రామాలలో ఉన్న భూమి ఎటువంటిది, పనికి వస్తుందా లేదా, హద్దును కన్‌స్ట్రక్ట్ చేసుకోడానికి ఎటువంటి భూమి కావాలి అనేది తాసిల్‌దార్ నిర్ణయం చేసుకోవాలి గాని గ్రామ తగాదాలలో తలదూర్చి చేసే ఇటువంటి అన్యాయాలు జరగకుండా చూడవలసిన భాధ్యత మన ప్రభుత్వం మీద ఉంది.

మామూలుగా మనం కమర్షియల్ క్రాప్స్‌కి టాక్సెస్ వేస్తున్నాము డెవలప్‌మెంటు కార్యక్రమాలకొరకు ప్రభుత్వం పన్నులు వసూలు చేయాలి అనే దానిని నేను ఒప్పుకుంటాను అయితే పన్నులు వేసేటప్పుడు ఆ పంట అతనికి ఎంతవరకు రెమ్యునరేటివ్‌గా ఉంది, ప్రతి సంవత్సరము రైతు ఇన్ని ఎకరాలలో కమర్షియల్ క్రాప్ వండిస్తున్నాడు అనేది గ్రామాధికారులు చెబుతారు వాళ్ళు నిజంగా 10 ఎకరాలలో వండిస్తే అతను 2 ఎకరాలేనని వ్రాసి ఎకరానికి 5 రూపాయల చొప్పున మిగతా 8 ఎకరాలకు మామూలు వసూలు చేసుకుంటాడు. ఈ విధంగా గవర్నమెంటుకు రావలసిన పన్ను రాకుండా పోతుంది 2 లక్షల ఎకరాల మీద అజమాయిషీ చేయుటకు ఒక్క రెవెన్యూ ఇన్స్‌పెక్టరే ఉన్నారని మనం గుర్తించాలి పన్నులు విధించే అధికారాన్ని గ్రామాధికారికి ఇస్తే ఆ డబ్బును అతను తీసుకొని అతను సుఖపడుతున్నాడు గాని ప్రభుత్వానికి రావడం లేదు. ఈ ఇబ్బందిని తొలగించవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను

11-50 a. m

మా శ్రీకాకుళం జిల్లాలో 35 పర్సంటు ఎలక్ట్రిఫికేషన్ జరిగింది గత సంవత్సరము మన ముఖ్యమంత్రిగారు ప్రతి శాసన సభ్యునికి తన నియోజక వర్గంలో 4 గ్రామాలు ఎలక్ట్రిఫై చేయించేటట్లు చేస్తామని వాగ్దానము చేశారు, విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు దానిని రెండు గ్రామాలకు తగ్గించారు. పోని ఆ రెండు గ్రామాలవంతున కూడా ఎలక్ట్రిఫికేషను జరగలేదు వాయిదాచ్చినటువంటి వాగ్దానాన్ని పురస్కరించుకొని ప్రతి శాసన సభ్యునికి కనీసం 4గ్రామాలు ఎలక్ట్రిఫై చేసే పద్ధతిని తప్పకుండా ఆమోదించాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు చెబుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఓ వెంకటసుబ్బయ్య (వెంకటగిరి) —అధ్యక్ష, గౌరవ ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అక్కౌంట్‌ని బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాము గత సంవత్సరం నెల్లూరు జిల్లాలో 3 సార్లు వరదలు, తుపానులు వచ్చిన విషయము అందరకు తెలిసినదే నిన్న శ్రీ శ్రీనివాసుల్ రెడ్డిగారు

కాల్ అటెన్షన్ మోషన్ కూడ ఇచ్చారు పంచాయత్ రాజ్‌కి సంబంధించిన విధులు అక్కడకు అందలేదు రస్తాలు బాగుచేయడము, పాఠశాల భవనాలు రిపేరు, మైనర్ ఇరిగేషన్ టాంక్స్ రిపేరు పనులు ప్రారంభించబడాలి. వాటికి రావలసిన డబ్బు వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నాను వెనుకపడిన ప్రాంతాలలో యస్ యఫ్ డి ఏ. స్కీమ్ వుంది ఎన్ని రోజులు గడిచినా ప్రాజక్టు ఆఫీసర్స్ మంజూరు చేయకపోవడమువల్ల వ్యవసాయాభివృద్ధి బ్యాంక్ మంజూరు చేయవలసిన అప్పులు అక్కడే నిలచివున్నాయి ప్రాజక్టు ఆఫీసర్స్ ఫైల్స్ మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వము ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. లాండ్ సీలింగ్ క్రింద వచ్చిన భూమి యస్ సి లకు 28,283 ఎకరాలు, యస్ టి లకు 9,816 ఎకరాలు యిచ్చామని ప్రభుత్వము చెబుతున్నది కొన్ని ప్రాంతాలలో లాండ్ సీలింగ్ క్రింద రావసిలన భూమి రాలేదు నోరు లేనివారు, పలుకుబడి లేనివారి భూములు వచ్చినవి కాని పెద్దవారి భూమి రాలేదు ఇప్పుడైనా సరిగా పరిశీలన చేసి పెద్దవారి భూములు తీసుకొనడానికి ఆలోచించాలని మనవిచేస్తున్నాను హౌస్ సైట్స్ విషయము చాల మంది మిత్రులు చెప్పారు. 35 వేల ఎకరాలు 8 5 లక్షల కుటుంబాలకు యిచ్చారని చెప్పారు సంతోషము నెల్లూరు జిల్లాలో 1976-77 సంవత్సరానికి కేటాయించిన డబ్బు అప్పుడే అయిపోయింది అవార్డు పాస్ అయినాయి. డబ్బు యివ్వడానికి వీలులేకుండా వుంది కాబట్టి ప్రభుత్వము వెంటనే చర్య తీసుకొని హౌస్ సైట్సుకి కావలసిన డబ్బు కేటాయించాలని మనవిచేస్తున్నాను. ఇరిగేషన్ క్రింద చాల డబ్బు మన గవర్నమెంటువారు ఖర్చుపెట్టారు ఈ సంవత్సరంనకు 34 82 కోట్లు ఖర్చుపెట్టడలచారు మా నియోజక వర్గములో ఇంకా స్పిల్ ఓవర్ వర్క్స్ వున్నాయి. దానిని పూర్తి చేయవలసినదిగా మనవిచేస్తున్నాను. దాచెరువు, స్కీమును 1977-78 సంవత్సరంలో అయినా తీసుకొంటారని మనవి చేస్తున్నాను విద్యుచ్ఛక్తి విషయములో కూడ గౌరవ సభ్యులు చెప్పారు. మినిమమ్ గ్యారంటీ కడలిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు వారికి నా కృతజ్ఞతలు తెల్పుతున్నాను. ఇప్పుడే శ్రీరామమూర్తిగారు చెప్పినట్లు ప్రతి కొనస సభ్యుని ప్రాంతములోను 4 గ్రామాలకు ఎలక్ట్రిసిటీ యిస్తామని చెప్పారు కాని 2 గ్రామాలకు వచ్చింది. ఈ సంవత్సరం అప్పటి 2 గ్రామాలు, ఈ సంవత్సరపు 4 గ్రామాలు కలిపి మొత్తము 6 గ్రామాలకు ఎలక్ట్రిసిటీని మంజూరు చేయాలని మనవిచేస్తున్నాను విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటులో ప్రభుత్వానికి చెడ్డ పేరు అంతా లోయర్ లెవెల్‌లో వున్న హెల్పర్ మొదలైన వారివల్ల వస్తున్నది. వారి విద్యుక్త ధర్మాన్ని వారు సరిగా నెరవేర్చకపోవడంవల్ల పై అధికారులు సరిగా పని చేసినా అపకీర్తి వస్తున్నది. డ్రింకింగ్ వాటర్ వెల్స్ గురించి చెప్పారు 5వ పంచవర్ష ప్రణాళిక అయిపోతున్నది నా నియోజకవర్గములో 24,27 హరిజన వాడలకు మంచి నీటి వసతులు లేవు వెంటనే ఆ జిల్లాకు ఎక్కువ డబ్బును కేటాయించాలని మనవిచేస్తున్నాను. పైపులు చెడిపోతే పంచాయతీ బోర్డువారే బాగు చేయించుకోవాలన్నారు అది వీలుకానిపని. పంచాయతీలు బల్స్ వేసుకొనడానికి కూడ అవకాశము లేకుండా వుంది. అందువల్ల పైపులు చెడిపోయినపుడు ప్రభుత్వమువారే బాగు చేయించాలని మనవి

చేస్తున్నాను. మంచి సీటి పథకాలకు కంట్రిబ్యూషన్ సిస్టమ్ వుంది. కంట్రిబ్యూషన్ వుండటవల్ల 6 పాయింటు ఫార్ములా క్రింద వున్నడబ్బు ఖర్చు కాదు కనుక కంట్రిబ్యూషన్‌ని తొలగించవలసినదిగా మనవిచేస్తున్నాను ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో హాస్పిటల్స్ 30 పడకల గలదిగా చేస్తామని వైద్యఆరోగ్య మంత్రిగారు హామీ ఇచ్చారు సంతోషము. మాది వెనుకబడిన ప్రాంతము. వెంకటగిరి తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్‌లో 12 పడకలు వున్నాయి దానిని 30 పడకల హాస్పిటల్ చేయాలని రిప్రజెంటేషన్ వుంది దానిని ఆమోదించాలని కోరుతున్నాను వైద్యులలో ఆర్ యమ్ పి లు వున్నారు వారికి స్కేల్ ఆఫ్ పే లేదు. ఫిక్సెడుగా 250 రూ. లు మెటర్నటీ అసిస్టెంట్సుకి రు. 120 లు యిస్తూ, క్రింద లెవెల్‌లో వున్నవారికి స్కేల్ ఆఫ్ పే వుంది. అందువల్ల వీరికి కూడ పే స్కేల్సు యిచ్చే విషయాన్ని ఆలోచించాలి విద్యగురించి కూడ చాలమంది మిత్రులు చెప్పారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు చక్కగా పని చేయడము లేదని చెప్పారు వెంకటగిరిలో విశ్వోదయ కాలేజి వుంది దానిని ప్రభుత్వము తీసుకోవాలని ఎన్నిసార్లు చెప్పినప్పటికి తీసుకొనలేదు వెంటనే తీసుకోవాలని మనవి చేస్తున్నాను మనము అనేక పాఠశాలలను తెరిచాము. దానికి వసతి, ఫర్నిచర్, టీచర్లను యివ్వలేదు. అందువల్ల వున్న స్కూల్సుని అభివృద్ధిచేసి పిల్లలు నరైన స్టాండర్డుకి వచ్చేటట్లు కృషి చేయాలని కోరుతున్నాను.

శ్రీ వై సూర్యనారాయణమూర్తి (పిఠాపురం) —అధ్యక్ష, ప్రభుత్వముకోరిన ధనాన్ని ఆమోదిస్తూ కొన్ని విషయాలను మనవిచేస్తాను ఇంతవరకు ప్రభుత్వము చేపట్టిన అనేక కార్యక్రమాలవల్ల వివిధవర్గాల పేదప్రజలు తమ కష్టాలను తొలగించుకొని ఆనందమును పొందుతున్న విషయము యదార్థము దీనికి కృషి చేసిన పెద్దల పట్ల ఉద్యోగులందరిపట్ల నా ఆనందాన్ని వ్యక్తము చేస్తున్నాను. ఇంకా చేయవలసిన కృషి చాల వుంది. త్రాగే నీటికోసము హెచ్చు ధనాన్ని ఖర్చు పెట్టాలి బస్ లు తిరిగే రోడ్సుపైన బాగా ఖర్చు చేయాలి ఎందుచేత అంటే బస్సులలో ఎక్కువగా ప్రయాణము చేసేవారు సామాన్య ప్రజానీకమే. తూర్పు గోదావరి జిల్లాలో పిఠాపురం తాలూకాలో తాటిపర్తి, పన్నెపూడి, దుర్గాడ గ్రామాలకు బస్సు సౌకర్యము లేకుండా వుంది. ఇలాంటి కార్యక్రమాలకు ఎక్కువ అవకాశము యివ్వాలని మనవి చేస్తున్నాను. పంచాయతీ రోడ్సుకి వారి దగ్గర డబ్బు లేదు 10 వేలు యిస్తే గోతులు పూడ్చడానికి కూడ చాలదు. జిల్లా పరిషత్తువారికి వచ్చే డబ్బు అయి పోయింది కాబట్టి వారు చేసేది ఏమీ లేదంటున్నారు ప్రయాణ సౌకర్యమునకు వీలుగా రోడ్సు మరమ్మత్తు కావాలి. అందువల్ల హెచ్చు డబ్బును రోడ్సుకొరకు కేటాయించాలని కోరుతున్నాను.

12-00Noon

ముఖ్యముగా మంత్రిగారికి కొన్ని విషయములు చెప్పదలచుకున్నాను ఎంతు కంటే,మన ఆర్థికమంత్రిగారు యిపుడు యీ సభలోనే ఉన్నారు వారికి నేను చెప్ప బోతున్న విషయాలు తెలుసు. మునిసిపాలిటీలలో జరుగుతున్న విషయాలు చూస్తూంటే మా పిఠాపురంలో ఇదివరకు ఒక్కో యింటికి 60 రూపాయలు యింటి పన్ను ఉంటే దానిని 260 రూపాయలకు పెంచినారు. అక్కడ ఉన్న జనం అంతాకూడా ఎం ఎల్. ఏ లమైన మేము వారిముందుకు వెడితే యిట్లా పన్నులు అధికముగా వేయడానికి

కారణాలు ఏమిటి? అని అడుగుతున్నారు. మేము కమిషనరును అడగితే మమ్మలను అడగవద్దు మీరు పోయి ఆర్థికమంత్రిగారితోనూ, మునిసిపల్ శాఖామాత్యులుగారి తోనూ, చెప్పండి అంటున్నారు అక్కడ కమిషనరుగారికి తోడుగా మేనేజరుగారు ఒకరు ఆసలు యిట్లా 60 రూపాయల నుంచి 260 రూపాయల వరకూ యింటి పన్నులు పెంచడానికి బేసిస్ ఏమిటి? ఏ రాబడివి చూసుకొని యీ పన్నులు విధించడము జరుగుతోంది? ఇక్కడ ప్రభుత్వము గాని ఆ పోర్టిపోలియోలో పనిచేస్తున్న మంత్రిగారు గాని అక్కడ ప్రజల కష్టాలు పరిశీలించడానికి నేనిదిగా మనవిచేస్తున్నాను ఇంకో విషయం ఏమిటంటే వీధిలో పాలు, పెరుగు అమ్ముకునేవారు ఎంత లాభము సంపాదిస్తారు? వారిమీద యీ మునిసిపాలిటీవారు పన్నులు వసూలు చేయడము ఏమి లాభము కష్టపడి ఒక ఆడది వీధిలో పాలు, పెరుగు అమ్ముకుంటుంటే వారిమీద పన్నులు ఇక చిన్న బిజినెస్ మెన్ ఉంటాడు వాడికి వచ్చే లాభము ఎంత? వారు యీ టాక్సులను కట్టలేక చావలేక, బ్రతకలేక బాధలు పడుతున్నారు. మరీ కొంత టాక్సు పెంచితే భారం వారిమీద పడుతుంది టాక్సు ఆదనంగా ఎందుకు వేయాలి? ఇట్లా చేస్తే మనము ప్రజలయొక్క అవిశ్వాసానికి గురి అవుతున్నాము కాబట్టి యీ మునిసిపాలిటీలలోని సమస్యలను సరిదిద్దడానికి తగు కార్యక్రమాన్ని చేపట్టవలసినదిగా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను ఆ తరువాత యీ సంధ్య సమయాన్ని అధిక వర్షాలవల్ల పిఠాపురం కాలుకాలోని ఏలేరు నదికి గండ్లు పడడము జరిగింది ఈ ఏలేరు నది మీద నాలుగు తాలూకాలకు ముఖ్యమైనటువంటి నది పిడుగ్యుడి. డిపార్టుమెంటు వారు ఉన్న డిపార్టుమెంటు కాబట్టి దీనికి విధులు కొరకరాకగా ఉండవి అంటున్నారు కాబట్టి యీ నది కాలువలను బాగుచేయించడానికి ఇరిగేషన్ కార్యక్రమాలను పెంచనే చేపట్టడానికి తగు విధులు చేకూర్చవలసినదిగా ఆర్థికమంత్రిగారిని కోరుతున్నాము ఇక ఎలక్ట్రిసిటీ విషయం తీసుకుంటే మినిమమ్ చార్జెస్ వీరు ఏ కారణముచేతనయినా లేక పోయి వాటర్ సప్లయ్ యుటిలైజేషన్ చేసుకోవడానికి వీలు లేకపోయినప్పటికీ కూడా రైతు డెఫినెటుగా యీ ఎలక్ట్రిసిటీ మినిమమ్ చార్జి కట్టాలని సబ్జక్టు ఉంటది దానిని సరిదించవలసినదిగా కోరుతున్నాను. ఉదాహరణకు మూడు ఎకరములు పాగుచేసుకుంటున్న రైతు యొక్క ఇండెంట్‌కు వీలు వేసేది డిపార్టుమెంటువారే ఆ వీలు తీసివేయబడింది అని 1500 చార్జి అయితే దానిని 20,000 లకు అధికముగా వేసేది యీ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారే వీలు విప్పేది, వేసేదీ కూడా యీ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు దొంగలే ఇది యిట్లా ఎందుకు జరుగుతోందని నెత్తి నోరూ మొత్తుకుంటే ఉపేక్షించడము జరుగుతోంది తప్ప వారికి మేలు ఏమీ జరగడములేదు కాబట్టి యీ ఎలక్ట్రిసిటీ వీల్పు, మినిమమ్ చార్జెసు విషయములో ఏమి ఆలోచిస్తున్నారో చెప్పవలసినదిగా కోరుతున్నాను తరువాత మా జిల్లాలో మెట్టప్రాంతము అయిన గొల్లప్రోలు ఫిర్కా మొత్తము భూములలో ఉల్లి, మిర్చి, ప్రత్తి పంటలకు పెట్టుబడి పెట్టుకొని రైతులు యీ అధికవర్షాలవల్ల ఏమీ కూడా దిగుబడి లేకుండా ఉన్నపుడు యీ కమ్మర్షియల్ టాక్సు వారు ఆ పంటల మీద వేసే పన్నులను తీసివేసి వారికి రెమిషన్ యిప్పించాలి గొల్లప్రోలు కాలుకాలో ఏమీ పంటలు పండలేదు కాబట్టి కమ్మర్షియల్ టాక్సును రద్దుచేసి శిస్తు మినహాయింపు చేయవలసినదిగా మినిష్టరుగారిని కోరుతున్నాము

ఇక యీ ఇళ్ళస్థలాలపంపిణీ విషయంలో ఇళ్ళు ఉన్నవారికే యిళ్ళస్థలాలుపంపిణీ చేయడము జరుగుతున్నది కొన్ని కులాలవారికే యీ అవకాశము కల్పించారు కాని అన్ని కులాలవారికి యీ యిళ్ళ స్థలాలు వచ్చేలా చూడవలసిందిగా కోరుతున్నాను మనకు కావలసింది సోషలిజమ్ అన్ని కులాలలోని పేదవారిగా మనము బాగుచేయాలి కాబట్టి అన్ని కులాలలోని పేదవారికి, హరిజనులకూ అందరకూ కూడా యీ యిళ్ళ స్థలాలు పంపిణీ చేయాలని కోరుతున్నాను. ఆ ప్రకారము తిరిగి ప్రజలలో కాంగ్రెసు ప్రభుత్వము అన్నమాట నిలబెట్టుకొంది సోషలిస్టు మార్గం అనుసరి చింది పేరు తెచ్చుకోవాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను

శ్రీమతి జి కమలాదేవి (పామర్రు) — అధ్యక్ష ఫైనాన్స్ మినిష్టరుగారు ప్రవేశపెట్టిన సప్లిమెంటరీ బడ్జటులో అనేక అభివృద్ధి కా ్రక్రమాలు చేపట్టారు మా తూర్పు గోదావరి జిల్లాలో యీ డ్రింకింగ్ వాటర్ సప్లయి విషయంలో ప్రజలు చాలా బాధలు పడుతున్నారు రైతులకు పొలాలకు నీరు అందడము లేదు. ప్రజలకు త్రాగడానికి నీరులేదు ధవలేశ్వరం ఆనకట్ట దెబ్బతినడమువల్ల నీగులేక పశువులకు కూడా నీరు లేకుండా పోయి చాలా బాధలకు ప్రజలు గురికావలసివస్తున్నది. ఈ విషయంలో నేను రెండుమూడు సార్లు పెద్దిగ్రామములు యిచ్చాను ఈ విషయంలో నేను కొన్ని స్కీములను సజెస్టు చేయడము జరిగింది. కాబట్టి సప్లమెంటరీ బడ్జటులో దీని విషయంలో తక్షణ చర్యలు తీసుకొని కేటాయింపులు చేయవలసినదిగా కోరుతున్నాను తరువాత రావులపాలెం బ్రిడ్జి వద్దపెద్ద వాగు ఉన్నది. అక్కడ నుంచి చిన్నచిన్న టన్నల్స్ ద్వారా, పంపులద్వారా నీరు సప్లయి చేసే అవకాశము ఉన్నది తూర్పు గోదావరి జిల్లాలో 75,000 వరకు పశువులు ఉన్నాయి వాటికి యిప్పుడు త్రాగడానికి నీరు లేదు పిడబ్ల్యుడి డిపార్టుమెంటువారు ఒక్క డిపార్టుమెంటు ఉన్నది కాని వారు యీ విషయంలో తగు శ్రద్ధ వహించడములేదు. తాడిపూడి స్కీము, ధవళేశ్వరము స్కీము అని రెండు స్కీములు సజస్టు చేయడము జరిగింది. ఆ స్కీములు కంప్లీట్‌గా వినియోగం అయిపోయినవి ఆ స్కీముల నుండి వాటర్‌ను డైవర్ట్ చేయడానికి అవకాశము లేదు కాబట్టి తగు ఆర్థిక సహాయముచేసి పంపింగ్ వెల్స్‌ను ఇవ్వవలసిన అవసరం ఉన్నది. తరువాత గ్రామాలలో ఆడువారు ఉప యోగించడానికి లేట్రిన్స్ లేవు వాటిని ఏర్పాటు చేయడానికి తగు కార్యక్రమాలు చేపట్టవలసినదిగా కోరుతున్నాను ఇక రోడ్ల నిర్మాణము విషయములో పంచాయితీ సమితుల వద్ద ఫండ్సు లేవు అంటున్నారు హరిజనవాడలకు రోడ్డు వేయడము జరుగుతోంది కాని మిగతా ప్రదేశాలలో యీ రోడ్ల నిర్మాణము జరగడము లేదు కాబట్టి యీ రోడ్లు వేయడానికి తగు నిధులు సమకూర్చవలసినదిగా కోరుతున్నాను ఈ రోడ్లు సౌకర్యాలు లేకపోవడము మూలముగా తగు బస్సురూటులుకూడా వేయడము జరగడము లేదు ఇక తూర్పు గోదావరి జిల్లాలో సైక్లోన్ వల్ల పంటలు పోవడము వల్ల శిస్తు రెమిషన్ ఇవ్వడము జరిగింది అయితే ఇక్కడ ఆఫ్, లేక ఫుల్ రెమిషన్ అన్నారు ఇట్లా పంటపడిన వారికి కూడా శిస్తు రెమిషన్ ఇవ్వడము జరిగింది పండని వారికి యీ రెమిషన్ ఇవ్వడము జరగలేదు. ఈ విషయంలో గ్రామాలలో రైతులు చాలా బాధలకు గురి అయినారు ఇక ఫర్టిలైజర్స్ డిస్ట్రిబ్యూషన్ విషయం తీసుకుంటే చాక డిపోల ద్వారా సప్లయి చేయకపోతే రైతు చాలా నష్టపడతాడు

ఎలక్ట్రిసిటీ, ఫర్టిలైజర్స్ తక్కువ ధరకు సప్లయిచేయని పక్షములో సన్నకారు రైతు బాబడి తక్కువ ఆవడం నష్టపోవడం జరుగుతుంది కాబట్టి వీటి విషయంలో వారికి సబ్సిడీ యిచ్చి ఎలక్ట్రిసిటీ, ఫర్టిలైజర్స్‌ను చౌకగా సప్లయి చేయవలసిందిగా మనవి చేస్తున్నాను సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాలలో ఇంటికి 100 రూపాయల కొప్పున ప్రభుత్వము యిచ్చింది కానీ యీ విషయంలో కూడా నిజముగా ఇళ్లు పోయిన వారికి యీ ఇళ్ళ కిట్టుకుందుకు 100 రూపాయలు యివ్వలేదు ఇక ప్రతీ తాలూకా హెడ్ క్వార్టర్స్‌లోనూ ఫైర్ స్టేషన్స్‌ను పెట్టవలసినదిగా కోరుతున్నాను. రాజమండ్రి నుంచి గాని, కాకినాడ నుంచి గాని ఫైరు ఇంజనులు రావడము వల్ల చాలా నష్టము జరుగుతున్నది. కాబట్టి రామచంద్రపురం లాంటి తాలూకా హెడ్ క్వార్టర్సులో యీ ఫైరు స్టేషన్సు పెట్టవలసినదిగా కోరుతున్నాను ఇక లంక భూములు డిస్ట్రిబ్యూషన్ విషయంలో ఆల్ కాస్టు సొసైటీలు ఉన్నాయి కాని ఆది ఆంధ్రులు మొదలగు వారు అందరూ కూడా చాలా చిన్న రైతులు బ్రతకడానికి వీలు లేక చాలా బాధలు పడుతున్నారు. కాబట్టి వారికి యిక లాండ్స్ డిస్ట్రిబ్యూషన్ త్వరగా పూర్తిచేయవలసినదిగా కోరుతున్నాను ఇక ఇళ్ళ స్థలాలు విషయంలో చాలా అన్యాయాలు జరుగుతున్నాయి ఈ ఇళ్ళ స్థలాలు పేరుచెప్పి స్మశానాలు మొదలగు వాటిని కూడా పంచిపెట్టడము జరుగుతున్నది కాబట్టి అటువంటి ప్రదేశములను మినహాయించి మిగతా భూములు మాత్రమే పంచవలసినదిగా కోరుతున్నాను గ్రామాలలో రోడ్లు కాలువలు చాలా ముఖ్యమైనవి మునిసిపాలిటీలలో ఇంటిపన్నులు చిన్న చిన్న హట్స్ మీద కూడ వేయడము జరిగింది 15, 30 రూపాయలు వేసారు కాబట్టి మరల ఎలక్టెడ్ బాడీలను యీ మునిసిపాలిటీలలో ఏర్పరచి యీ పన్నుల విధానాన్ని పునఃపరిశీలించవలసినదిగా కోరుతున్నాను ఆన్ని కులాలలో కూడా ఆర్థికంగా వెనుకబడిన వారు ఉన్నారు వారికి ఆన్ని రంగాలలోనూ ప్రాతినిధ్యము యివ్వవలసినదిగా మనవి చేస్తున్నాను ఇక పోస్ట గ్రాడ్యుయేటు సెంటర్స్ విషయంలో అనేకపార్లు రిక్వస్టు చేయడము జరిగింది గన్నవరములాంటి చిన్న ప్రదేశాలలో కూడా యీ పి జీ సెంటర్స్ ఓపన్ చేయడము జరిగింది ఈ సంవత్సరమైనా అవి స్థాపించడానికి నిధులు సమకూర్చవలసినదిగా కోరుతున్నాను. ఇక ప్రయివేటు కాలేజీలకు గ్రాంటుల విషయంలో 5 సంవత్సరములు గడచినా గ్రాంటులు యివ్వడములేదు కాబట్టి ఎడ్యుకేషన్ డిపార్టుమెంటువారు యీ విషయంలో తగు శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశమును యిచ్చినందుకు సభాధ్యక్షులకు నా ధన్యవాదములు తెలుపుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జె ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) — అధ్యక్షా, యీ సప్లమెంటరీ బడ్జెటును ఏదో నాలుగు నెలలు ఖర్చులు గురించి తీసుకువచ్చామని రంగారెడ్డిగారు స్పీచ్‌లో చెప్పారు చాలా పనులు జరిగాయని వారు అన్నారు. నిజమే వారు ఎలక్షన్స్‌లో చాలా ప్రామిసెస్ చేసారు రంగారెడ్డిగారే కాదు చీఫ్ మినిస్టరుగారు కూడా చాలా ప్రామిసెస్ చేయడము జరిగింది. ఓట్లు కాంగ్రెసుకు వేస్తేనే ప్రజలకు కావలసిన పనులు చేస్తామన్నారు. ఈ 30 సంవత్సరములలోనూ చేయలేని పనులు వారు చేస్తామని, ప్రజలు కనుక అబ్జెక్షన్ వారికి ఓట్లు వేస్తే వారి పనులు చేయమని

అన్నారు ఎందుకంటే మీ చేతిలో కలెక్టర్లు, పోలీసులు, మిలటరీ ఉంది కాబట్టి అట్లా మీరు ఏమి చెప్పినా చెల్లుబడి అవుతున్నది అయితే ఎంతమటుకు వారు చేసిన ప్రోమిసెస్ నెరవేరుస్తున్నదీ ఒకసారి ఆలోచించుకోవాలి. ఏదో యిది చేసాము. ఆది చేసాము అటూ ఢంకా కొట్టుకు టున్నారు ఇట్లా 30 సంవత్సరములు గడిచింది ప్రభుత్వమును ఏమి ఆనాలో నాకు అర్థము కావడము లేదు ఈ 30 సంవత్సరములలోనూ డిస్ట్రిక్టులలోగాని, సిటీలో గాని ఎలక్ట్రిసిటీ జనాలకి యిచ్చిన పాపాన పోలేదు ఈ ప్రజల డబ్బు ఏమి అవుతున్నది ఆ డబ్బును మీ ఇంటా పంచుకుంటారా? కోట్ల రూపాయలు ప్రజలు కష్టపడి సంపాదించిన సొమ్ము ఆది కాంగ్రెసు వారి అబ్బసొమ్ముకాదు అది ఈ హవుస్ టాక్సుల విషయంలో చిన్న యింటికి 6 నెలల కొకసారి 100, 200 రూపాయలు బిల్లులు వేస్తున్నారు మన మునిసిపాలిటీలకు ఎలక్షన్స్ జరిగి 7 సంవత్సరములు అయిపోయింది ఎలక్షన్స్ లేవు ప్రతి సంవత్సరము రోడ్లు వేయడానికి, ఎలక్ట్రిసిటీ డ్రింకింగ్ వాటర్ సప్లయికి విధులు కేటాయిస్తున్నారు కాని పనులు జరగడము లేదు ప్రభుత్వము యీ విషయంలో ఏమి ఆజమాయిషీ చేస్తున్నది? ఇక ఎలక్ట్రిసిటీ విషయం తీసుకుంటే రోజూ రెండు మూడు గంటలు ఆపుచేస్తున్నారు విద్యార్థులు పరీక్షలు చదువుకుందుకు బాధలు పడుతున్నారు హస్పటల్స్‌లో పేషంట్లు లైటులు లేక చీకట్లో బాధలు పడుతున్నారు ఇక నిత్యావసర వస్తువుల సప్లయి విషయంలో చూస్తే ప్రతి కుటుంబములోనూ ముఖ్యంగా మంచినూనె నెలకు కనీసము అవసరములకైనా 4, 5 కిలోలు పడతాయి. కిలో ఒక్కింటికి 10 రూపాయలు పెట్టి వారు కొనుక్కోవలసివస్తే వారు ఎటువంటి బాధలు పడుతున్నారో ఆలోచించాలని. ఇక యీఎసెన్షియల్ కమ్మొడిటీస్ వే సప్లయిల కోసము సూపర్ బజారులు పెట్టారు సికింద్రాబాదు సూపరు బజారులో లక్షలకు లక్షలు మోసము జరిగినట్లు చెబుతున్నారు దాని విషయంలో మీరు ఏమి యాక్షన్ తీసుకున్నారు ఈ నిత్యావసర వస్తువుల విషయంలో బయట ఒక ధర యీ సూపరు బజారులలో ఒక ధర నడుస్తున్నది కొన్ని సరుకుల విషయంలో సూపరు బజారులలో ఎక్కువ ధరలు ఉంటున్నాయి. కొన్ని సూపరు బజారులు బట్టిగా నడుస్తున్నాయని ప్రజలే అనుకుంటున్నారు ఇక్కడ ప్రాజక్టులు తీసుకున్నారు, ఒకటి పోచంపాడు మరొకటి
12-20 p m నాగార్జునసాగరు తీసుకున్నారు, ఏమిచేశారు? చెప్పకుంటే సిగ్గుచేటు. ఎప్పుడో నాగార్జున సాగరు కంప్లీటు చేయవలసింది, దాని లైఫ్ అయిపోయింది, ఆది కంప్లీటు చేయలేదు, ఆది మీతో అయ్యేది గాదు, మైనరు మేజరు యిరిగేషను ప్రాజక్టులు వున్నవి వాటిని ఏమి చేశారు? నా ఏరియాలో గాందారి అనే గ్రామం వుంది, మైన్ రోడ్ నుండి 11 మైళ్ళ వుంది, మెటల్ రోడ్ బాగా లేదు మనుష్యులు నడవాలన్నా కష్టమే, బండ్లు పోవాలన్నా కష్టమే. జె వి. నర్సింగురావుగారు పి.డబ్ల్యు.డి మినిస్టరుగా వున్నప్పుడు బ్లాక్ టాప్ చేస్తామన్నారు. పాంక్షన్ యిచ్చినట్లుగానే యిస్తారు, కంకర వచ్చి పడుతుంది, కిరువాత తీసి వేస్తారు ఎలక్షన్స్ రావడముతోనే వేస్తారు. ఎలక్ట్రిక్ పోల్స్ వేస్తారు, కొంత కొంత పని చేస్తారు, వదలి పెడతారు, అన్ని తిరుపతి మంగలి వేషాలున్నాయి, అది చేస్తాము, యిది చేస్తామని చెబుతారు, ప్రజలకు కల్లబొల్లి మాటలు చెబుతారు, మీరు చేసింది ఏమిటి? నిజంగా ప్రజలు ఆదాయకులు గాబట్టి ఎలక్షన్స్‌లో

ఓట్లు యిస్తున్నారు, కేరళ చూడండి, తెలుస్తుంది, అందరు చదువుకున్నవారున్నారు, మీకు బాగా తెలుసు, ప్రజలకు ఎడ్యుకేషను లేదని, ఆ ముక్క వాళ్ళకి ఎడ్యుకేషను అవసరము లేదంటారు ఎడ్యుకేటెడ్ పర్సన్స్ మీకు ఓటు చేయరు, ఆది మీకు తెలుసు, అందుకని పల్లెటూళ్ళలో చదువుచెప్పించరు హరిజనుడికి కావలసిన ఎడ్యుకేషన్ ఆది చేశాము యిది చేశామని ధంకా కొట్టుకుంటారు, ప్రతి హరిజనుడికి కావలసిన ఎడ్యుకేషన్ వున్నవా? యీ రోజు వారికి కావలసిన స్కూల్స్ వున్నవా? ఎంత మంది చదువుకుంటున్నారు? మీరు కల్పించిన వసతులు ఏమిటి? మీరు యిచ్చింది ఏమి లేదు, రాజ్యాంగములో వారికి హక్కులు వున్నవి డాక్టరు అంబేడ్కర్ గారు పెట్టినవి వున్నవి స్కూల్స్ ప్రొవైడ్ చేశారా? మిగతా పిల్లలతో వారు కూర్చునే హక్కు వుందా? మూలగా వెడతారు, ఎందుకు ఆ పేరు రావాలి? Why do you take that name I don't like it మీకు దూరముగా వుండాలా? మీకు ఒక బావి వారికి బావి మొత్తంతా ఒకటి అంటారు, ఎప్పుడు? ఎలక్షన్స్‌కు కావలసిన నాడు అందరు ఒక్కటే, ఎలక్షన్స్ అయిపోగానే వాడు మాదిగోడు, మాలోడు, పరిస్థితి యిట్లా వుంది గాంధారిలో బ్రహ్మానందరెడ్డి గారి హయాములో ఒక ప్రాజక్టుకు శంఖుస్థాపన చేశాడు, ఎన్ని సంవత్సరాలు అయింది? సిగ్గు చేటు, కొంచం అయినా ప్రభుత్వం చెప్పింది నిలుపుకోకుండా మాకే సిగ్గుచేటు అవిపిస్తుంది, మీకు ఎంత సిగ్గుచేటు వుండాలి, ఆ తరువాత మొన్న వెంగళరావు గారు ఒప్పుకున్నారు ఆయినా యిరిగేషన్ డబ్బు లేదంటారు ప్రతి రోజు టెలిఫోను చేస్తున్నాను ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు ఆ విషయములో ఆర్థిక మంత్రిగారు శ్రద్ధ తీసుకొని ఆ ప్రాజక్టును చేయించాలని కోరుతున్నాను పోతే యెల్లారెడ్డి, మద్నూరు బొత్తిగా వెనుకబడిన తాలూకాలు త్రాగడానికి మంచినీరు లేదు, ప్రజలు చాలా బాధ పడుతున్నారు, బోచవరం తిలాట్ అని వుంది ఒక సంవత్సరము ఒక పైడ్‌వారు యూజ్ చేసుకుంటారు, యింకొక సంవత్సరము యింకొక పైడ్‌వారు యూజ్ చేసుకుంటారు, ఆ విధంగా చేయాలని వుంది, అయినా నీరు సరిపోవడం లేదు, ఆ పరిస్థితులలో కలక్టరు అందులో నుండి విజాంసాగరుకు నీరు తీసుకువెళ్లారు, ఆ సందర్భములో నేను మిగతా ప్రజలు వెళ్లి ముఖ్యమంత్రిగారికి చెప్పాము. I am the concerned M L A of that area Without my permission he can't do anything కలక్టరుకు రిపోర్టు వ్రాయడం జరిగింది, ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు అయినా నీరు ఆంతా తీసుకువెళ్లారు, అక్కడి నీరు వుండదు లేదు, దాని గురించి ఆలోచించాలి వారు చెప్పులోడ్చి కష్టపడేవారు, మరి, మీరందరు కూడా రైతులే వారేమో వంగి కష్టపడి పని చేసే రైతులు, మీరేమో రైతులచేత పెద్ద రైతులు, చెమట అంటే ఏమిటో మీకు తెలియదు, ఎందనక వాన అనక వారు బాధ పడుతూ వుంటే మీరు లావెక్కి చొక్కాలు వేసుకొని కూర్చుంటారు

Sri D Venkatesham - Sir, I raise a Point of Order I wanted to know whether Smt J Eswari Bai is a ryot or to which community she belongs

Smt. J Eswaribai — That is not necessary for you. I am M L A I should not waste time on that నేను పల్లెటూరి ఎం ఎల్.ఎ ను పల్లెటూరి ప్రజల యొక్క బాధలు నాకు తెలుసును పల్లెటూళ్లలో వుండేవారు

ప్రజలు కాదా? ఆక్కడి ప్రజలకు యిక్కడి ప్రజలకు చాలా తేడా వుంది పోతే మెదక్ టు నిజాంసాగరు రోడు వుంది, 20 సంవత్సరాల నాడు వేసింది, దాని రిపేరు చేయడం లేదు ఎన్నోసార్లు వ్రాశాను మీకు వ్రాయడమేగాకుండా సంబంధిత యింజనీర్సుకు వ్రాశాను, కల్టరు కూడా శ్రద్ధ తీసుకోవడం లేదు, చాలా మంది టూరిస్టు వస్తారు ఆ రోడ్ ఎయా యెల్లారెడ్డి టు షిజాంసాగర్ పోతుంది, దాని బాగు చేయాలి, తూక్ పాలీస్ చేసేది అవసరం లేదు కంప్లీటుగా రోడ్డు బాగు చేయాలి ప్రజలు పనులు లేకుండా బాధపడుతున్నారు, ఆ రోడ్ తీసుకుంటే వారికి కొంత పని దొరుకుతుంది ఒక పూట అన్నం అయినా తినే పరిస్థితి వుంటుందని చెబుతున్నాను ఒక రోడ్డు ఆకోలా కు లీడ్ చేస్తుంది, ఎ గారెడ్డి నుండి తీసుకోవచ్చు మద్నూరు నుండి పోతుంది, హై వే - అది తీసుకుంటే బాగుంటుంది, మద్నూరు రోడ్‌ను వెంకటరావుగారిని పర్సనల్‌గా తీసుకువెళ్లి చూపించడం జరిగింది చూచిన తరువాత ఏమిచేశారు? పి డబ్ల్యు డి మినిస్టరు పేరుకు మినిస్టరా? దెవికి మినిస్టరు? చూచిన తరువాత శేకప్ చేయాలిగదా, ప్రతి ఏరియాకు యింత ఎమౌంటు అని పెట్టినప్పుడు ఎందుకు ఖర్చు చేయకూడదు? ఆరోడ్సును చూస్తే పరిస్థితి తెలుస్తుంది, మనుష్యులు గాదు కదా పశువులు కూడపడటానికి కూడాలేదు, పోతే లెండి చెరువు అనేదివుంది, దాని గురించి మహారాష్ట్ర ప్రభుత్వం మన ప్రభుత్వం రెండు కలిసి పని చేయాలి అని వుంది, వారు ఎమౌంటు యివ్వడానికి రెడీగా వున్నారు మనముకూడా డబ్బు యిచ్చి తొందరగా
12-30 p m చేయాలి పంచాయతీ ఎలక్షన్సు జరుపలేదు సమితి ఎన్నికలు జరుపలేదు స్పెషల్ ఆఫీసర్సును పెట్టారు, అలాగే కార్పొరేషన్‌లో స్పెషల్ ఆఫీసర్సును పెట్టారు వాందరూ పెద్దరాజులు అయిపోయారు హైదరాబాదు మునిసిపల్ స్పెషల్ ఆఫీసరుకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా దొరకడం లేదు. అసలు ఆయన ఆఫీసుకు వస్తున్నాడో రావడం లేదో అర్థం కాకుండా వుంటుంది సికింద్రాబాదులోని రోడ్సు అన్నీ పాడై పోయాయి వాటి గురించి నేను ఎన్ని లెటర్సు వ్రాసినా జవాబు ఇవ్వడం లేదు ఒక బాధ్యత గల వ్యక్తిగా నేను లెటరు వ్రాస్తే జవాబు వ్రాయకపోతే కామన్ మాన్ వెళితే వారు ఏమి చేస్తారని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను అన్ ఆధరైజేషన్‌గా ఎన్నో బిల్డింగ్సు వెలిగిపోతున్నాయి ఎన్నో లక్షల రూపాయలు పెట్టి కడుతున్నారు, మీరు ఏమి చేస్తున్నారని ప్రశ్నిస్తున్నాను, బీదవాడు పోయి నూటికి రెండు రూపాయల వడ్డీకి తీసుకొని వచ్చి చిన్న యిల్లు వేసుకుంటే పర్మిషను లేకుండా వేసుకున్నాడని పడగొడుతున్నారు. పెద్దవాళ్ళు పర్మిషను లేకుండా కడుతు ఉంటె ఏమీ చేయడం లేదు స్పెషల్ ఆఫీసర్సు లంచాలు తీసుకొని పనిచేస్తున్నారు ప్రభుత్వం అవినీతితో పని చేస్తున్నది దీనికి సంబంధించిన మంత్రి ఏమి చేస్తున్నట్లో తెలియడం లేదు శ్రీ చల్లా సుబ్బారాయుడు మంత్రిగా పనికిరాడు. ఆయనతో ఈ స్పెషల్ ఆఫీసర్సు మీద యాక్షను తీసుకోమని చెబితే నెమ్మదిగా చూస్తాము అమ్మా అంటారు అసలు సికింద్రాబాదులోని రోడ్స్ అన్నీ పాడై పోయాయి వాటిని వేయించడం లేదు 7 సంవత్సరాలనుండి ఎంత డబ్బు ఎలాట్ చేసింది, అందులో ఎంత డబ్బు ఖర్చుపెట్టారు సికింద్రాబాదులో అని అడిగితే ఇంతవరకు నాకు చెప్పలేదు, ఈ ప్రభుత్వం కేటాయించిన డబ్బును సక్రమంగా ఖర్చు పెడితే ఈ 30 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చెంది ఉండేది. ఈ ప్రభుత్వం చేతకాని ప్రభుత్వం అని చెబుతున్నాను ఇటువంటి

ప్రభుత్వాలు ఎవరికి కావాలి ? అందుకే దేశంలో ఇప్పుడు మార్పు వచ్చింది. కాంగ్రెసు వారు ఇప్పుడు అపోజిషనులో కూర్చొని ఏమి అడుగుతారో మేము చూస్తాము ఈ ప్రభుత్వం చేసేది ప్రభుత్వం అని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీమతి టి ఇ ఎస్ ఆనందాబాయి —డిప్యూటీ స్పీకర్ సర్, ఇప్పుడు ప్రవేశపెట్టిన ఓటాఁగు ఆన్ అకౌంటు బడ్జెటును నేను పూర్తిగా అమోదిస్తున్నాను గత ఐదు సంవత్సరాలలో మనం అనేక రంగాలలో ప్రగతి సాధించామని చెప్పడంలో అతిశయోక్తి లేదు కాని ఇంకా చేయవలసినవి చాలా ఉన్నాయి. ముఖ్యంగా ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి గురించి చెప్పాలి దీనిని గురించి కొంతమంది కానన సభ్యులు మాట్లాడారు ముఖ్యంగా దానిని రూరల్ ఏరియాలో కేటగిరీ చేయాలని మనవిచేస్తున్నాను గ్రామాలలో చాలావరకు చెరువులోనున్న నీటిను త్రాగడం అలవాటుగా ఉంది ఈ నీరు పరిశుభ్రమైన ప్రొటెక్షన లేకుండా ఉంటున్నది అటువంటి నీరు కుళ్ళిపరచి ఇచ్చే ఏర్పాట్లు ప్రభుత్వం చేయాలి దీనిని ఫేజి ప్రోగ్రాంగా తీసుకొని చేయాలని మనవిచేస్తున్నాను. గత బడ్జెటు సమావేశంలో లేడీ రిప్రజంటేటీవ్సు అంతా కూడా లావిట్రీన్సు పబ్లిక్ సౌకర్యాల గురించి మాట్లాడారు కాని వాటి గురించి ఇంతవరకూ ఎటువంటి చర్య తీసుకోలేదు ఇది చాలా అసభ్యకరమైన సంగతి ఇటువంటి విషయాలు అసెంబ్లీలో మాట్లాడడానికి ఎంతో బాధగా ఉంది గత్యంతరం లేక ఈ విషయాలు తీసుకొని వస్తున్నాము. వాటిని కట్టించుటకు పంచాయతీలలో ఆదాయం లేదు అవి కట్టలేవు కనుక గవర్నమెంటు స్పెషల్‌గా ఫండ్సు అలాట్ చేసి రూరల్ ఏరియాలలో — ప్రతి గ్రామంలోను లావిట్రిన్సు కట్టించాలని మనవిచేస్తున్నాను ఎలక్ట్రిసిటీ విషయం మనం చూసినప్పుడు గ్రామాలలోని ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. ఈ ఎలక్ట్రిసిటీ అనేది ఎందుకు వచ్చిందో అని రైతులు, గృహస్థులు బాధపడుతున్నారు. సెక్యూరిటీ డిపాజిట్ విపరీతంగా పెంచుకుంటూ పోతున్నారు పిల్లలు చదువుకోవడానికి సాయంకాలం ఎలక్ట్రిసిటీ ఉండడం లేదు, ఆడవారు వంట చేసుకోడానికి ఇబ్బందిగా ఉంటున్నది. ఇలాగ ఉంటే ప్రజలు ఎలక్ట్రిసిటీ వద్దు అని చెప్పే పరిస్థితికి వస్తారు కనుక సత్వరంగా ఎలక్ట్రిసిటీని ఇవ్వాలని మనవిచేస్తున్నాను ఇక రోడ్సు విషయం మనకందరికీ తెలుసు మొన్న జరిగిన ఎలక్షన్సులో అన్ని ప్రాంతాలు మనం తిరిగి వచ్చాము ఒక గంట జీపుమీద బయటకు వెళితే జీపే పాడైపోయే స్థితిలో రోడ్లు ఉన్నాయి అసలు జీపులే వెళ్ళలేని పరిస్థితులలో రోడ్లు ఉన్నాయి ఇప్పుడు ఒక గ్రామం నుంచి ఇంకొ గ్రామానికి పోవాలంటేనే కష్టంగా ఉంది కాబట్టి ఈ సంవత్సరంలోనే ఆ రోడ్లను వేయించకపోతే మనం ప్రజల దగ్గరకు వెళ్ళే పరిస్థితి ఉండదు అందుచేత ఈ రోడ్సుకు స్పెషల్ అలాట్‌మెంట్సు చేసి ఇంప్లిమెంటు చేయాలని మనవిచేస్తున్నాను ఇక సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు చేసే పనులు చూస్తే పత్రికలలో వచ్చేదానికన్నా చేసేది తక్కువగా ఉందని చెప్పక తప్పదు ముఖ్యమంత్రిగారు హౌస్ సైట్సుకు ఎంతో డబ్బు కేటాయించినా దాని ఇంప్లిమెంటేషనులో ఏమీ జరుగలేదు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు, రెవిన్యూ డిపార్టుమెంటు డూప్లికేట్‌గా పని చేసి ఎవరూ పట్టించుకోని పరిస్థితి ఉంది. నా

నియోజక వర్గంలో మంతిన గ్రామంలో 10 సంవత్సరాల నుంచి ఇ ప్ర స్థలాభ ప్రయత్నం చేస్తూ ఉన్నా చర్యలు తీసుకొనడం జరుగలేదు మనం ఎక్వయిర్ చేసే పద్ధతులలో కొన్ని లోపాలు ఉన్నాయి అప్లికేషనులు పెట్టినప్పుడు ఇస్తామని చెప్పడం, అధికారులు వెళ్ళి చూడడంవరకే కాని ఎక్వయిర్ చేసే పద్ధతి లేదు హౌసు సైట్సుకు వీలుగా ఉన్న లాండును ఎక్వయిర్ చేసిన పట్టాలు ఇచ్చిన తరువాత గవర్నమెంటు రైతుకు కంపెన్సేషన్ ఇవ్వవచ్చు ఆ స్థలం కావాలని ఒకరు అంటే ఆ స్థలం ఇవ్వడానికి వీలులేదని మరొకరు అనడం—ఈ విధంగా జరుగుతున్నది కనుక ఈ పద్ధతిని మార్చి ముందు లాండు ఎక్వయిర్ చేసి పట్టాలు ఇచ్చే పద్ధతి చూడాలి. ఎక్కడో రోడ్డుకు దూరంగా లాండు ఎక్వయిర్ చేస్తే కొంచెము ఇబ్బంది పడవలసి

12-40 p m వస్తున్నది. హరిజన వాడలకు ఎప్రోచ్ రోడ్డు వేయాలి ఈ విషయంలో పంచాయితీ మీద ఆధారపడితే వాటిదగ్గర డబ్బు ఉండదు కనుక సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు నుంచి హరిజన వాడలలో రోడ్లు వేయడానికి ప్రత్యేకమైన ఎలాట్‌మెంట్ ఇవ్వాలి ఆరోగ్య సౌకర్యాలు ఎక్కువగా కలిగించడానికి ప్రయిమరీ హెల్త్ సెంటర్లు ఎక్కువగా పెట్టాలి. గ్రామాలలో ప్రజలు ఎక్కడికో దూరంగా వెళ్ళి మందులు తెచ్చుకోవాలంటే కుదురదు ఈ సెంటర్లకు కావలసిన మందులు కావి ఇవ్వకుండా డి ఎమ్ ఓ కు ఇష్టం వచ్చిన మందులు కాని ఇస్తున్నారు అలా కాకుండా ఎక్కడ ఏ ప్రాంతంలో ఏ జబ్బులు వస్తాయో చూసి ఆ ప్రాంతానికి అవసరమైన మందులు మాత్రమే వాటికి సప్లయి చేయాలి. సరైన మందులు లేక ఒప్పుడు ఆ సెంటర్లు సరిగా పని చేయడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రులలో పెన్సిలిన్ లేకపోవడంవల్ల రోగులకు ఎంతో ఇబ్బందిగా ఉంటున్నట్లు సంగతి మనకు తెలిసిందే. ఇలాంటి ఇబ్బందులు రాకుండా చూసి ప్రజల అవసరాలు గమనించాలి విద్యా సౌకర్యాల విషయమై ఏదో స్కూల్సు పెట్టామన్నామంటే గాని ఇంతవరకు వాటికి భవనాలు కట్టించడానికి ఫేజ్ ప్రోగ్రాం ఏది లేదు. పాత భవనాలు పడిపోయాయి ప్రత్యేకమైన పద్ధతిని భవనాలు కట్టించకపోతే పిల్లలు చెట్ల క్రింద కూర్చొని చదువులు కొనసాగించవలసి ఉంటుంది మన విద్యా విధానం సరిగ్గా అమలు జరగాలంటే హాస్టల్సు పెట్టి విద్యార్థులకు చదువు మీద ఆసక్తి కలిగించాలి హాస్టల్సులో అన్ని సౌకర్యాలు కలిగించి పిల్లలను చదివించే పద్ధతి లేకపోతే విద్యార్థుల కాతం తగ్గిపోయే ప్రమాదం ఉంది హైస్కూల్సులో చదువుకొంటున్న ఆడ పిల్లలకు హాస్టల్సు కట్టించాలి పంచదార పట్టణాలలో తగినంత సప్లయి చేస్తున్నారు గాని పల్లెటూళ్ళలోని వారికి చాలా తక్కువ ఇస్తున్నారు. వారు కూడా ప్రజలే. వారి అవసరాలు కూడా ఉన్నాయి. గ్రామాలలో కూడా పంచదార వాడకం ఉంటుంది. కనుక వారికి పంచదార కోటా పెంచాలి. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను

شری سلطان صلاح الدین اویسی (یاقوت پورہ) — جناب اسپیکر صاحب ۔ ایوان میں اس بات کا اعلان کیا گیا ہے کہ ہریجنوں کے لئے ایک ہریجن کارپوریشن قائم کیا گیا ہے ۔ کیا اس سے اقلیتی عوام استفادہ کرسکیں گے ۔ مسلم لوگ بھی اقلیتوں میں شامل ہیں یا نہیں ۔ ہمیشہ یہ بات کہی جاتی ہے کہ مسلمانوں کے ساتھ نا انصافیاں نہیں ہونگی اور ان کی دیکھ بھال کی جائیگی ۔

مہاراشٹرا گورنمنٹ نے اقلیتوں کی دیکھ بھال اور ان کے ساتھ انصاف کے لئے ایک اقلیتی سل قائم کیا اور اس سل کا چیف سیکرٹر ہی صدر ہوتا ہے ۔ میں چیف سیکرٹر صاحب سے گذارش کرونگا کہ ان ہی خطوط پر آندھرا پردیش میں بھی ایک اقلیتی سل قائم کیا جائے ۔ جس کے ذریعہ مسلمانوں کے ساتھ ہو نا انصافیاں اور جو جی زیادتیاں ہورہی ہیں ان کا انسداد ہوسکے ۔ مثال کے طور پر میں آپکو ایک واقعہ بیان کرتا ہوں کہ میونسپل آفس ورنگل کے ایک اسپیشل آفیسر جمار صاحب کو معمولی بات پر جبراً سرکاری خدمت سے برخاست کردیا گیا اور انہیں انکی تین چار سال سروس باقی تھی ۔ چونکہ انہوں نے نلدیہ کے گیسٹ ہاوز کو جسمیں کانگریس پارٹی کے لوگ مہمان تھے اسکر خالی کرنے کیلئے کہا ۔ چونکہ دوسری طرف حزب یارٹی کے اراکین اعتراض کر رہے تھے ۔ اس بات کا تذکرہ ورنگل ضلع کے کانگریس پارٹی کے صدر سری ہائیگروا جاری سے کیا جانے پر انہوں نے اس بات کو ناخوشگوار سمجھ کر منسٹر صاحب سے ٹیلی فون سے بات چیت کر کے انکو جبراً ملازمت سے ہٹا دیا ۔ میں پوچھنا چاہتا ہوں کہ انہوں نے ایسا کونسا جرم کیا تھا جسکی سزا ملازمت سے علحدگی ہوسکتی ہے ۔ ایسے بہت واقعات مسلمانوں کے ساتھ ہوئے ہیں ۔ میں چیف منسٹر صاحب سے گذارش کرتا ہوں کہ مسلمانوں کو جبراً ملازمت سے ہٹا دیا گیا اس تحقیقات کے لئے ایک کمیشن مقرر کیا جاکر ان جبراً سبکدوش ملازمتوں کا جائزہ لیا جائے ۔

"جاگ ہو جائیگے ہم تم کو خبر ہونے تک"

جیسی بات نہ ہو اور جہاں تک ہوسکے جلد از جلد آندھرا پردیش میں بھی اقلیتی سل قائم کریں ۔

حکومت اکثر یہ بیانات دیتی ہے کہ اردو کے ساتھ انصاف کیا جارہا ہے اور اردو کو دوسری سرکاری زبان بنائی جائیگی اور بہت سے مراعات دیئے جائیگے ۔ میں چاہونگا کہ سرکاری زبان قانون کے دفعہ (۷) کے تحت جو مراعات اردو کو دیئے گئے ہیں اسکی وضاحت گرٹ کے ذریعہ کریں ۔ تلگو جاننے والوں کیلئے ایک مسئٹر کے ذریعہ ایک بیان دیا گیا تھا کہ تلگو گریجویٹس کو سرکاری ملازمت دیجائیگی ۔ اس طرح سے اردو گریجویٹس کے ساتھ نا انصافی ہو رہی ہے ۔ اسلئے اردو کے تعلق سے حکومت واضح طور پر بیان کر دینا چاہئے تاکہ عوام میں جو بے چینی اردو کے تعلق سے ہے وہ دور ہوسکے ۔

دوسری بات یہ ہے کہ بہار، اتر پردیس اور ٹامل ناڈو میں حکومت کی جانب سے لاکھوں روپئے کی امداد وقف بورڈ کو ملتی ہے لیکن حکومت آندھرا پردیس کی جانب سے وقف بورڈ کو کچھ مدد نہیں ملتی ہے - حکومت اس طرف بھی توجہ دے -

عثمانیہ یونیورسٹی ایک وقف اردو کا گہوارہ تھا لیکن اب اردو کو آہستہ آہستہ برخواست کیا جارہا ہے - حکومت کی جانب سے پانچ برس کیلئے (۹) نو لاکھ روپیہ مختص کئے گئے ہیں - لیکن سری جگن موہن ریڈی وائس چانسلر عثمانیہ یونیورسٹی نے آندھرا کے لئے سات لاکھ اور تلنگانہ کیلئے دو لاکھ روپیہ کا اعلان کیا ہے - ابھی تک انھوں نے تلنگانہ کا حصہ کیلئے کوئی واضح طور پر بیان نہیں دیا - جس کی وجہ سے مالیہ کے بارے میں مالی مد کے لئے حیرانی و پریشانی پھیل ہوئی ہے -

اب آپ سوشیل کارپوریشن کی طرف نظر ڈالیں تو معلوم ہوگا کہ کارپوریشن نہیں بلکہ کارپردشانی ہے - بلدیہ کے بارے میں یہ مثل مشہور ہے کہ

"کچھ دے دیا تو کر دیا نہیں تو پھر حل دیا"

اب جب کہ ملک میں پارلیمانی انتخابات ہوچکے ہیں تو پھر بلدیہ کے انتخابات منعقد کرانے میں کیوں دیر ہورہی ہے - ایوان میں میونسپل ایڈمنسٹریشن کے منسٹر صاحب بیٹھے ہوئے ہیں وہ کچھ اس طرف توجہ کریں تو مناسب ہوگا - پرانا شہر میں بلدیہ کا ناقص انتظام ہے - اس شہر کے گلیوں میں لائٹ اور برقی کا برا حال ہے - کوڑا کرکٹ کا یہ حال ہے کہ دس چار دن کا کچرا جمع ہوکر ایک پہاڑ کے مانند ہوجاتا ہے - اس کو باوجود بلدیہ کی جانب صفائی کا کوئی انتظام نہیں ہے - اس پرانے شہر کی جانب توجہ دیکر اچھا کام کرانے کی کوشش کرتے ہوئے جلد از جلد بلدیہ الکشن منعقد کرانے کا اعلان کیجئے -

سنجے گاندھی کے پانچ نکاتی پروگرام کے سلسلے میں شہر میں بلدیہ کی جانب سے جھاڑ اگاؤ مہم کیلئے ابھی تک پندرہ لاکھ روپیے خرچ کئے گئے - جہاں جہاں بھی جھاڑ کے پودے لگائے ہیں وہاں پر بعض مکانات والوں نے ان پودوں کو اکھاڑ پھینک دیا ہے جبکہ وہ پودے جھاڑ بن کر ان کی جڑیں مکانات کو گرا سکتے ہیں - اس طرح سے کئی پودے تباہ و برباد ہوتے ہیں - جسا کہ جتا نے پانچ نکاتی پروگرام کے بانی اور اسکی ماں کو اکھاڑ پھینک دیا ہے اسی طرح جھاڑوں کو بھی اکھاڑا جا رہا ہے - اس پندرہ لاکھ روپیے کے خسارت کی جانچ پڑتال کرنی چاہئے - اسکی ذمہ داری گورنمنٹ پر عائد ہوتی ہے - ابھی تک بلدیہ کی جانب سے پرانے شہر کیلئے ایک پیسہ بھی خرچ نہیں کیا گیا - منسٹر صاحب ایسے وقت پر پرانے شہر کی طرف توجہ دیں تو مناسب ہوگا -

بلدیہ الیکس ووٹرس لسٹ پر نظر ڈالیں تو تعجب ہوگا کہ اسطرح کی مہرست ہندوستان میں کسی بھی شہر میں نہیں ملیگی - مصری گنج ، کالا پتھر کے ایک محلہ میں ایک ہی نمبر پر ۳۷۴/۱ ایک دو دس سے لیکر چار سو تک مکان نمبرات چلے گئے ہیں جسکی وجہ سے لوگوں کو کافی دقت ہوتی ہے - میں بلدیہ سے اپیل کرتا ہوں کہ " ٹے ٹے " کا سلسلہ نکال کر نئے نمبرات دیئے جائیں ہر ایک آدمی کو سہولت ہوگی - اسطرح سے ہمارے شہر کو اور مسلمانوں کو تباہ و برباد کیا جارہا ہے - حکومت ان کی طرف توجہ دے - حکومت نے مسلمانوں کو تباہ و برباد کرنے کیلئے ایک نیا منصوبہ بنایا ہے - جہاں مسلمانوں کی زیادہ تعداد ہے وہاں ایک ریزروسٹ کا اعلان کیا گیا ہے - میں حکومت سے پوچھنا چاہتا ہوں کہ کیا یہی جمہوریت ہے - منسٹر صاحب ان تمام باتوں پر توجہ دیکر جلد از جلد جس مسلم آبادی کو ریزروسٹ قرار دیا گیا ہے اس پر از سر نو غور کریں تاکہ جمہوری طریقہ پر بلدیہ الکس کے سلسلہ میں اعلان کرکے عوام میں اطمینان پیدا کریں - میں شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے وقت دیا -

(శ్రీ బి బసప్ప (ఉరవకొండ) — అధ్యక్ష, గౌరవనీయులైన ఆర్థికశాఖ 12-50 p.m.
మాత్యులు ప్రతిపాదించిన తాత్కాలిక బడ్జెటును హృదయపూర్వకంగా ఆమోదిస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను నేడు ఇంత పెద్ద యెత్తున మన రాష్ట్రంలో ఈ ఆకలివృద్ధి కార్యక్రమాలు జరుగుతుందేదానిని మూచినప్పుడు వాటిని అన్నిటిని సక్రమంగా అమలు పరిస్తే ఏంతో సంతోషదాయకంగా ఉంటుంది. ఇన్ని కోట్ల రూపాయలు మనము ఖర్చు పెట్టేదానిలో ముఖ్యంగా అవి సక్రమంగా ఖర్చుపెట్టకుండా ఈ ఉద్యోగస్థులు కొన్ని అవకతవకలు చేస్తూ ఉండడంవల్ల అది సామాన్య ప్రజా వీకానికి సక్రమంగా వినియోగపడలేదు దీనిపైన ప్రభుత్వము కొంచెము జాగ్రత్తగా ఆలోచన చేసి ఈ డబ్బును జాగ్రత్తగా ఖర్చుపెట్టడానికి ప్రయత్నం చేయాలని నేను మనవి చేస్తున్నాను ఇకపోతే ముఖ్యంగా రాయలసీమలో కరువు కాటకాలు చాలా విస్తృతంగా ఉన్నాయని మనకు తెలుసు ఈ ముప్పయి సంవత్సరాల కాలంలో 10, 12 సార్లు అయినా విపరీతమైన కరువుకాటకాలకు ఈ ప్రాంతం గురిఅయింది. ముఖ్యంగా ఆనంతపురం జిల్లా ఈ కరువుకాటకాలకు గురి అయింది దీనియొక్క నివారణకు ఈ బడ్జెటులో కరువు నివారణ కార్యక్రమాల క్రింద ఒక ప్రత్యేకమైన పద్దు ఆర్థికశాఖ మాత్యులు పెట్టి ఉంటే చాలా సమంజసంగా ఉండేది. దీని ప్రత్యేకంగా ఏదైనా ప్రయత్నం ఈ విషయంలో చేయాలని నేను మనవి చేస్తున్నాను. ఇకపోతే రాయలసీమలో హెచ్ ఎల్ సి జి.బి.సి. ప్రాంతంలో నీటిపారుదల ఇచ్చిఉండే ఆయకట్టును రైతులు సక్రమంగా ఉపయోగించడం లేదు దీనిని ఉపయోగించడానికి శక్తి లేకను, ఆర్థిక ఇబ్బందులు ఉండడంవల్ల సక్రమంగా ఉపయోగించడం లేదు ఈ నీరు ఊరికే కాలువలలోకి పోతూ ఉంది. కాబట్టి రైతుకు సక్రమంగా ఉపయోగించే విధంగా ఎక్కువ ఆర్థిక సదుపాయములు కలుగజేయాలని నేను మనవి చేస్తున్నాను ఇకపోతే ఆ ప్రాంతంలో ఆయకట్టు రోడ్లుగాని లేవు. సీవేజ్ వచ్చి ఉండి గ్రామాల్లో

మంచి సారవంతమైన భూములు సైతం పంటలు పండకుండా ఉండడంవల్ల రైతులు చాలా నష్టపడి పోతున్నారు ఆ సీపేజీ లేకుండా చేయాలి. లేకపోతే ఆ సీపేజీ వచ్చే ప్రాంతంలో ఆదపపు నీరు ఏమైనా ఇస్తే అక్కడ పంటలు పండించుకునేందుకు వీలుంటుంది. ఇది ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చినా ప్రభుత్వమువారు వినిపించుకోలేదు కాబట్టి సీపేజీ ఉండే గ్రామాల్లో ఎక్కువ నీటి సదుపాయము కల్గించేదానికి ప్రయత్నము చేయాలని నేను మనవి చేస్తున్నాను. ఆయకట్టు రోడ్లు రాకపోకలకు, రైతులు రకరకాల పంటలు పండించడానికి ఎరువులు తెచ్చుకునేందుకు వేయించాలని కోరుతున్నాను. ఇక మా ప్రాంతంలో రోడ్లు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయి పంచాయతీ సమితి రోడ్లుగాని, జిల్లాపరిషత్తు రోడ్లుగాని మరీ లోపభూయిష్టంగా ఉన్నాయి ప్రభుత్వం ఏమైనా చేపట్టి వీటిని సక్రమంగా మార్చితే చాలా సంతోషంగా ఉంటుంది వ్యవసాయం తరువాత చేనేత పరిశ్రమ చాలా ముఖ్యమైనది. ఇప్పుడు నూలు ధరలు విపరీతంగా పెరిగాయి చేనేతకు కావలసిన రసాయనిక రంగులు ఇతర సదుపాయాలు సక్రమంగా కల్పించడం లేదు. వీదో పెద్దయెత్తున ప్రణాళికలు మాత్రం ప్రభుత్వం వల్లిస్తూ ఉంది ఈ పరిశ్రమకు ఏమైనా శాశ్వత రక్షణ జరగాలంటే చీరలు, ధోవతులను మిల్లు బట్టల పోటినుండి రక్షిస్తే తప్ప వేరే గత్యంతరం లేదు. ఆ విధంగా ప్రభుత్వం రక్షణలు ఇవ్వాలని నేను మనవి చేస్తున్నాను ఇకపోతే మా ప్రాంతంలో హెచ్.యల్ సి క్రింద చాలా గ్రామాలు ఉన్నాయి అక్కడ కరువునివారణ కార్యక్రమాలు కల్పించడానికి లిప్టు ఇరిగేషన్ ద్వారా రైతులకు నీరు ఇచ్చే ఏర్పాటుచేస్తే అక్కడి వారు ఇంకా ఎక్కువ పంట పండించడానికి వీలుంటుంది. కాబట్టి ఆ లిప్టు ఇరిగేషన్ స్కీమ్స్ గురించి మంత్రివర్గానికి చాలాసార్లు చెప్పాను దానిని ఆలోచిస్తాము అన్నారుగాని ఏ పని చేయలేదు, ఒక లిప్టు ఇరిగేషన్ స్కీమ్ము మంజూరు అయినా దానిని ఇంతవరకు ప్రారంభించలేదు ఇది కూడా విచారించవలసిన విషయం పోయిన సంవత్సరము ఉరవకొండలో ఒక మినీ స్పిన్నింగు మిల్లుకు గౌరవనీయులైన శ్రీ కేశవులుగారు ఫౌన్‌డేషన్ స్టోను వేశారు వేసి సంవత్సరము అయినా కాని పని ప్రారంభించడంగాని, కట్టడాలు కట్టడం కాని జరగడం లేదు. ఇది చాలా హాస్యాస్పదంగా ఉంది. వెంటనే దీనిని ప్రారంభించాలని కట్టడాలు కట్టడానికి ప్రయత్నాలు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను కాబట్టి ప్రభుత్వం దీనిని ఏర్పాటు చేస్తారని మనవిచేస్తున్నాము.

మా ప్రాంతంలో యిదివరలో చాల ఆదవులు ఉండినవి ఆ ఆదవులు అన్నీ కొట్టేశారు. ఆ ఆదవులు పంటలు పండించేదానికి లాయకీగా యున్నది. పేద రైతులు దానిలో ప్రవేశించి మంచి పంటలు పండించుతూ ఉంటే వారిని తరిమివేసి ఫారెస్టు పెంచుతాము అంటున్నారు. ఫారెస్టు పెంచలేదు. చుట్టూ గోడలు కట్టారు ఆ భూమిని నలుగురు ఐదుగురు కుటుంబాలకు పట్టా యిస్తే విలువైన పండించుకొనే అవకాశం ఉంటుంది. నాలుగైదు మాసాలుగా కరువు నివారణ పనులు జరగడం లేదు. చాల మంది వలస పోయారు. సామాన్య ప్రజానీకాన్ని నాలుగైదు మాసాలు ఆదుకొనేదానికి పనులు కల్పించకపోతే చాల బాధాకరంగా యున్నది. నేను మొన్న ఎలక్షన్స్‌లో గ్రామాలకు వెళ్ళి చూస్తే గ్రామాల నుంచి ప్రజలు చాల మంది వెళ్ళిపోయినారు. ఉన్నవారు కూడ తిండికి నోచుకోకుండా

ఉన్న పరిస్థితి యున్నది. కనుక పూనికతో పనులు కల్పించేదానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తూ ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు సమర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎన్ వెంకటయ్య (కొడంగల్) —అధ్యక్ష, ఈ మధ్య ఎన్నికలలో గ్రామాలలోకి వెళ్ళవలసిన పరిస్థితులు వచ్చినాయి. గ్రామాలలో పోయినప్పుడు చాల విషయాలు మా దృష్టికి రావడం జరిగింది అందులో న్యాయంగా ప్రభుత్వం చేయవలసిన విషయాలు ఉన్నాయి వాటిని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను వాణిజ్య పన్ను వేస్తున్నారు జొన్న వేస్తే 12 వరసలు జొన్న ఉంటే ఒక వరస కుసుమ ఉంటుంది ఆది లెక్క చేయక 10 ఎకరాలు ఉంటే 10 ఎకరాలు మొత్తానికి పన్ను వేస్తున్నారు చట్టంలో మొత్తానికి వేయాలని యున్నది కాబట్టి మొత్తానికి వేస్తున్నారు. వాస్తవంగా చూస్తే ఒక ఎకరం లోపలే ఉంటుంది కుసుమ ఈ లోపాన్ని సరిదిద్దవలసిన ఆవసరం ఉన్నదని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో భారి పరిశ్రమలు లేవు గ్రౌండ్ వాటర్ సర్వే చేసినారు. ఉదయం ప్రశ్నల సందర్భంలో మంత్రిగారు మాట్లాడే దానిలో గ్రౌండు వాటర్‌ను సంబంధించి మహబూబ్‌నగర్ పేరు రాలేదు మహబూబ్‌నగర్‌లో గ్రౌండ్ వాటర్ సర్వే జరిగిందా లేదా ? బావులలో నీళ్లు అయిపోయి రైతులు తమ స్వంత ఖర్చులతో త్రవ్వుకొన్నారు ఎల్ ఎమ్ బి. అప్పు యివ్వడానికి అవకాశం ఉన్నదా అంటే రిజర్వు బ్యాంక్ పెట్టిన రిస్ట్రిక్షన్ మూలకంగా మా దగ్గరే కాకుండా, తెలంగాణ ప్రాంతంలో ఎక్కడా 50 పర్సంటు బ్యాంకులు అప్పులు యిచ్చే పద్ధతిలో లేవు ప్రభుత్వం ఆల్టర్నేటివ్ ఎరేంజ్‌మెంటు చేసినట్లుగా కనబడదు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకువారు లోన్స్ యిస్తున్నారు. అయితే ఒక్క పంటమీద యిచ్చే అప్పులు తప్ప యితరత్రా మీడియమ్ టరమ్ లోన్స్ గాని, లాంగ్ టరమ్ లోన్స్ గాని యివ్వడం లేదు. మీడియమ్ టరమ్ లోన్స్ యిస్తే గాని వేసిన పంట తెచ్చుకొనే పరిస్థితి లేదు. ఎల్ ఎమ్ బిస్ విషయంలో రిలాక్స్ యివ్వడం గాని వేరే ఆల్టర్నేటివ్ ఎరేంజ్‌మెంటు చేసి లోన్స్ యిస్తే బాగా ఉంటుందని సజెషన్ చేస్తున్నాను. మంత్రిగారు పవర్ జనరేషన్ అభివృద్ధి చేశారు, వారిని అభినందిస్తున్నాను. ఇంటరప్షన్స్ చాల ఉంటున్నాయి. ఒక వైపున బావులలో నీళ్లు ఉండవు నీళ్లు వచ్చే పరిస్థితిలో కరెంటు ఉండదు కరెంటు లేకుండా పోయినందున నీరు తీసుకొనే పరిస్థితి లేదు కరెంటు జనరేషన్ ఎక్కువ ఉంటే యింటరప్షన్స్ రావడానికి అవకాశం లేదు. కాబట్టి యిటువంటి లోపాలు సరిదిద్ది 24 గంటలు కరెంటు ఉండడానికి అవకాశం కల్పిస్తారని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. వీద ప్రజానీకానికి సౌకర్యాలు కలిగించడానికి ఈ అడ్మినిస్ట్రేషన్‌లో ప్రభుత్వం ఎన్ని ఆదేశాలు యిచ్చినప్పటికి క్రిందివారు యింప్లిమెంటు చేయడం లేదు.

1966 లో రాష్ట్రీ ప్రభుత్వం దగ్గర ఉన్న భూములు పంచినామని చెప్పారు. ఇప్పటికి చాల ప్రాంతాలలో పంపకం జరగలేదు, రెవెన్యూ డిపార్టుమెంట్ వారు యిచ్చిన లెక్కలు చాలా తప్పు అని బుజువు అయింది. నా నియోజక వర్గంలో రెవెన్యూ డిపార్టుమెంటు వారు 900 ఎకరాలు యిచ్చారని లెక్కలు యిస్తే తీసి

చూస్తే యిప్పుడు 1600 ఎకరాలు లేవు, తప్పుడు లెక్కలు ద్వారా వచ్చిన భూమిని తీసుకొని అయిపోయిందని చెపుతున్నారు చాల ప్రాంతాలలో భూములు యివ్వడం లేదు. ఖచ్చితమైన లెక్కలు తీయించి ఆ భూమి పంపకం చేయించమని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాము.

వోటర్స్ లిస్టు ప్రిపేర్ చేయించినారు. ప్రభుత్వ యంత్రాంగం ద్వారా, ప్రతి యింటికి తిరిగి ఆ యింటిలో ఎంత మంది ఓటర్స్ ఉన్నారో చూచి ఒక కాపి ఆ యింటి వారికి యివ్వడం జరిగింది. వాస్తవంగా చూస్తే నూటికి 80 మంది పేర్లు రాలేదు వచ్చిన పేర్లు ఎట్లా ఉన్నాయి అంటే-రాజకుమార్, దిలీప్‌కుమార్, అని యిటువంటి పేర్లు వారు ఉన్నారు వారు మా కాన్‌స్టిట్యూయన్సిలో లేరు 12 వ బ్లాకులో సాహెబ్‌లు ఆ యింటిలో ఉంటే 16వ వార్డులో ఉండే రెడ్డిని తీసుకువచ్చి వేశారు. అలాంటి తప్పులు తడకలు ఉన్న వోటర్ లిస్టు ఆయితే ఎన్ని యిబ్బందులకు గురి కావలసి వచ్చినదో దేవుడికి తెలుసు ఓటర్స్ లిస్టు తయారు చేయమంటే ఆ యింటిలో ఉండే వోటర్స్ లిస్టు వ్రాసి ఆ కాపి యింటి వారికి యిచ్చినప్పుడు దాని ప్రకారం వోటర్స్ లిస్టు రావలసిన అవసరం యున్నదా లేదా? వోటర్స్ లిస్టు ద్వారానే ప్రభుత్వమును ఏర్పాటు చేస్తున్నది అటువంటి వోటర్స్ లిస్టు తప్పుగా ఉంటే ప్రభుత్వం ఎట్లా సరైనది రావడానికి అవకాశం యున్నదని అడుగుతున్నాను. ఇందుకు బేసిక్‌గా తప్పు చేసిన వాడిమీద చర్య తీసుకోవాలి చర్య తీసుకోకపోతే ప్రభుత్వంలో మార్పుకు చాలా అస్కారం ఉంటుంది ఇది బుద్ధి పూర్వకంగా చేసినదని అనుకుంటున్నాను సరైన నిర్ణయం చేయండి ఇందుకు బాధ్యత ఎక్కడ యున్నదో ఆ బాధ్యత నిర్దేశించి, యిటువంటి తప్పులు మరీ మరీ జరగడానికి అవకాశం ఉన్నది కాబట్టి అటువంటి తప్పులు జరగకుండా చేస్తారని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ నాడు తెలిసి చేశారో తెలియక చేశారో గాని ఒక గ్రామంలో చెరువు తవ్వబడి చేశారు అది కుదుమళ్ల చెరువు. నీళ్ళు ఉన్నాయి అది డెడ్ వాటర్, ఉపయోగానికి రానటువంటి నీరు ఆ నీరు తీస్తే తప్ప పంట రైతు చేతికి రాదు ఎందుకు తవ్వబడి చేసినదో? చేసినప్పుడు ప్రభుత్వం మీద కొంత బాధ్యత యున్నది ఇరిగేషన్ డిపార్టుమెంటుకు ఆదేశం యిచ్చి ఆ వాటర్ తీసి రైతులకు యిచ్చినట్లయితే పాగు చేయడానికి అవకాశం యున్నది. ప్రభుత్వం సరైన చర్య తీసుకొని నీరు యిప్పిస్తే పంట పండించటానికి అవకాశం యున్నది. ఈనాటి వరకు గ్రామాలలో మంచినీళ్ళకు కూడా కట కటగా ఉంది మా నియోజక వర్గం కొడంగల్‌లో నాగారం అనే గ్రామం ఉంది ఆ గ్రామం వాళ్ళు సుమారు 3 మైళ్ళ నుంచి నీళ్ళు తెచ్చుకోవాలి నేను రిప్రజెంటు చేశాను సుమారు 4 సంవత్సరాలు అయింది ఆ భూమిలో క్రింద అంతా బండ ఉంటుంది బావులు కొట్టడానికి కూడా వీలు లేదు ఇదివరకు మూడు సంవత్సరాల క్రితం బోర్ ఫెయిల్ అయిందని తెలుసు కాని ఇంతవరకు రెండవ బోర్ వేయడానికి ప్రయత్నము చేయలేదు. మంచినీళ్ళకని కావలసినంత డబ్బు ఇస్తున్నప్పటికినీ గ్రామాలలో పని జరగకపోవడానికి బాధ్యులు ఎవరు. వారిమీద కఠినమైన చర్యలు తీసుకుంటే తప్ప గ్రామాలలో ఉండే ప్రజానీకానికి కావల్సినటువంటి సౌకర్యాలు ప్రభుత్వం ఎంతగా చేయాలని అనుకున్నా చేయలేదనే విషయం ప్రభుత్వ దృష్టికి

తీసుకువస్తున్నాను ఇట్లాగే చాల విషయాలు ఉన్నాయి వీటంతటికి కారణం అడ్మినిస్ట్రేషనులో ఉన్న లోపాలే అన్న విషయం వేరే చెప్పవలసిన అవసరం లేదు అధికారాలు ఇస్తున్నాము, డబ్బు ఇస్తున్నాము అయినప్పటికీ బాధ్యతలు సరిగా నిర్వర్తించడం లేదు. బాధ్యత నిర్వర్తించని అధికారుల మీద చర్య తీసుకోనంత వరకు ఈ కార్యక్రమాలు పూర్తి అయి ప్రజానీకానికి సౌకర్యాలు చేకూరే పరిస్థితి ఉండదు అని నేను మరొకసారి మనవిచేస్తున్నాను ఈ బడ్జెటును నేను ఆమోదిస్తూ ప్రజలకు కావలసిన సౌకర్యాలు కలగజేస్తారని భావిస్తూ ఈ అవకాశం ఇచ్చిన ఉపాధ్యక్షులుగారికి నా ధన్యవాదాలు తెలియజేస్తూ శలవు తీసుకుంటున్నాను

(శ్రీ విజయశిఖామణి (తిరుపతి) —అధ్యక్ష, మూల్యాలైన ఆర్థిక శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన ఓట్ అన్ అకౌంటును బలపరుస్తూ ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచాను. మన ఆర్థిక వ్యవస్థను ఒకసారి పరిశీలన చేసినట్లయితే మన ఎకానమీ అంతా రూరల్ బేస్డ్‌గా ఉండి మన ఎక్స్‌పెండిచర్ మాత్రం అర్బన్ బేస్డ్‌గా ఉందని తెలియగలదు ఏ ప్రాంతం నుండి మనం డబ్బు ప్రోగు చేస్తున్నామో, ఆ ప్రాంతాలకు కాకుండా దానిని మనం అర్బన్ ప్రాంతాలకు అర్గనైజేషన్‌కు హెచ్చుగా వెచ్చిస్తున్నాము తలసరి ఆదాయం 50 రూపాయలు అయినప్పుడు ఇంకా వ్యక్తిగతంగా నా ఆదాయం 100 రూపాయలు అయినప్పుడు నా ఖర్చు 150 రూపాయలు లాగా ఉంది ఈనాడు మన ఆర్థిక పరిస్థితి ఇట్లా ఉంది దీనిని ఏ విధంగా మీరు క్రోడీకరించి ఏ విధంగా ఇది ప్రజాస్వామ్యానికి అందుబాట్లో ఉండేటట్లు చేస్తారో మన ఆర్థిక వ్యవస్థను బాగు పరచందే దేశ ప్రగతిని గాని, దేశ ఆర్థిక పురోభివృద్ధిని గాని సామాన్య ప్రజల ఆర్థికాభివృద్ధిని సాధించలేమేమోనని నేను అనుకుంటున్నాను. తరువాత అఫిషియల్ కరప్షన్ అన్నది. ప్రతి ఒక్క డిపార్టుమెంటులోనూ ముఖ్యంగా సేల్స్ టాక్స్, కనర్షియల్ టాక్సు ఇన్‌కమ్ టాక్సు డిపార్టుమెంటులలో ఎక్కువగా ఉన్నది ఇది మన ఆర్థిక శాఖామాత్యులకి బాగా తెలుసును వారిమీద ఎన్‌క్వయిరీ జరిపిస్తే బయటపడుతుంది ముఖ్యంగా ఎమర్జన్సీ పిరియడ్‌లో ఆయా డిపార్టుమెంటులవాళ్లు మేడ మీద మేడలు కట్టుకున్నారు టాక్సులు వేయడమే మన లక్ష్యము కాదు వేస్తున్న టాక్సెస్‌ను సద్వినియోగం చేసుకోవడం కూడా మన లక్ష్యము. ఒక్క అర్బన్ ఏరియానే కాకుండా రూరల్ ఏరియాను కూడా డెవలప్ చేయడానికి మనం చక్కని ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలి ప్రణాళికను ఏర్పాటు చేసుకోకుండా మనం ఏదో చేస్తున్నాము ప్రగతిని సాధిస్తున్నాము, అని కబుర్లు చెప్పుకుంటూ ఉపన్యాసాలు ఇస్తే చాలదు. ఈ ఎలక్షన్స్‌లో మనం చూశాము. ఇప్పుడు ప్రజలనుంచి గాని, రైతుల నుండి గాని, కూలీలనుండి గాని వచ్చిన ప్రొపొజిషన్లను మనం ఒకసారి ఆలోచించినట్లయితే వారికి మనం చేస్తున్న పనులు ఆస్సీ, మనం డిస్ట్రిబ్యూట్ చేస్తున్న నిధులు ఆస్సీ కూడా వారికి అందడం లేదేమో నని నాకు అనుమానం కలుగుతోంది ఈ విషయంలో ప్రభుత్వం ఇప్పుడు ఏమి చర్య తీసుకుంటోంది మంత్రులు జిల్లాలు విజిట్ చేస్తే ఆ మంత్రులను రిసీవ్ చేసుకొని కలెక్టర్లు జిల్లాలలో ఉన్నారు అని చెప్పడానికి నాకు సిగ్గుగా ఉంది ఇదే ప్రజాస్వామ్యం అయితే ఈ ప్రజాస్వామ్యంలోనే మన విప్లవకరమైన మార్పు తీసుకురావాలని మనం అనుకుంటూ ఉంటే, ఈ ప్రజాస్వామాన్ని మొద్దు చేయాలని దీని పునాదులను నొరి

చేయాలని మనం పూనుకుంటూ ఉంటే కలెక్టర్ ప్రజా సమస్యలను గురించి ప్రజా ప్రతినిధులతో గాని మినిష్టర్లతోగాని చర్చించకపోతే ఎట్లా? అటువంటి అతను అధికారేనా అని నేను అడుగుతున్నాను ఈ నాడు ప్రజాస్వామ్యం మన దేశంలో ఉందా? ప్రజాస్వామ్యం మన దేశంలో వర్ధిల్లుతుందా? ప్రజాస్వామ్యానికి పునాదులు మనం గట్టి పరుస్తున్నామా అని ఆలోచిస్తే పునాదులు కూలి పోతున్నాయని నాకు భయము వేస్తుంది ఆఫిషియల్ కరప్షన్ పెరిగిపోతూ, ఆఫిషియల్స్ రాజ్యాన్ని డామినేట్ చేస్తే ఆఫిషియల్ రాజ్యంలో మన ప్రజాస్వామ్యం పతనం అయిపోతుందేమో నని నాకు భయము వేస్తోంది ఈ ఆఫిషియల్ డామినేషన్ ఉన్నంతవరకు ప్రజా స్వామ్యం వర్ధిల్లదు ప్రజాస్వామ్యంతో ఆఫిషియల్స్‌కి అధికారం ఇచ్చింది వాటిని దుర్వినియోగం చేసుకోడానికి గాని, లేక ఏకచ్ఛత్రాధిపత్యాన్ని వహిస్తూ సామంత రాజ్యం లాగా జిల్లాలను పాలించడానికి కాదు అని నేను మనవిచేస్తున్నాను ప్రజా ప్రతినిధులు వచ్చి వారి ఇబ్బందులు చెప్పుకుంటున్నపుడు మేము చూస్తాము ఆలోచిస్తాము అని నిర్లక్ష్యంగా జవాబు చెబుతున్న ఆఫిషియల్స్‌ను గురించి ఈ ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? ఆఫిషియల్ కరప్షన్ ఆరికట్టకపోతే, ఆఫిషియల్ సామ్రాజ్యాన్ని మీరు కూలద్రోయకపోతే బ్యూరోక్రసిని మీరు నాశనము చేయకపోతే ప్రజాస్వామ్యం వర్ధిల్లదని మనవి చేస్తున్నాను. ఈనాడు కాంగ్రెస్‌కి పునాదులు కూలిపోతున్నాయి అంటే దానికి కారణం ఏమిటి? కాంగ్రెసు ప్రజలలో బ్రతికింది. ప్రజాస్వామ్య పార్టీ అది ప్రజల కోసం, ప్రజల సిద్ధాంతం కోసం ప్రజల యొక్క శ్రేయస్సుకోసం శ్రేయోరాజ్యాన్ని స్థాపించడానికి గాంధీజీ కలలు కన్న రామ రాజ్యాన్ని స్థాపించడానికి బద్ధ కంకణుల కట్టుకున్న ఈ కాంగ్రెసు ప్రభుత్వానికి ఈనాడు ఈ గతి ఎందుకు పట్టింది దీనికి కారణం ఆఫిషియల్ కరప్షన్ కాదా? ఆఫిషియల్ సామ్రాజ్యంకాదా? బ్యూరోక్రసీని పెంచుతున్న మన సిద్ధాంతం కాదా? అని నేను అడుగుతున్నాను. బ్యూరోక్రసీ మైండెడ్‌గా ఉన్న మంత్రులు, ఆ బ్యూరోక్రసీలో ఉంటున్న మంత్రులు, బ్యూరో క్రసీ సిద్ధాంతాలకు పాలుపడుతున్న మంత్రులు కోటానుకోట్లు ఆర్జించిన కొందరు మంత్రులు ఈనాడు దీనిని పడగొట్టడానికి పూనుకుంటే మంచిది కాదు అని నేను మనవి చేస్తున్నాను. ఈనాడు మన ప్లానింగు కొలాప్స్ అయిపోయిందని మనవి చేస్తున్నాను ప్లానింగుని మనం గేరన్ చేయడం లేదని ఆఫిషియల్స్‌ని మనం గేరన్ చేయడం లేదని మనవి చేస్తున్నాను ఫాలో ఆఫ్ ఏక్షన్ లేదు పాలో ఆఫ్ ఏక్షన్ ఎప్పుడు తీసుకుంటారు? ప్రజాప్రతినిధులకు గౌరవం జరగనప్పుడు, ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రభుత్వానికి గౌరవం ఉన్నప్పుడు, ప్రజలచే నియమింపబడ్డ మంత్రులకు గౌరవం ఉన్నప్పుడు తప్ప, ఆ గౌరవాలు మంట కలిసినప్పుడు ఆ గౌరవాలు పతనం అయిపోతున్నప్పుడు ప్రజాస్వామ్యానికి పునాదులే మట్టిలోకలిసిపోతాయని నేను మనవి చేస్తున్నాను

ఈ ఓట్ ఆన్ ఎకౌంట్ చూస్తే జమా ఖర్చు గానే ఉంది తప్ప ఒక ప్రణాళిక గాని, ప్రణాళికాబద్ధమైన ప్రగతి దీనిలో లేదని మనవి చేస్తున్నాను ముఖ్యంగా ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుని పరిశీలనచేస్తే అది ఒక డిపార్టుమెంటేనా? ప్రజాస్వామ్యంలో

ఎడ్యుకేషన్‌కి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. పిల్లలను వాళ్ళ అభివృద్ధిని మోల్డు చేయవలసిన ఈ తరుణంలో ఎడ్యుకేషన్‌లో విద్య లేదు సిలబస్ లేదు అచెండెన్సు లేదు, క్యారెక్టర్ లేదు, మెజారిటీ లేదు, యూనిఫారమ్ సిస్టమ్ లేదు, ఈ అడ్మినిస్ట్రేషన్ సిస్టమ్‌లో ఎడ్యుకేషన్ సిస్టమ్‌ను మనం గేరప్ చేయకపోతే ఎడ్యుకేషన్ పతనం అవుతుంది త్రీ లాంగ్వేజెస్ ఫార్ములా ఏమి అయింది ? నేషనల్ ఇంటిగ్రేటిని మనం ఎలా కాపాడుకుంటాము ? దేశ ఐకమత్యాన్ని దేశ పురోభివృద్ధిని కాంక్షించే విద్యాభ్యాసం మనకు కావాలి ఈ నాడు రీజనల్ బేసిస్‌లో విద్యాభ్యాసం జరుగుతోంది, ఇంటికొక విద్యాభ్యాసం, కులానికొక విద్యాభ్యాసం, మతానికొక విద్యాభ్యాసం లేక సంస్కృతానికి ఒక విద్యాభ్యాసం, తెలుగుకు ఒక విద్యాభ్యాసం. ఈ విద్యాభ్యాసం దేశాన్ని చిన్నాభిన్నం చేస్తున్నది ఈ దేశం పురోగతిని సాధిస్తున్నదా ? దేశం ఐక్యతను సాధిస్తుందా ? ప్రజలు ఐక్యమత్యంతో ఎలా కట్టకట్టుకుంటారు ఒక లాంగ్వేజీలో కొట్టుకుంటూ ఉంటాము త్రీ లాంగ్వేజీ ఫార్ములా మరచిపోయాము. ఒక్క లాంగ్వేజీ ఫార్ములాని అమలుచేస్తున్నాము మన అవకాశాలను మనమే కూలద్రోసుకుంటున్నాము మన నాలెడ్జిని మనమే రెస్ట్రిక్టు చేసుకుంటున్నాము మన ప్రావీణ్యతను మనం పోగొట్టుకుని మన ఇంటిగ్రేటీని మనం నాశనం చేసుకొని డిస్ ఇంటిగ్రేటికి మనం వెళ్ళిపోతున్నాము. ఈ ఎడ్యుకేషన్ సిస్టమ్‌ను మోల్డ్ చేయడానికి మనం ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను మన ఆర్థిక ప్రగతి దేశ పురోభివృద్ధి వ్యవసాయంమీద ఆధారపడి వుంది. ఆటువంటి వ్యవసాయమునకు వీటికొరకు ఎలక్ట్రిసిటీ చాల ముఖ్యము, మన దేశం 7 లక్షల గ్రామాలమీద ఆధారపడి వుంది మన భారతదేశానికి జీవం మన 7 లక్షల గ్రామాలేనని గాంధీ గారు చెప్పారు అంతచేత అగ్రికల్చర్‌లో ప్రొడక్షన్ పెంచాలి అగ్రికల్చర్ అవుట్‌పుట్ పెరిగినప్పుడు దేశ పురోభివృద్ధి జరిగి దేశం స్వయం సమృద్ధిని సాధించడానికి వీలుంటుంది దీనికి మూలాధారమైన ఎలక్ట్రిసిటీ విషయంలో మనం ఈనాడు ఏమి చేస్తున్నాము. ఎలక్ట్రిసిటీకి, ఫామిలీ ప్లానింగుకి అవినాభావ సంబంధం ఉంది అని నేను భావిస్తున్నాను ఎందుకంటె కరెంటు ఎప్పుడు వస్తుందో ఎవరికీ తెలియదు పంట పొలాలకు వీరు పెట్టుకోడానికి ఎలక్ట్రిసిటి ఎప్పుడు వస్తుందో ప్రజలకు తెలియదు ఉదయమో, మధ్యాహ్నమో, సాయంకాలమో, మధ్య రాత్రిలో భార్యతో పడుకోవలసిన టైములోనో ఎలక్ట్రిసిటి పొలాలకు వస్తుంది అప్పుడు లేచివెళ్ళి పొలానికి నీళ్ళు పెట్టుకోవాలి. అందుచేత దీనిని గేరప్ చేయకపోతే గ్రామఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బ తింటుంది అని మనవి చేస్తున్నాను హరిజనులకు ఇళ్ళ స్థలాల పేరుతో మనం డబ్బు ఇస్తున్నాము. అది సరిగా పంపిణీ కావడం లేదు హెచరీసీకి కావలసినంత డబ్బుఇస్తున్నాము. ఆ హెచరీసు పాత్రను ఒకసారి చూడాలి వాటిలో కరప్షన్ చాల ఎక్కువ అయినది వాటి మీద ఒక ఎంక్వయిరీ జరిపించండి. ఇట్లా కోట్ల కోట్ల రూపాయలు బర్రెల కొరకు, గొర్రెల కొరకు, పందులకొరకు ఇస్తున్నాము అవి అన్నీకూడా ఇళ్ళకు పంపిణీ అవుతున్నాయి. ఈనాడు ఫారెస్టు లాండ్స్‌ని ఏమాత్రం డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాము మా రంగారెడ్డిగారు కొంతమంది జర్నలిస్టులకి ఇళ్ళ స్థలాలు ఉన్నాయి అన్నారు కొంతమందికి కాదు. కొన్ని లక్షల మందికి కావాలని కోరాను అర్బన్ ఏరియాస్‌లో 1-20 p. m. చూస్తే చేతకతు ఉన్నాయి. ప్రభుత్వానికి కావలసిన వారికి యిచ్చారు. తదనంతరం

ఓవర్ బ్రిడ్జి వుంది నేను సభ్యునిగా ఎన్నికయి 5 సం. లు అయింది కేంద్ర ప్రభుత్వానికీ, రాష్ట్ర ప్రభుత్వానికి నేను స్వయంగా ఉత్తరాలు వ్రాశాను. మంత్రులు, శాసన సభ్యులు తిరుపతి వస్తున్నారు వెడుతున్నారు. కాని ఓవర్ బ్రిడ్జి యింత వరకు పూర్తి కాలేదు. దాన్ని గురించి ప్రభుత్వమునకు ఆలోచన లేదు మనము ప్రగతి సాధిస్తున్నామా, ప్రామిసెస్‌ని నెరవేరుస్తున్నామా అనేది ఒకసారి ఆలోచన చేయాలి. మనము చేసిన వాగ్దానాలను నెరవేర్చకపోతే ప్రజలకు మనపైన, ప్రజాస్వామ్యముపైన విశ్వాసము వుంటుందా అనేది ఆలోచన చేయాలి జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి ఆ కార్యక్రమాంకు సంబంధించి స్థానికముగా వున్న శాసనసభ్యుల అభిప్రాయాలను తీసుకొంటున్నారా ? వారిని ఇన్‌వైట్ చేస్తున్నారా అని అడుగుతున్నాను. మేము 2 లక్షల ప్రజానీకానికి ప్రాతినిధ్యము వహిస్తున్నాము కదా మా అనుభవాన్ని, ఆలోచనలను కూడ తీసుకొనవలసి వుంటుంది ఈ విషయాన్ని మేము ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే దానిని ఏ మాత్రము చేయడానికి పూనుకొంటున్నారని అడుగుతున్నాను తిరుపతిలో ఒక్క పని జరగలేదు. మనము చేసిన వాగ్దానాలకు కట్టుబడి వుండాలి జమా ఖర్చులు ఇక్కడ పెట్టినంత మాత్రాన మన ప్లానింగ్ గేర్ అప్ కాదు ప్రజల అవసరాలు ఏమిటి ? వారిని మనము ఎట్లా మలచు కోవాలి అనేది ఆలోచించాలి కంట్రోల్ వస్తువులను మనము ప్రజలకు అందచేస్తున్నామా ? అవన్నీ జనతా బజారుకు పోతున్నాయో, బ్లాకెడెంటుగారి దగ్గరకే పోతున్నాయో, ఎక్కడకు పోతున్నాయో ఎవ్వరికి తెలియదు వాటి సీళలు, జాడలు తెలుసుకొనడానికైనా ప్రభుత్వము ప్రయత్నము చేస్తున్నదా ? అర్బన్ ఏరియాసులో టాక్సేషన్ విధానము గురించి ఆలోచించండి మునిసిపల్ ఏరియాసులో ఎలక్ట్రిక్ బాడీలు లేవు. పన్నుల్ని మీద పన్నులు వేశారు ఇంటి ఓనరు కూడ వుండడానికి వీలులేని పరిస్థితి తయారైనది. చిన్న గుమాస్తా ఏదో 30 వేలు అప్పుచేసి ఒక చిన్న ఇల్లు కట్టుకొంటే వాటిమ్మైన రూ. 200 ల వరకు పన్ను విధించారు. వారు బ్రతకడానికి వీలున్నదా ? ఈ పన్నుల విధానము గురించి ప్రభుత్వము నిర్లక్ష్యము చేస్తే విప్లవానికి దారి తీస్తుంది ఇక జనతా బజారులు ప్రోపర్‌గా ఫంక్షన్ చేయడము లేదు ఓ డి ఓ లు తహశీల్దారులు సక్రమముగా పని చేస్తున్నారా ; తహశీల్దారులు ఎన్ని మేడలు కట్టారో ఆలోచన చేశారా ? ఎక్కడ చూసినా కరప్షన్ కరప్షన్ పోయినదాకే ప్రజాస్వామ్యము పరిఢిల్లుతుంది ఈ విషయములో తగు చర్యలు తీసుకొనకపోతే మన పతనాన్ని మనమే కోరుకొంటున్నామన్నమాట మార్కెట్ మీద మనకు అదుపు లేదు పర్చేజింగ్ పవర్ మీద అదుపులేదు స్మగ్లర్లు ఆర్టికల్స్ బజారులో స్వేచ్ఛగా దొరుకుతున్నాయి పర్చేజింగ్ పవర్‌ని అదుపు చేయడానికి రెస్ట్రిక్షన్ పెట్టాలి అప్పుడే నేషనల్ ఎకానమీ గేర్ అప్ చేయడానికి అవకాశము వుంటుంది. దాన్ని చేయకుండా మనము ప్లాన్ వేసుకొంటే ఆది చిత్తు అయిపోయింది. అర్బన్ ఏరియాసులో హౌసింగ్ ప్లాను ఎట్లా చేస్తున్నారు మేడలమీద మేడలు కడుతున్నారు. పట్టణాభివృద్ధి యూనిఫారమ్ సిస్టమ్‌లో వుండాలి దానికిగాను ప్రభుత్వమే ఇండ్లు కట్టించి యివ్వగలిగినవాడు పట్టణాభివృద్ధి చక్కగా జరుగుతుంది డబ్బు వున్నవారు యిళ్ళు కట్టుకొంటారు పేదవారు యిళ్ళు కట్టుకొనకుండా వారి గుడిసెలను బుల్‌డోజర్లతో తీసివేస్తున్నాము. అర్బన్ ఏరియాసులో ఇది పెచ్చు పెరిగి పోతున్నది. సక్రమమైన క్రమానికము మునిసిపల్ అధికారులు ఆలోచిస్తే బాగుంటుంది. డ్రింకింగ్ వాటర్ చూస్తే దానిని కూడ ఇవ్వలేకుండా

వున్నాము రోడ్స్ విషయము ఆలోచించినపుడు ఎలక్షన్స్ జరిగినపుడు, మంత్రిగారు వచ్చినపుడు ఏదో మట్టి వేస్తున్నారు. యమ్ యల్ ఏ లకు ఓడ్డు మాటలు చెబుతున్నారు కంట్రాక్టర్స్ వస్తున్నారు కంట్రాక్టు యిస్తున్నారు. రసీదులు బిల్లులు యిస్తున్నారు ఎలక్షన్ ఫండు క్రింద వాడుకొంటున్నారు రోడ్సు రోడ్సు గానే వుండిపోతున్నాయి కరప్షనని అరికట్టి అఫీ యల్ డామినేషన్‌ని అరికట్టి ప్రజాప్రతినిధుల వాక్యమునకు విలువయిచ్చి, మంత్రులు పరిపాలన సాగినపుడు, మన ఆర్థిక వ్యవస్థను మొత్తు చేసుకొని స్ట్రీమ్‌లైన్ చేసినపుడు వీలు అవుతుంది అని మనవి చేస్తున్నాను రాయలసీమలో కాని, తెలంగాణాకాని కరువు ప్రాంతాలలో అండర్ గ్రౌండు వాటర్‌ని ఎక్స్‌ప్లోర్ చేయడానికి ఏ ప్రణాళిక వుంది? దీనికి కొన్ని కార్పొరేషన్స్ వున్నాయి ఆక్కడ కరప్షన్ వుంది వారు కూడ ప్రజలకు అందుబాటులో వుండడము లేదు ఆ కార్పొరేషన్స్‌లో కరప్షన్ పెరిగింది అది ప్రజలకు అందుబాటులో లేదు రాయలసీమ లిప్టు ఇరిగేషన్‌మీద ఆధారపడి వుంది గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలంటే అండర్‌గ్రౌండు వాటర్‌ని ఎక్స్‌ప్లోర్ చేయడము అవసరము అవసరమైన వారికి వీరు అందించినవాడు అగ్రికల్చరల్ రివల్యూషన్ తీసుకురావడము జరుగుతుంది తప్ప లేకపోతే సాధ్యము కాదని మనవి చేస్తున్నాను

ANNOUNCEMENT

re Resignation of Sri P V Narsimha Rao from his seat in the Assembly

Mr. Deputy Speaker —I am to announce to the House that Sri P. V. Narasimha Rao, an elected Member of Andhra Pradesh Legislative Assembly from Manthena constituency has resigned his seat in the Assembly with effect from 24 3-1977 consequent on his being declared elected to Lok Sabha,

The House now stands adjourned to meet again at 8-30 a m, on Monday, the 28th March, 1977 1-30 p.m

(The House then adjourned till 8-30 a. m. on Monday the 28th March, 1977).